ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

30-5-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 119 పేజీలు: 12 వెల: 6.50

భారత్‌లో ఇక ప్లాస్టిక్ కరెన్సీ! 4లో

అన్ని అత్యవసర సేవలకు ఒకే నంబర్..112

సిద్దరామయ్య రాజీనామాకు గవర్నర్ ఆమోదం 4లో

ఢిల్లీకి మారిన కర్ణాటక రాజకీయం

1 లేదా 4న కొత్త సిఎంగా డికె ప్రమాణం

తీర్పులపై జాప్యం చేయొద్దు

రిజర్వ్ చేసిన కేసులపై 3 నెలల్లో వెలువరించాలి

బెయిలు ఉత్తర్వులపై అదే రోజు నిర్ణయించాలి

హైకోర్టులకు సుప్రీం మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, మే 29: సకాలంలో న్యాయం జరిగేలా చూడటానికి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం వేగవంతమైన విచారణ పొందే ప్రాథమిక హక్కును పరిరక్షించడానికి ఒక ముఖ్యమైన చర్యగా, తీర్పు కోసం రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా తీర్పులను వెలువరించాలని అన్ని హైకోర్టులను ఆదేశిస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం సమగ్రమైన, తప్పనిసరి మార్గదర్శకాలను జారీ చేసింది. తీర్పులు వెలువరించడంలో ఆలస్యాన్ని అరికట్టడానికి అన్నిహైకోర్టులకు ఈ తప్పనిసరి ఆదేశాలను జారీ చేయడా >>2

గోదావరిని కాపాడుదాం

కాలుష్యరహిత గోదావరి పుష్కర నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక

6 జిల్లాల్లో 262 పుష్కర పంచాయతీల గుర్తింపు

పిసిబి నిధులు రూ.100 కోట్లు కూడా

గోదావరి శుద్ధికే వినియోగం: డి.సిఎం పవన్

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఏపీ డీసీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. 'స్వచ్ఛగోదావరి –పవిత్ర పుష్కరాలు' పేరిట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగు రహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిర్వహణతోపాటు పారిశ్రామిక కాలుష్య పర్యవేక్షణకు ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యవేక్షణ బాధ్యతను ప్రధాన నదుల కాలుష్య నివారణకు ఏర్పాటుచేసిన అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్‌కి అప్పగించనున్నట్టు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టాల్సిన మురుగు నివారణా చర్యలపై అధికారులకు పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అందుకోసం అవసరం అయితే వీబీజీ రాంజీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని పుష్కరాల నాటికి మురుగు విడుదల రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38మిలియన్ లీటర్లు కలస్తున్నట్లు గుర్తించారు. ఈ మురుగు నిర్వహణకు అవసరమైన ప్రణాళిక సిద్ధంచేయాలని ఉపముఖ్యమంత్రి స్పష్టంచేశారు. గృహ వినియోగమురుగు నీటి నియంత్రణ, నిర్వహణ కోసం వీబీజీ రాంజీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బ్లాక్ వాటర్ నిర్వహణ కోసం సామాజిక ఇంకుడు >>2

ప్రత్యేక గ్రీన్ ఎనర్జీ కారిడార్

18 గిగావాట్ల విద్యుత్ ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానం

ప్రభుత్వ భవనాలపై సోలార్ పరికరాలు

'పిఎం సూర్యఘర్' పెద్దఎత్తున అమలు

విద్యుత్‌శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు

శుక్రవారం అధికారులతో విద్యుత్‌శాఖపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి,ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్3లో భాగంగా సుమారు రూ.22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరునెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈడ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్ మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్‌ను, అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్తట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500మెగా వాట్ల సామర్థ్యంతో 5భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ నెట్‌వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ >>2

అమరావతిలో 'నిఫ్ట్' ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరిన సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో వేర్వేరు ఉద్యాన పంటల ద్వారా ఉత్పత్తి అవుతున్న ఫైబర్ కు ప్రోత్సహం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి స్పష్టం చేశారు. ఈ మేరకు సచివాలయంలో శుక్రవారం తనను కలిసిన కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో సీఎం ఈ ప్రతిపాదనలు సమర్పించారు. రాయలసీమ సహా కోస్తాంధ్ర ప్రాంతాల్లో సాగు చేస్తున్న వివిధ పంటల ద్వారా పీచు, నార, ఫైబర్ ఉత్పత్తి అవుతుందని, దీనిని వాణిజ్య స్థాయిలో విలువ జోడించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం కోరారు. పీచు వెలికితీతతో పాటు వస్త్ర పరిశ్రమకు ఉపయోగపడే ఉద్యానవన పంటల నివేదికను సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి సమర్పించారు. కడప, అనంతపురం, నంద్యాల, పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పుగోదావరి లాంటి అరటి >>2

జౌళి రంగంలోఎపి కీలకం

రాష్ట్రంలో పత్తి ఉత్పత్తి పెంచేందుకు చర్యలు

మొత్తం రూ.11వేల కోట్ల ప్రోత్సాహకాల్లో ఎపికి అధిక భాగస్వామ్యం

ఎగుమతులు, మౌలిక వసతుల్లో పురోగతి: కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్

శుక్రవారం గోశాలను పరిశీలిస్తున్నకేంద్ర చేనేత జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జౌళి రంగంలో ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని కేంద్ర చేనేత జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు శుక్రవారం ఉదయం కేంద్ర మంత్రి కృష్ణాజిల్లా గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకొని అటు నుంచి నేరుగా బాపులపాడు మండలంలోని మల్లవల్లి పారిశ్రామికవాడలో ఉన్న స్పిన్ టెక్స్ ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమం చేనేత జౌళిమంత్రి సవిత, స్పిన్ టెక్స్ ఇండియా లిమిటెడ్ ఎండి వల్లభనేని సుధాకర్ చౌదరి మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు అనంతరం కేంద్రమంత్రి స్పిన్ టెక్స్ ప్రాంగణంలో పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి పట్టు పరిశ్రమ తదితర పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. గోశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండురోజుల పర్యటనకు వచ్చానని అందులో మొదటిరోజు విజయవాడలోనూ రెండవ రోజు విశాఖపట్నంలో పర్యటిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రినీ కలిసి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను ఒక జౌళిరంగ ప్రముఖ రాష్ట్రంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే విషయంపై చర్చిస్తామన్నారు. ముఖ్యంగా పత్తి (కాటన్) విషయంలో ప్రపంచవ్యాప్తంగా హెక్టారుకు 2000 కిలోల దిగుబడి వస్తుండగా, భారతదేశంలో మాత్రంసగటు 450కిలోల మాత్రమే వస్తోందన్నారు. ఈ పరిస్థితిని ఎలా మార్చాలి? విత్తనాల (సీడ్స్)విషయంలో ప్రత్యేక విధానం అవసరమా? రాష్ట్రంలో పత్తి ఉత్పత్తి >>2

జూన్ 1 నుంచి విశాఖ జోన్

దక్షిణ మధ్య రైల్వే కుదింపు

ప్రభాతవార్త విశాఖపట్నం: దేశ రైల్వే వ్యవస్థలో తెలుగు రాష్ట్రాలకు కీలక ప్రాధాన్యం కల్పిస్తూ కేంద్ర రైల్వేశాఖ సంచలన నిర్ణయాలు తీసుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్త దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలకు జూన్ 1నుంచి శ్రీకారం చుట్టనుండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధి భారీగా కుదించబడుతోంది. ఈ మేరకు రైల్వే శాఖ అధికారికంగా కీలక ప్రతిపాదనలను ఖరారు చేసింది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు కొత్తగా ఏర్పడుతున్న దక్షి ణ కోస్తా రైల్వే జోన్‌లోకి మారనున్నాయి. అలాగే వాల్తేరు డివిజన్ స్థానంలో విశాఖపట్నం డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కొత్త జోన్ పరిధిలో మొత్తం నాలుగు డివిజన్లు ఉండనున్నాయి.ఇకపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లకే పరిమితం కానుంది. జోన్ పరిధి 6,637 ట్రాక్ కిలోమీటర్ల నుంచి 3,589 ట్రాక్ కిలోమీటర్లకు తగ్గిపోనుంది. దీంతో దక్షి ణ మధ్య రైల్వే పరిపాలనలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి.కొత్త జోన్ ఏర్పాటుతో రైల్వే డివిజన్ల సరిహద్దులు, రైళ్ల నిర్వహణ, ఆదాయం పంపకం, సిగ్నలింగ్ వ్యవస్థలలో >>2

రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు

శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, విజయవాడకు 100 చొప్పున, మంగళగిరికి 50 బస్సులు మంజూరు

ప్రధానమంత్రి ఎలక్ట్రిక్ బస్సు సేవ ద్వారా కేటాయింపులు : కేంద్ర మంత్రి పెమ్మసాని

గుంటూరు, మే 29 ప్రభాత వార్త ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునీకరించే దిశగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశానికి కీలక అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ, ట్రాన్స్‌కో తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం పెమ్మసాని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ప్రధానమంత్రి ఎలక్ట్రిక్ బస్సు సేవ పథకం ద్వారా అందనున్న ఈ ఎలక్ట్రిక్ బస్సులకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిధులను అందిస్తున్నాయి. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 11నగరాలకు ఈ ఎలక్ట్రిక్ >>2

నైరుతి 10 రోజులు లేటు!

జూన్ 4,5 తేదీల్లో కేరళ తీరానికి

మరో రెండు రోజులు వడగాడ్పులు

హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త: నైరుతి రుతుపవనాలు ఈ యేడాది పదిరోజులు ఆలస్యం కానున్నాయి. నైరుతి రాక ఇంకాస్త ఆలస్యం అవుతుందని తాజాగా ఐఎండి ప్రకటించింది. జూన్ 4, 5 తేదీల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని, జూన్ రెండో వారంలో అంటే జూన్ 10 నాటికి తెలంగాణను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో రుతుపవనాల రాక గతంలో కంటే పదిరోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గతేడాది మే 31 నుండి జూన్ 1 మధ్య రుతుపవనాలు తెలంగాణను తాకాయి. దేశంలో నైరుతి రుతుపవనాల గమనం రెండు, మూడు రోజుల్లో మరింత ముందుకు సాగడానికి >>2

మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కన్నుమూత

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు తీరని లోటు

చీరాల, మే 29, ప్రభాతవార్త : మాజీ మంత్రివర్యులు, సీనియర్ రాజకీయ నాయకులు గాదె వెంకటరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన మరణవార్త ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయవర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. గాదె వెంకటరెడ్డి (1940) ఉమ్మడి ప్రకాశంజిల్లా ఇంకొల్లు మండలం పావులూరు గ్రామంలోని సాధారణ మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో >>2

గాదె వెంకటరెడ్డి (ఫైల్)

ఎపి పిజి సెట్‌లో 91.55% ఉత్తీర్ణత

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ పీజీసెట్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు 91.55 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం మన యువత కృషి, పట్టుదలకు నిదర్శనమన్నారు. ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో ప్రతివిద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిఆకాంక్షించారు. పరీక్షలను విజయవంతంగా, పారదర్శకంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వెబ్‌సైట్‌లో ర్యాంకు కార్డులు పొందవచ్చని అలానే వాట్సప్‌నంబర్ 9552300 009ద్వారా కూడా పొందే వీలుందని తెలిపారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు 'ఎపి సైబర్ గార్డ్'

శుక్రవారం సైబర్ నేరాలపై పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి

సైబర్ పెట్రోలింగ్ జరగాలి

మోసాలపై ఫిర్యాదు అందిన మరుక్షణమే వార్‌రూంలో జీరో ఎఫ్ఐఆర్

పోలీసుశాఖ కార్యాచరణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 29, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో సైబర్ నేరాల అడ్డుకట్టకు జీరో ఎఫ్ఐఆర్ విధానం అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బాధితులు సైబర్ వార్ రూమ్‌కు ఫోన్ చేసిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బ్యాంకులను అప్రమత్తంచేసి గోల్డెన్ అవర్ టైంను వినియోగించుకుని అకౌంట్ల నుంచి డబ్బులు బదిలీ కాకుండా చూడాలని సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు బ్యాంకులూ సహరించాలన్నారు. సైబర్ నేరాలపై అన్ని వర్గాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని, అవగాహనా కార్యక్రమాలు పెంచాలని సీఎం సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ తరహాలోనే సైబర్ పెట్రోలింగ్ జరగాలని, ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా చూడాలని సీఎం సూచించారు. నేరం జరిగిన తరువాత ఫిర్యాదు రావడం, పోలీసులు విచారణ జరపడం కంటే అసలు నేరమే జరిగే అవకాశం లేకుండా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులను టార్గెట్‌గా చేసుకుని జరుగుతున్న నేరాలపట్ల వారికి >>2

పెట్టుబడుల ఆకర్షణలో తమిళనాడుకు ఎపి పోటీ

మంత్రి లోకేష్

విజయవాడ మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా తమిళనాడుకు ఆరోగ్యకరమైన పోటీ ఇస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పెట్టుబడిదారులను ఉద్దేశించి తమిళనాడు పరిశ్రమలశాఖ మంత్రి కీర్తన మాట్లాడిన వీడియోను ట్యాగ్ చేశారు. పెట్టుబడులను రాబట్టడంలో చొరవ చూపుతున్న మిమ్మల్ని అభినందిస్తున్నా. ప్రతి మంత్రి తమ రాష్ట్రాన్ని మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి పెట్టాలి. పెట్టుబడిదారులతో చర్యలు జరపడం, ఉపాధి కల్పించే వారిలో >>2

30-05pg2exHMNWJQE.qxd:30-05pg2exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1

సీఎం చంద్రబాబును కలిసిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ సెంటర్ ఫర్‌ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవెల్యూషన్ సీ4ఐఆర్ అమలు చేయాల్సిన కార్యాచరణపై ఈ బృందం చర్చించింది. సీ4ఐఆర్ ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కోవరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై సీ4ఐఆర్ అధ్యయనం చేయనుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి మోడళ్లను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి బెస్ట్ మోడల్ తయారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సీ4ఐఆర్ కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియెంటేషనుతో సీ4ఐఆర్ పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని సీ4ఐఆర్‌కు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శుక్రవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో వైఎస్ షర్మిల

రాహుల్ గాంధీతో వైఎస్ షర్మిల భేటీ

విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు జరుగనున్నాయి.ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది.

వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాట కలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్య సభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును విని పించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది.

ప్రత్యేక గ్రీన్‌ఎనర్జీ కారిడార్

>> మౌలిక సదు పాయాలు పెరిగితే ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో భాగంగా పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధి కారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200మెగా వాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠ శాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పా రు. అలాగే నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్ లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళ్లు, స్కూళ్లల్లో గుర్తిం చినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే.. ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రవాహ్ సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్-మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48శాతం నుంచి 16.77శాతానికి విద్యుత్ వినియోగంపెరిగిందని అధికారులు చెప్పారు.

రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్)ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

గోదావరిని కాపాడుదాం

>> గుంతల తరహా నిర్మాణాలు, ఇండివిడ్యువల్ హౌస్ హోల్డ్ ట్విన్ పిట్స్ చేపట్టాలని తెలిపారు. మున్సిపాలిటీలు, పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాలతో పాటు గోదావరి నదిలో కలుపుతున్న ఆక్వా కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరినట్టు పీసీబీ అధికారుల పరిశీలనలో తేలింది. ఆరు జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీల నుంచి సుమారు రోజుకి 104మిలియన్ లీటర్ల మురుగునీరు జీవ నదిని కలుషితం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిరోజు మరో 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు కూడా పెద్ద ఎత్తున నదిలో కలిపేస్తున్నారు. అందులో ఒక్క ఆంధ్రపేపర్ మిల్స్ నుంచే రోజుకి 32మిలియన్ లీటర్ల వరకు వ్యర్థాలు విడుదల అవుతున్నాయి. కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి నిత్యం విడుదల అవుతున్న 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనం. ప్రజారోగ్యం, భద్రత దృష్ట్యా గోదావరి జలాలను కలుషితం చేస్తున్న మురుగు, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల రూపంలో వెదజల్లే కాలుష్య నివారణకు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం కార్పోరేషన్ నుంచి రోజుకి 75 మిలియన్ లీటర్ల మురుగు ఉత్పత్తి అవుతుండగా అందులో 50 మిలియన్ లీటర్లు నేరుగా గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. తణుకు మున్సిపాలిటీల నుంచి రోజుకి సుమారు 11.1 మిలియన్ లీటర్లు, భీమవరం నుంచి 14 మిలియన్ లీటర్లు, నరసాపురం నుంచి 8.5 మిలియన్ లీటర్లు, కొవ్వూరు నుంచి 6 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు యనమదుర్రు, గోస్తనీ తదితర డ్రెయిన్ల ద్వారా గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఇతర మున్సిపాలిటీల నుంచి కూడా గోదావరి నదిలోకి నిత్యం మురుగునీటి విడుదల కొనసాగుతోంది. పట్టణ ప్రాంతాల నుంచి విడుదలయ్యే మురుగునీటిని శుద్ధి చేసిన అనంతరం మాత్రమే గోదావరిలోకి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఇందుకోసం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే గోదావరి కాలుష్య నియంత్రణ నిమిత్తం కాలుష్య నియంత్రణ మండలి ద్వారా మంజూరు చేసిన రూ. 100 కోట్ల నిధులతోపాటు అవసరం అయితే స్వచ్ఛాంధ్ర నిధులు కూడా వినియోగించుకుంటూ దశల వారి ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంపై దశలవారీ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని గోదావరి పరివాహక మున్సిపాలిటీలన్నింటిలో ఆదేశాలు జారీచేశారు. కంట్రోల్ రూంలో ప్రాంతాలవారీగా స్క్రీన్లు ఏర్పాటు చేసి, వాటిని సీసీ కెమెరాలతో అనుసంధానించాలని తెలిపారు. ఎక్కడెక్కడ మురుగు శుద్ధిచేస్తున్నారు. ఎక్కడైనా నేరుగా గోదావరి నదిలోకి మురుగుని వదులుతున్నారా తెలుసుకుని, ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చేవ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు.

అమరావతిలో ‘నిఫ్ట్’ ఏర్పాటు చేయండి

>> పండించే జిల్లాలలో పోస్ట్‌హార్వెస్ట్ విలువ ఆధారిత ప్రక్రియగా అరటి కాండం పీచు వెలికితీత కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాఖ సమన్వయంతో స్వయం సహాయక సంఘాల కోసం క్లస్టర్ ఆధారిత మెకానికల్ డెకోర్టికేటర్ యూనిట్లను ప్రోత్సహించేలా సహకారం అందించాలని సీఎం కోరారు. ప్రస్తుతం ఏపీలో 1,29,931 హెక్టార్లలో అరటి సాగవుతోందనీ. పంట కోత తర్వాత కాండం పూర్తిగా వృధాగా పోకుండా. సెల్యులోజిక్ పీచు ద్వారా పర్యావరణ అనుకూల ఫైబర్ తయారు అవుతుందనివివరించారు. వస్త్ర పరిశ్రమలో జనపనారతో సమానంగా ఇది ఉపకరిస్తుందని తెలిపారు. హస్తకళలు, జియో టెక్స్‌టైల్స్, ప్రత్యేక పేపర్, ఎగుమతి రకం దుస్తుల తయారీకి వనరుల లభ్యత ఉందని వివరించారు. వస్త్ర పరిశ్రమతో పీపీపీ భాగస్వామ్యాల ద్వారా వెదురుకు సంబంధించిన మెకానికల్ ఫైబర్ ప్రాసెసింగ్ యూనిట్లనుఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. తద్వారా గిరిజన, మెట్ట ప్రాంత రైతులకు 30 ఏళ్ల పాటు నిరంతర ఆదాయం లభిస్తుందనీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

కుప్పంలో పీఎం మిత్రా పార్కు,అమరావతిలో నిఫ్ట్ ఏర్పా టుకు సహకారం: ఏపీతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల వస్త్ర పరిశ్రమ క్లస్టర్లకు సమీపంలో ఉన్న కుప్పంలో పీఎం మిత్రా పార్కును ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. 35 వేల పవర్ లూమ్ లు, 100కు పైగా స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయని తెలిపారు. ఫైబర్ టు ఫ్యాషన్ కు అనుకూలించేలా ఈ పీఎం మిత్రా పార్కు 2.0 ఏర్పాటు చేయాలని కోరారు. అమరావతిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దీనికి అవసరమైన రూ.280 కోట్ల నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. నిఫ్ట్ కోసం అమరావతిలో 10 ఎకరాల భూమిని కేటాయించినట్టు వివరించారు. అలాగే ఏపీలోని వివిధ వస్త్ర పరిశ్రమ క్లస్టర్లలో ఇంటిగ్రేటెడ్ వెట్ ప్రాసెసింగ్ పార్కులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పార్కుల ద్వారా ఎండ్ టూ ఎండ్ ప్రాసెసింగ్ పెరిగి రవాణా ఖర్చులు తగ్గుతాయని వివరించారు. నేషనల్ న్యూ ఏజ్ ఫైబర్ మిషన్ కింద ఏపీని ప్రాధాన్యతా రాష్ట్రంగా గుర్తించాలని కోరారు. తద్వారా అరటి పీచు లాంటి ఫైబర్ కు విలువ జోడించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వివిధ చేనేత క్లస్టర్లలో అరటి ఫైబర్ తో బ్లెండ్ చేసిన నూలు వినియోగించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద మంగళగిరి లో 22.36 కోట్ల తో చేనేత పార్కు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు కోరారు.

అలాగే అమరావతిలో చేనేత హస్త కళల మ్యూజియం ఏర్పాటుకు సహకారం ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఏపీకి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

శుక్రవారం సీఎం చంద్రబాబుతో భేటీ అయిన కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్

రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు

>> బస్సులు మంజూరయ్యాయి.మొత్తం వెరసి 750 బస్సులను ఆంధ్రప్రదేశ్ కు తీసుకురాబోతున్నారు. ఈ సమీక్షలో ఎలక్ట్రిక్ బస్సుల వివరాలు, మౌలిక వసతుల ఏర్పాటు, ఛార్జింగ్ స్టేషన్లు, విద్యుత్ సరఫరా అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ ఎలక్ట్రిక్ బస్సులు ఉపయోగపడనున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా బస్సుల నిర్వహణకు అవసరమైన డిపోలు, ఛార్జింగ్ మౌలిక వసతులు, విద్యుత్ లోడ్ సామర్థ్యంపై ట్రాన్స్కో అధికారులు వివరాలు సమర్పించారు. త్వరితగతిన అన్ని ప్రక్రియలు పూర్తి చేసి, 2026 ఏడాది చివరికల్లా ఈ బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ బస్సులకుగానూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించబోవు నిధులలో గుంటూరుకు సంబంధించిన సివిల్ వర్క్ లకు రూ. 16.3 కోట్లు, ఎలక్ట్రికల్ కు సంబంధించి రూ. 11.19 కోట్లు వెరసి గుంటూరుకు రూ. 27.49 కోట్లు, మంగళగిరికి కేటాయించిన బస్సులలో సివిల్ వర్కులకు రూ. 9.24 కోట్లు, అలాగే ఎలక్ట్రికల్ వరకులకుగానూ రూ. 7.01 కోట్లు వెరసి రూ. 10.98 కోట్లు నిధులు అందనున్నాయి. విశాఖపట్నం , విజయవాడల,గుంటూరు, నెల్లూరు నగరాలకు 100 చొప్పున. కర్నూలు, కాకినాడ, రాజమహేంద్రవరం, కడప, అమరావతి, తిరుపతి, అనంతపురం పట్టణాలకు 50 చొప్పున మొత్తం 750 బస్సులు మంజూరు అయ్యాయి. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ సీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ మురళీకృష్ణ యాదవ్ , ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వి రవివర్మ , చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, గుంటూరు ఎలక్ట్రికల్ ఎస్ఈ రమేష్ , ఏపీ ట్రాన్స్ కో ఎస్ ఈ సి.హెచ్.ఎన్. వెంకట్రావు , ఏపీసీపీడీసీఎల్ ఎస్ ఈ ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జౌళి రంగంలో ఎపి కీలకం

>> అత్యధికంగా ఎలా పెంచాలి? అనే అంశాలపై చర్చించామన్నారు. ఆం ధ్రప్రదేశ్ చేనేత రంగానికి ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఇటీవల ఒక క్లస్టర్‌ను తాము ఆమోదిం చామన్నారు. మరో క్లస్టర్‌ను కూడా అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటివరకు చేనేత రంగానికి పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్, ఇకపై జౌళి రంగంలో కూడా ప్రముఖ కేంద్రంగా ఎదగాలన్నది తమ లక్ష్యమన్నారు. ముఖ్యంగా సాంకేతిక పరంగా జౌళి రంగం ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రేపు తాను విశాఖపట్నంలో గ్లాస్ ఫైబర్ యూనిట్‌ను ప్రారంభించబోతున్నానన్నారు. గ్లాస్ ఫైబర్, కార్బన్ ఫైబర్, గ్రాఫీన్ వంటి ఆధునిక రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. భారత ప్రభుత్వం జౌళి రంగానికి రూ.10,860 కోట్ల పీఎల్ఐ (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) ప్రకటించిందన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ వాటా పొందాలని ముఖ్యమంత్రినీ కోరబోతున్నామన్నారు. మొత్తం రూ.11 వేల కోట్ల ప్రోత్సాహకాల్లో రాష్ట్రం అధిక భాగస్వామ్యం పొందడం అవసరమన్నారు. ఈ విషయాన్ని చెప్పేందుకే తాను వచ్చానని. ఇంకా కొన్ని చిన్న చిన్న అంశాలపై కూడా చర్చిస్తామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో ప్రజల్లో ఆశను నింపారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి ఆగిపోయిందనీ, మోదీజీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిని కొనసాగించిందన్నారు. మోదీజీ 2047 లక్ష్యంగా పని చేస్తున్నారనీ. అనాటికి భారత్ ప్రపంచంలో అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలుస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

తదుపరి స్పెంటెక్స్ పరిశ్రమ ప్రాంగణంలో కేంద్ర మంత్రి మొక్కలు నాటి, పుంగనూరు ఆవులను, దూడలను ఎంతో ఆప్యాయంగా నిమురుతూ ప్రతి ఇంట్లోనూ చిన్న పాటి పరిమాణంలో ఉన్న ఇటువంటి పుంగనూరు ఆవులను పెంచుకోవాలన్నారు. అనంతరం పుంగనూరు ఎద్దులను, ఒంగోలు గిత్తలను పరిశీలించారు. తదనంతరం కేంద్ర మంత్రి ప్రాంగణంలోని జౌళి పరిశ్రమ యూనిట్ సందర్శించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిని అనుసరించి రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కేంద్ర సిల్క్ బోర్డ్ సభ్య కార్యదర్శి సిఈఓశివకుమార్, డైరెక్టర్ గిరీష , కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి నీరజ్ కుమార్, కేంద్ర జౌళి కార్పొరేషన్ గుంటూరు డివిజనల్ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ ధనశేఖరన్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, సాయిప్రసాద్, డిఐసి జిఎం వెంకటరావు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ జ్యోతి, డి ఎల్ డి ఓ సునీత శర్మ , డిఎల్ పి ఓ సంపత్ కుమారి, గన్నవరం డిఎస్పి శ్రీనివాస్, స్పెంటెక్స్ డైరెక్టర్ రవికుమార్, స్పిన్నింగ్ మిల్ అసోసియేషన్ మాజీ చైర్మన్ పున్నయ్య చౌదరి తదితర అధికారులు, అనదికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు ‘ఎపి సైబర్ గార్డ్’

>> అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు తీసుకుంటున్న చర్యలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షి ంచారు. 6 పిల్లర్ రెస్పాన్స్ టీమ్స్‌తో వివిధ రకాల సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు తాము సిద్ధం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.

28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు, 4 రీజనల్ హబ్‌లు : ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ "సైబర్ నేరాలను అరికట్టేందుకు సిక్స్ పిల్లర్ వ్యవస్థలతో ఏపీ సైబర్ గార్డ్ అనే సమగ్ర సైబర్ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. 6 పిల్లర్ సైబర్ భద్రతా వ్యవస్థలో సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్ బోర్డ్, టెక్నాలజీ ఏఐ, కెపాసిటీ బిల్డింగ్, 3టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. 6 పిల్లర్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఒక సైబర్ వార్ రూంను ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం మంగళగిరిలోని ప్రభల టెక్ పార్క్‌లో ఇప్పటికే భవనాన్ని ఎంపిక చేశాం. 1930 హెల్ప్‌లైన్‌తో సమగ్ర డ్యాష్‌బోర్డ్ తీసుకువస్తున్నాం. ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో బ్యాంకును సంప్రదించి నిందితుని అకౌంట్లో డబ్బులు ఫ్రీజ్ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. సైబర్ నేరాలపై టెక్నాలజీ ఏఐ ఉపయోగించుకునేందుకు ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి మూల్‌హంటర్ ఏఐ అమలు దిశగా చర్యలు తీసుకువస్తున్నామన్నారు. కెపాసిటీ బిల్డింగ్‌లో భాగంగా ఏడాది కాలంలో 500 మంది పోలీసు అధికారులకు సైబర్ క్రైంపై ట్రైనింగ్ ఇస్తాం. 3 టైర్ ఆర్కిటెక్చర్ ద్వారా 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లతో పాటు 4 చోట్ల రీజనల్ హబ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. అధికారులు ఇచ్చిన సమాచారంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సైబర్ నేరాల రహిత రాష్ట్రంగా మార్చాలి. దీని కోసం అన్ని బ్యాంకర్లు,పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు విషయంలో విద్యావంతులు సైతం మోసపోతున్నారని డిజిటల్ అరెస్టులేదనే విషయాన్ని ప్రజల్లో నాటకుపోయేలా చేయాలి.డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్ల అరెస్టై తీరాలన్నారు.

సచివాలయంలో జరిగిన సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్ పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తీర్పులపై జాప్యం చేయొద్దు

>> నికి సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను ఉపయోగించుకుంది. జార్ఖండ్ హైకోర్టు క్రిమినల్ అప్పీళ్లలో తీర్పులు వెలువరించడంలో చూపుతున్న విపరీతమైన ఆలస్యానికి సంబంధించిన రిట్ పిటిషన్‌పై విచారణ జరుపుతున్నప్పుడు, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ విపిన్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది. రిజర్వ్ చేసిన తీర్పులను వెలువరించడంలో ఆలస్యం వ్యాజ్యదారులకు, ముఖ్యంగా వ్యక్తిగత స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్నవారికి నష్టం కలిగిస్తుందని కోర్టు నొక్కి చెప్పింది. ఒక విషయాన్ని తీర్పు కోసం రిజర్వ్ చేసిన తర్వాత, హైకోర్టు రిజర్వేషన్ తేదీ నుండి మూడు నెలలలోపు తీర్పును వెలువరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

తమిళనాడుకు ఎపి పోటీ

>> నమ్మకాన్ని పెంపొందించడం చాలా అవసరం దేశ అభివృద్దిని వేగవంతం చేయడంలో రాష్ట్రాలు చొరవ చూపడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రోత్సహిస్తారు అని లోకేశ్ పేర్కొన్నారు. లోకేశ్ పోస్టుకు కీర్తన స్పందించారు. తమిళనాడు ప్రజలకు ముఖ్యంగా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న యువతకు అవకాశాలు కల్పించడానికి చిత్తశుద్ధి వినయం పట్టుదలతో కష్టపడి పనిచేస్తూనే ఉంటాను అని పేర్కొన్నారు.

నైరుతి పది రోజులు లేటు

>> పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, లక్షద్వీప్ పరిసరాలు, అలాగే నైరుతి, తూర్పుమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంతో పాటు ఆగ్నేయ బంగాళాఖాతంలోని మిగిలిన భాగాలు, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు మరింత విస్తరించేందుకు మార్గం సుగమమైంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. జూన్‌లోనూ యుపి, హరియాణా, పంజాబ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల్లో రుతుపవనాలు వచ్చే లోపు తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

జూన్ 1 నుంచి విశాఖ జోన్

>> మార్పులు అమలులోకి రానున్నాయి. గుంటూరు డివిజన్‌లోని పగిడిపల్లి- విష్ణుపురం- జాన్‌పహాడ్ సెక్షన్, గుంతకల్ డివిజన్ పరిధిలోని రాయచూరు-వాడి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌లో విలీనం చేయాలని అధికారులు నిర్ణయించారు.తాజా మార్పులతో సికింద్రాబాద్ డివిజన్ పరిధి మరో 204 కిలోమీటర్ల మేర పెరగనుంది. దీంతో రైళ్ల రాకపోకలు, సిగ్నలింగ్ సమన్వయం వంటి అంశాల్లో అదనపు ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి.ఇప్పటికే దక్షి ణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌తో పాటు వివిధ విభాగాధిపతుల నియామకాలు పూర్తయ్యాయి. 128 గెజిటెడ్, 1100 నాన్‌గెజిటెడ్ పోస్టులను రైల్వే బోర్డు మంజూరుచేయగా, ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తయింది. దీంతో జూన్ 1నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుంది.

మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కన్నుమూత

>> జన్మించారు. న్యాయశాస్త్ర పట్టా పొందిన అనంతరం ఒంగోలు కేంద్రంగా కొంతకాలం న్యాయవాద వృత్తిని నిర్వహించారు. రాజకీయాలపై ఆసక్తితో కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజాసేవలో అడుగుపెట్టారు. 1967లో పర్చూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం మరో రెండుసార్లు పర్చూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2004లో రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పర్చూరు కాంగ్రెస్ టికెట్ కేటాయించడంతో, బాపట్ల నియోజకవర్గం నుండి 2004 మరియు 2009 అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసి వరుస విజయాలు సాధించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొణిజేటి రోశయ్య మంత్రివర్గాలలో ఎక్సైజ్, దేవాదాయ ధర్మాదాయ, స్టాంపులు తదితర శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. వీరాంజనేయమ్మతో కలిసి కుటుంబ జీవితాన్ని కొనసాగించిన గాదె వెంకటరెడ్డి దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. దీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన గాదె వెంకటరెడ్డి రాష్ట్ర విభజన అనంతర రాజకీయ పరిణామాలతో మనస్తాపానికి గురయ్యారు. ఆ సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానంమేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం కొన్ని రాజకీయ కారణాలవల్ల 2020లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఏ పార్టీలో ఉన్నా మానవతా విలువలు, ఇచ్చిన మాట నిలబెట్టుకునే నిబద్ధత ఆయన ప్రత్యేకతగా నిలిచాయి. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్యాబినెట్ సమావేశాల మధ్యలో కూడా గాదె వెంకటరెడ్డి వచ్చిన విషయం తెలిసిన వెంటనే వారిని ప్రత్యేకంగా లోపలకు ఆహ్వానించి, తన పక్కనే కూర్చోబెట్టి మాట్లాడేవారని ఆయనకు ఉన్న ప్రత్యేక గౌరవాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. సాధారణంగా క్యాబినెట్‌సమావేశాలకు ఎమ్మెల్యేలను కూడా అనుమతించని పరిస్థితుల్లో గాదె వెంకటరెడ్డికి దక్కిన ఆత్మీయత ఆయన రాజకీయ ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి రాజకీయంగా ఎదిగిన నాయకులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఉమ్మడి ప్రకాశంజిల్లా, ప్రస్తుత బాపట్ల జిల్లాలో అనేక మంది ప్రముఖ నాయకులు ఉన్నప్పటికీ, సామాన్య ప్రజలను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకునే వ్యక్తిత్వం గాదె వెంకటరెడ్డి ప్రత్యేకతగా నిలిచిందని ప్రజలు భావోద్వేగంతో స్మరించుకుంటున్నారు. గాదెవెంకటరెడ్డి మరణం ఉమ్మడి ప్రకాశంజిల్లా రాజకీయాలకు తీరని లోటని పలువురు నేతలు, అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

మద్యం కేసులో శివశంకర్‌రెడ్డిని విచారించిన సిట్

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: మద్యం కేసులో శివశంకర్‌రెడ్డిని సిట్ విచారించింది. శివశంకర్‌రెడ్డిని 8 గంటలపాటు సిట్ అధికారులు విచారించగా, శివశంకర్‌రెడ్డి పేరుతో కేఎన్‌ఆర్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ భావిస్తుంది. మద్యం ముడుపుల సొమ్ముతో కేఎన్‌ఆర్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ భావించింది. ఆస్తుల వివరాలు, డబ్బు ఎలా తెచ్చారంటూ శివశంకర్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.

ఉచ్చులు, ట్రాప్‌లను తొలగించిన సిబ్బందికి అభినందనలు తెలిపిన డి.సిఎం పవన్

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: రంపచోడవరం అడవుల్లో ఉచ్చులు, ట్రాప్‌లను తొలగించిన సిబ్బందికి డిప్యూటీ సీఎం పవన్ అభినందనలను తెలియజేశారు. వన్యప్రాణి సంరక్షణలో అటవీ సిబ్బంది పని తీరు ప్రశంసనీయమని కొనియాడారు పవన్ కల్యాణ్ కొనియాడారు. హనుమాన్ ఫౌండేషన్ స్ఫూర్తితో క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. రంపచోడవరం అడవుల్లో దుండగులు ఉచ్చులు, ట్రాప్‌లను ఏర్పాటు చేశార న్నారు. ఉచ్చులు, ట్రాప్‌లు నిర్వీర్యం చేసి వన్యప్రాణాలకు రక్షణ కల్పించారన్నారు. మూడురోజుల పాటు కఠినమైన పరిస్థితుల మధ్య శ్రమిం చారని వివరించారు. మొత్తంగా 242 ఉచ్చులు, 10 ఫుట్ ట్రాప్‌లను నిర్వీర్యం చేశారన్నారు. 10 కిలోమీటర్ల పొడవు ఉన్న కరెంటు తీగలు తొలగించారని ప్రశంసించారు. అయితే అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ పట్ల సిబ్బంది అప్రమత్తతో ఉండాలని పవన్ సూచించారు. ఒక రెస్క్యూ ఆపరేషన్ అని ఈ సందర్భంగా పవన్ అభిప్రాయపడ్డారు.

వారం - వర్జ్యం

30-05-2026, అధికజ్యేష్ఠ శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, రోహిణి కార్తె
చతుర్దశి ఉ.11.59
విశాఖ మ.1.21
వర్జ్యం : సా.5.49-రా.7.37
దు.తె.5.33-ఉ.7.13
రాహుకాలం - ఉ.9.00-10.30

వార్తాఫలం

మేషం: కొన్ని అవినీతి కాండలకు సంబంధించిన విషయముల సెగ మిమ్ములను ఇబ్బంది పెడుతుంది.

వృషభం: కుటుంబము నందు ముఖ్య అనుబంధము కలిగిన వారి ఆరోగ్యము కుదుట పడుతుంది. వస్త్రలాభం.

మిథునం: ఆలోచనలతో మీ మనస్సును ఆందోళనకు గురిచేయకండి. పెద్దలతో సంభాషించునప్పుడు సంయమును పాటించండి.

కర్కాటకం: ఉద్యోగము నందు బదిలీకి పెట్టుకున్న అభ్యర్థన అనుకూలిస్తుంది. ఆర్థికముగా పరిస్థితి మెరుగు పడుతుంది.

సింహం: ఆహారమును స్వీకరించుట యందు తగిన జాగ్రత్తలను పాటించండి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహము.

కన్య : గతములో మీరు పోగొట్టుకున్న ఉద్యోగము తిరిగి పొందుగలుగుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

తుల: చాలా కాలముగా పరిష్కారము గాని ఆర్థిక సమస్య ఈ రోజు నెరవేరుతుంది. సేవా కార్యక్రమములో పాల్గొంటారు.

వృశ్చికం: మీ మాటకు మంచితనమునకు బంధువులో మంచి పేరు లభిస్తుంది. స్థిరాస్తి విషయములో ఒక నిర్ణయమునకు వస్తారు.

ధనుస్సు: వ్యాపార సంబంధమైన కాగితములు, డాక్యుమెంట్‌లు మొదలగు నవి అందుతాయి. జీవిత భాగస్వామ్య నుండి ధనలాభం.

మకరం: సభలకు, సమావేశములకు, ఆహ్వానములకు అందుకుంటారు. స్త్రీల ఆభరణములను గురించి శ్రద్ధను వహిస్తారు.

కుంభం: వ్యక్తిగత సంభాషణల ద్వారా, ప్రత్యర్థుల రహస్య కార్యకలాపములను బయటపడతాయి. భూములు కొనుగోలు.

మీనం: మనస్సుకు ఇష్టము లేకపోయినా వృత్తిపరమైన బాధ్యతలను అశ్రద్ధ చేయవలసి ఉంటుంది.వివాదాలకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-5Pg3fVRS.qxd:30-5Pg3fVRS.qxd 1/1/02 7:14 AM Page 1

Ref B1/74/2026 dt.29.05.2026

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం: VI (ఎ)

(2013,భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (19) సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాధమికప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పోలవరం జిల్లా , అడ్డతీగల మండలం, **పేటమామిడి, మెట్లపాలెం, నిమ్మలపాలెం, మల్లవరంమామిళ్ళుచినమునకనగడ్డ మరియు భీముడుపాకలు** గ్రామము నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద వి.ఆర్.పురం మండలం, గుండుగూడెం గ్రామం లోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి భూమిని కేటాయించు నిమిత్తము భూమి అవసరమైనట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ, చింతూరు, ఆర్ఉఆర్ అధికారి చింతూరు యూనిట్, చింతూరు, పోలవరం జిల్లా వారు భావించినందున 2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఏఐ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఏ, తేది.25.10.2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43 (1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపన కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10.05.2020వ తేదీన జారీ చేసిన జి. ఓ.యం.యస్. నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం, వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలెక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : పేటమామిడి

క్రమ సంఖ్య	ఎల్.పి.ఎమ్. నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణంయ. సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణం యసెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					పేటమామిడి గ్రామం					
1	20	పుంజ	2.696	2.696	మద్దికొండ సత్య కీర్తి	ఎల్.పి.ఎం. నెం. 469	ఎల్.పి.ఎం. నెం. 28	ఎల్.పి.ఎం. నెం. 18	రిజర్వ్ ఫారెస్ట్	జీడిమామిడి తోట
2	100	పుంజ	2.615	2.615	అనంతపల్లి వీర్రాజు (తండ్రి) చిన్న భద్రరావు	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం నెం. 105, 407	ఎల్.పి.ఎం. నెం. 421	ఎల్.పి.ఎం. నెం. 94, 394	పంట లేదు
3	108	పుంజ	1.009	1.009	జక్కుల కాశీ ప్రసన్న (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 136	ఎల్.పి.ఎం. నెం. 397	ఎల్.పి.ఎం. నెం. 107	పంట లేదు
4	120	పుంజ	1.788	1.788	మద్దికొండ లక్ష్మి (భర్త) ఆనంద్	ఎల్.పి.ఎం. నెం. 378	ఎల్.పి.ఎం. నెం. 127	ఎల్.పి.ఎం. నెం. 132, 406	ఎల్.పి.ఎం. నెం. 114	పంట లేదు
5	366 భాగం	పుంజ	9.71	3.00	మద్దికొండ శ్రీమతి (తండ్రి) జగపతి	ఎల్.పి.ఎం. నెం. 360, 363	ఎల్.పి.ఎం. నెం. 370, 372	ఎల్.పి.ఎం. నెం. 365	పినుకు రాతి పాలెం గ్రామం	జీడిమామిడి తోట
6	397	పుంజ	1.004	1.004	జక్కుల ఉమాప్రియ (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 139	ఎల్.పి.ఎం. నెం. 398	ఎల్.పి.ఎం. నెం. 108	జీడిమామిడి తోట
7	398	పుంజ	1.002	1.002	జక్కుల సుబ్బారావు (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం నెం. 139, 128	ఎల్.పి.ఎం. నెం. 399	ఎల్.పి.ఎం. నెం. 397	పంట లేదు
8	399	పుంజ	1.007	1.007	జక్కుల విద్యాసాగర్ (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 128	ఎల్.పి.ఎం. నెం. 404	ఎల్.పి.ఎం. నెం. 398	పంట లేదు
9	404	పుంజ	1.00	1.00	జక్కుల రవీంద్రనాధ్ (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం నెం. 128	ఎల్.పి.ఎం. నెం. 405	ఎల్.పి.ఎం. నెం. 399	పంట లేదు
10	405	పుంజ	1.005	1.005	జక్కుల సూర్యలలిత కుమారి (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం నెం. 394	ఎల్.పి.ఎం నెం. 128	టంగ కొండ	ఎల్.పి.ఎం నెం. 404	పంట లేదు
11	406	పుంజ	1.367	1.367	మద్దికొండ గురునాధం (తండ్రి) అబ్బాయి	ఎల్.పి.ఎం. నెం. 79, 110	ఎల్.పి.ఎం. నెం. 132	ఎల్.పి.ఎం. నెం. 110	ఎల్.పి.ఎం. నెం. 120, 378	జీడిమామిడి తోట
12	421	పుంజ	4.039	4.039	అనంతపల్లి నాగేశ్వరరావు (తండ్రి) చిన భద్రరావు	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 386, 379	ఎల్.పి.ఎం. నెం. 102	ఎల్.పి.ఎం. నెం. 100	జీడిమామిడి తోట
			మొత్తం	21.532						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : మెట్లపాలెం

క్రమ సంఖ్య	సర్వే నెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయ. సెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					మెట్లపాలెం					
1	5 భాగం	పుంజ	7.02	2.00	మడకం లక్ష్మమ్మ (తండ్రి) భద్రరావు	ఆర్.ఎస్. నెం.5 భాగం	ఆర్.ఎస్ నెం.3	ఆర్.ఎస్ నెం.5 భాగం	ఆర్.ఎస్ నెం.3	జీడిమామిడి-53 వేప-1 టేకు-4 తాడి23
2	26/1	పుంజ	2.03	2.03	చిక్కం పెద్ద అబ్బాయి దొర (తండ్రి) బాబు దొర	ఆర్.ఎస్ నెం. 24	ఆర్.ఎస్ నెం. 26/2	గ్రామ సరిహద్దు	ఆర్.ఎస్ నెం. 1	జీడిమామిడి -35 తాడి-60
3	26/6	పుంజ	1.28	1.26	చిక్కం బాపిరాజు (తండ్రి) బాబుదొర	ఆర్.ఎస్ నెం. 26/5	పెద్దేరు వాగు	పెద్దేరు వాగు	ఆర్.ఎస్ నెం. 1	పంట లేదు
4	46భాగం	పుంజ	10.72	3.00	మడకం బుల్లి దొర (తండ్రి) బాబుదొర	ఆర్.ఎస్ నెం. 61	ఆర్.ఎస్ నెం. 46 భాగం	ఆర్.ఎస్ నెం. 61	ఆర్.ఎస్ నెం. 46 భాగం	జీడిమామిడి -100 తాడి-30 చింత చెట్టు-1 మామిడి-6
5	51 భాగం	పుంజ	8.65	2.00	కుంజం సైమన్ దొర (తండ్రి) బుల్లిదొర	ఆర్.ఎస్ నెం. 51/2 భాగం	ఆర్.ఎస్ నెం. 51/1	కాలువ	ఆర్.ఎస్ నెం. 61	జీడిమామిడి - 4 మామిడి-20
6	74 భాగం	పుంజ	13.31	1.00	చోడి పన్నాసమ్మ (భర్త) నాగన్న దొర	ఆర్.ఎస్ నెం. 74 భాగం	ఆర్.ఎస్ నెం. 72	ఆర్.ఎస్ నెం. 75	ఆర్.ఎస్ నెం. 74 భాగం	చింత-2 తాడి-20
7	74 భాగం	పుంజ	13.31	1.00	చిక్కం చిన్న అబ్బాయి దొర	ఆర్.ఎస్ నెం. 74 భాగం	ఆర్.ఎస్ నెం. 72	ఆర్.ఎస్ నెం. 75	ఆర్.ఎస్ నెం. 74 భాగం	జీడిమామిడి -5 చింత-4
8	74 భాగం	పుంజ	13.31	6.52	చిక్కం రామాయమ్మ	ఆర్.ఎస్ నెం. 74 భాగం	ఆర్.ఎస్ నెం. 72	ఆర్.ఎస్ నెం. 75	ఆర్.ఎస్ నెం. 74 భాగం	జీడిమామిడి-170
9	80/1 భాగం	పుంజ	12.40	3.00	చిక్కం రామన్నదొర (తండ్రి) సన్యాసి దొర	ఆర్.ఎస్ నెం. 80/1 భాగం	ఆర్.ఎస్ నెం. 67, 68	ఆర్.ఎస్ నెం. 81 భాగం	కాలువ	కొబ్బరి-1 మామిడి-10 జీడిమామిడి -30 తాడి -20
మొత్తం				21.81						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : నిమ్మలపాలెం

క్రమ సంఖ్య	సర్వేనెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయ.సెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					నిమ్మలపాలెం					
1	3	పుంజ	3.60	3.60	బొడ్డు సీతాయమ్మ(భర్త) సత్యనారాయణ (డి-పట్టా భూమి)	సర్వే నెం 4	సర్వే నెం 17	సర్వే నెం 15	సర్వే నెం 2	జీడిమామిడి-99
2	4	పుంజ	9.48	9.48	పాలచర్ల నారాయణరావు(తండ్రి) వీర్రాజు	సర్వే నెం. 5, 12	సర్వే నెం. 3	సర్వే నెం. 13	రిజర్వ్ ఫారెస్ట్	జీడిమామిడి-99
3	11-2	పుంజ	4.39	4.39	కామవరపు నాగశిరీష (భర్త) నాగేశ్వరరావు	సర్వే నెం. 11-1	సర్వే నెం. 10	సర్వే నెం. 10	సర్వే నెం. 12	జీడిమామిడి-200 మామిడి-3 కుంకుడు-1
4	13	పుంజ	3.73	3.73	కామవరపు నాగశిరీష (భర్త) నాగేశ్వరరావు	సర్వే నెం. 12	సర్వే నెం. 3	సర్వే నెం.15	సర్వే నెం.4	జీడిమామిడి-200
5	41-2	పుంజ	1.38	1.38	చెక్కానూకరత్నం(తండ్రి) కన్నారావు (డి-పట్టా భూమి)	సర్వే నెం. 41-1	సర్వే నెం. 41-3	సర్వే నెం. 42	సర్వే నెం.40	జీడిమామిడి-42
6	92-2	పుంజ	2.00	2.00	కొడబాల దేవిరెడ్డి(తండ్రి) పెద్దబ్బాయి (డి-పట్టా భూమి)	రిజర్వ్ ఫారెస్ట్	సర్వే నెం 91	సర్వే నెం 93	సర్వే నెం 92-1	ఖాళీ స్థలం
7	94-5	నంజ	3.71	3.71	కనిగిరరమణ (తండ్రి) దుర్గాప్రసాద్ (డి-పట్టా భూమి)	సర్వే నెం94-3,4	సర్వే నెం 100	సర్వే నెం 95, 96	సర్వే నెం 91	వరి, చేప చెరువు
8	107-1	నంజ	0.96	0.96	నందాలక్ష్మణరావు(తండ్రి) పకీరు	సర్వే నెం. 105	సర్వే నెం.109	సర్వే నెం. 107-2	సర్వే నెం. 106, 84	జీడిమామిడి-30
9	130-2	పుంజ	3.50	3.50	నందాలక్ష్మణరావు(తండ్రి) పకీరు (డి-పట్టా భూమి)	సర్వే నెం. 134	సర్వే నెం. 129	సర్వే నెం. 156, 127	సర్వే నెం. 130-1, 131	జీడిమామిడి-105
10	144	పుంజ	1.24	1.24	చెక్కావీరమనోహరరావు (తండ్రి) కన్నారావు	సర్వే నెం. 145	సర్వే నెం. 150	సర్వే నెం. 143	సర్వే నెం. 150	జీడిమామిడి-35
11	150	పుంజ	1.75	1.75	ఇజ్జపురెడ్డి వినాయకమ్మ (తండ్రి) కన్నారావు	సర్వే నెం. 143	సర్వే నెం. 151	సర్వే నెం. 156	సర్వే నెం. 145, 149	జీడిమామిడి-39
మొత్తం				35.74						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : మల్లవరంమామిళ్ళు

క్రమ సంఖ్య	సర్వేనెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయ.సెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					మల్లవరంమామిళ్ళు					
1	12-2	పుంజ	4.27	4.27	బట్టులక్ష్మి (భర్త) గంగరాజు (D-Patta)	సర్వే నెం.13	సర్వే నెం.43	సర్వే నెం.14	సర్వే నెం.11	జీడిమామిడి -185
2	22	పుంజ	4.34	4.34	గేకినపద్మావతి (భర్త) వెంకటరావు	Reserve Forest	సర్వే నెం.23	సర్వే నెం.25	సర్వే నెం.21	జీడిమామిడి -162
3	22	పుంజ	4.35	4.35	పాలచర్లప్రభావతి(భర్త) నారాయణరావు	Reserve Forest	సర్వే నెం.23	సర్వే నెం.25	సర్వే నెం.21	జీడిమామిడి-192
4	34-2	పుంజ	4.19	4.19	రెడ్డిమంగిరెడ్డి (తండ్రి) బాలయ్య (D-Patta)	సర్వే నెం.33	సర్వే నెం.18	సర్వే నెం.35	సర్వే నెం.24,23, 19	జీడిమామిడి -210
5	19-1	పుంజ	2.72	2.72	పాలచర్లసత్యవతి(భర్త) నారాయణమూర్తి	సర్వే నెం. 23	సర్వే నెం.19-3	సర్వే నెం.19-2	సర్వే నెం.6	జీడిమామిడి-165
6	32	పుంజ	4.87	4.87	పడాలవిమలాదేవి (భర్త) సత్యశ్యామలవర ప్రసాద్	సర్వే నెం. 27	సర్వే నెం. 33	సర్వే నెం.30, 31	సర్వే నెం.27	జీడిమామిడి -194
మొత్తం				24.74						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం: అడ్డతీగల గ్రామం : చిన్న మునకనగడ్డ

క్రమ సంఖ్య	సర్వే నెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయ.సెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					చిన్న మునకనగడ్డ					
1	2	పుంజ	1.92	1.92	రెడేటి వెల్లాయమ్మ (భర్త) సత్తిబాబు	ధాన్యంపాలెం గ్రామం	స.నెం. 1, 3	స.నెం. 4	ధాన్యంపాలెం గ్రామం	జీడిమామిడి- 68
2	32-4	పుంజ	4.90	4.90	చోడి ఎర్రమ్మ (భర్త) సుబ్బన్న దొర (డి-పట్టా)	స.నెం. 31	స.నెం. 32-3	స.నెం. 32-5	స.నెం. 32-2	జీడిమామిడి-146
3	34	పుంజ	5.00	5.00	చోడి చిన్నబ్బాయి (తండ్రి) కేసం దొర	స.నెం. 35	స.నెం. 33	స.నెం. 73	స.నెం. 17, 31, 32	జీడిమామిడి -148
4	38	పుంజ	3.00	3.00	సక్కా సాహెబ్ (తండ్రి) నాగయ్య	స.నెం. 39	స.నెం. 73	స.నెం. 73	స.నెం. 37	జీడిమామిడి -87
5	40	పుంజ	2.00	2.00	కుక్కల పొట్టమ్మ (భర్త) కోగిదొర	స.నెం. 66	స.నెం. 39	స.నెం. 67, 68	స.నెం. 34	జీడిమామిడి-60
మొత్తం				16.82						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : భీముడుపాకలు

క్రమ సంఖ్య	సర్వేనెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయ.సెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					భీముడుపాకలు					
1	21-3	పుంజ	2.50	2.50	గడపాల పెంటమ్మ (భర్త) పెంటయ్య	స.నెం.22	స.నెం.24 , 25	స.నెం.22 , 23	స.నెం.19, 20	జీడిమామిడి-30
2	29-2	పుంజ	3.00	3.00	పమ్మంగి లక్ష్మి (భర్త) బాలరాజు	స.నెం 28, 29-1	స.నెం.30	స.నెం.27	చిన అడ్డతీగల గ్రామం	జీడిమామిడి- 30
3	69	పుంజ	2.30	2.30	మద్దులూరి లక్ష్మి (భర్త) కిష్ట	స.నెం. 72, 70	స.నెం. 61	రిజర్వ్ ఫారెస్ట్	స.నెం. 68	జీడిమామిడి- 35
మొత్తం				7.80						
మొత్తం				128.442						

ప్రదేశము : రాజమహేంద్రవరం
తేది : 20-05-2026.

జి.కనకరాజు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
ఎల్.ఎమ్.సి.యూనిట్-1, రాజమహేంద్రవరం.

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

మహిళల భద్రతకు 'ఆపరేషన్ దండాయన'

- నేరస్థులకు త్వరితగతి శిక్షలే లక్ష్యం
- 60 రోజుల్లో ఛార్జిషీట్లు.. ప్రత్యేక నిఘా
- స్త్రీపై నేరాలకు జీరో టాలరెన్స్ పాలసీ
- స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్‌తో నిరంతర పర్యవేక్షణ
- బాధితులకు న్యాయ సహాయం, కౌన్సెలింగ్ సేవలు
- 'నైబర్‌హుడ్ వాచ్'తో ప్రజల భాగస్వామ్యం
- అవగాహన కార్యక్రమాలతో నేరాల నివారణకు చర్యలు
- డిజిపి హారీష్‌కుమార్

ఆపరేషన్ దండాయన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలను పూర్తిగా అరికట్టేం దుకు, బాధితులకు వేగవంతమైన న్యాయం అందించేం దుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ దండాయన' పేరుతో ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించింది. మహిళల భద్రతను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ డిజిపి హారీష్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో, మహిళా శిశు భద్రత విభాగం ఐజి బి. రాజకుమారి నేతృత్వంలో ఈ కార్యాచరణ అమల్లోకి వచ్చింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను డిజిపి హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం ఏపి పోలీసు ప్రధాన కార్యా లయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరిం చారు. నేరాల నివారణలో భాగంగా సమాజంలో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. పాఠశాలలు, కళాశాలలు, యువ జన సంఘాలు, మహిళా సంఘాలతో కలిసి చట్టాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయను న్నారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వేదికల ద్వారా మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, శిక్షల తీవ్రతపై విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. ఇటీవలి కేసుల్లో కోర్టులు విధించిన శిక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా నేరస్థుల్లో భయాన్ని, సమాజంలో చట్టంపై నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, 'మహిళలపై నేరాల విషయంలో ఏ మాత్రం ఉపేక్ష ఉండదు. ప్రతి బాధితు రాలికి న్యాయం జరిగే వరకు ఆపరేషన్ దండాయన నిరంతరంగా కొనసాగుతుంది. నిందితులు ఎంతటి శక్తివంతులైనా చట్టపరమైన చర్యల నుంచి తప్పించు కోలేరు' అని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించి నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిజిపి పిలుపునిచ్చారు.

మహిళలపై నేరాలకు ప్రత్యేక కార్యాచరణ: ఆపరేషన్ దండాయన కార్యక్రమంలో భాగంగా మహిళలపై జరిగే అత్యాచారాలు, లైంగిక వేధింపులు, పోక్సో కేసులు తదితర నేరాల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నమోదయ్యే మహిళా సంబంధిత ప్రతి కేసును ప్రత్యేకంగా పర్యవేక్షించ నున్నారు. దర్యాప్తు ప్రక్రియలో జాప్యం లేకుండా చూసేందుకు 'స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్' అమలు చేయాలని నిర్ణయించారు. కేసుల పురోగతిని జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం సమీక్షి స్తూ న్యాయ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ముఖ్యంగా ప్రతి కేసులో 60 రోజుల్లోగా ఛార్జిషీట్ దాఖలు చేయడం తప్పనిసరిగా పేర్కొన్నారు. సంచలనా త్మక కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి, నింది తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోనున్నారు.

పునరావృత నేరస్థులపై ప్రత్యేక నిఘా: మహిళలపై పదేపదే నేరాలకు పాల్పడే నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులపై జియో ట్యాగింగ్, ఎఫ్‌ఆర్ఎస్ (ముఖాధారిత గుర్తింపు) ద్వారా వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికా రులను డిజిపి ఆదేశించారు. లైంగిక నేరస్తులపై సెక్సు వల్ అఫెండర్స్ షీట్స్ తెరచి, వారి కదలికలను నిరంత రం పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను పునః సమీక్షించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.

'నైబర్‌హుడ్ వాచ్'తో ప్రజల భాగస్వామ్యం: ప్రజల భాగస్వామ్యంతో మహిళల భద్రతను మరింత బలోపే తం చేయడానికి 'నైబర్‌హుడ్ వాచ్' కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో స్థానిక ప్రజల సహకారంతో అనుమానాస్పద వ్యక్తుల కదలికల ను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించే విధానాన్ని ప్రోత్స హించనున్నా రు. ఆధునిక సాంకేతి కతను వినియోగిస్తూ జియోట్యా గింగ్, డిజిటల్ మానిట రింగ్ వ్యవస్థల ద్వారా నేరస్థు లపై మరింత సమర్థ వంతమైన నిఘా కొనసాగించను న్నారు. ఈ కార్యక్ర మంలో డిజిపి రాజీవ్‌కుమార్ మీనా అదనపు డిజి శాంతిభద్రతలు ఎన్. మధుసూదన్‌రెడ్డి, నిఘా విభాగాధి. పతి మహేష్ చంద్ర లడ్డా, ఐజిలు సిహెచ్. శ్రీకాంత్, రామకృష్ణ, బి.రాజకుమారి పాల్గొన్నారు.

భోగాపురం విమానాశ్రయం ప్రధానమంత్రిచే ప్రారంభిస్తాం

మంత్రి శ్రీనివాస్ వెల్లడి

విజయనగరం, మే 29 ప్రభాతవార్త: జూలై మొదటి వారంలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వస్తారని మంత్రి శ్రీనివాసరావు వెల్లడించారు. అక్కడ చిన్న చిన్న అప్రోచ్ రోడ్లు మించి అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధం చేస్తామన్నారు. మహానాడు లాంటి పెద్ద పండగలో భాగస్వామ్యం కావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. మహానాడు వేదికగా స్త్రీ శక్తి నినాదంతో అనేక తీర్మానాలు చేయడం, మహిళలకు 33 రిజర్వేషన్లు, వుమెన్ సేఫ్టీ, వుమెన్ ఎంపవర్‌మెంట్ అన్నీ టీడీపీలో మహిళా సాధికారితకు నిదర్శనం. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి. గరివిడి ఫ్యాక్టరీని ఎవరు టేకోవర్ చేసినా ఫ్యాక్టరీ కొనసాగించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి శ్రీనివాసరావు వెల్లడించారు. జూన్ 1 నుంచి విశాఖ రైల్వే జోన్ అమల్లోకి వస్తోంది. జోన్ కోసం అవిశ్రాంత కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జోన్ ఇచ్చి ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీలకు ధన్యవాదాలు. జూన్ 30 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ యాక్సెస్ రోడ్స్, రైతుల సమస్యలు పూర్తి చేస్తామని మంత్రి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో నిరుద్యోగిత తగ్గించాలంటే పరిశ్రమలు జిల్లాకు రావాలి. భూసేకరణ విషయంలో రైతులను ఒప్పించాలి. వారికి భరోసా కల్పించడంతో పాటు నష్టపోకుండా పరిహారం ఇవ్వాలి. రైతులకు కష్టం లేకుండా భూసేకరణ చేసేలానే ముందుకు వెళతాం. అని స్పష్టం చేసిన మంత్రి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి ప్రతిపక్షం 200 కేసులు వేసినా విజయవంతంగా 16 వేలమందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చారు. గ్రూప్ 1 పేపర్ల వాల్యూయేషన్ ప్రైవేటు రిసార్ట్స్‌లో చేసింది వైసీపీ ప్రభుత్వమే. ఇది ఎంత వరకు సమంజసమో ఆ పార్టీ నేతలే ఆలోచించుకోవాలి. ఐసీడీఎస్ అధికారుల చర్యలపై నా పాత్ర లేదు. తప్పుచేసిన వారి విషయంలో కలెక్టర్ చర్యలు తీసుకున్నారని మంత్రి శ్రీనివాసరావు తెలిపారు.

మహానాడు సూపర్ సక్సెస్

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: మహానాడు2026 ఘన విజయంపై తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసారు. ఈ మహానాడు గిన్నిస్ రికార్డు స్థాయిలో విజయ వంతం అవుతుందని తాను ముందుగానే చెప్పానని, అయితే తన అంచనాలకు మించి కార్యకర్తలు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక రాజకీయ సమావేశం కాదని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అంకితభావం, క్రమశిక్షణ, సాంకేతికత పట్ల ఉన్న అవగాహన, పార్టీపై ఉన్న ప్రేమకు ప్రతీకగా నిలిచిందన్నారు. దేశ రాజకీయ చరిత్రలోనే ఒక ప్రాంతీయ పార్టీ నిర్వహించిన అతిపెద్ద డిజిటల్ రాజకీయ మహాసభగా మహానాడు2026 నిలిచిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1,875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాదిమంది నాయకులు, కార్య కర్తలు పాల్గొనగా 24.50 లక్షల మంది వర్చు వల్‌గా భాగస్వామ్యం కావడం ద్వారా మహా నాడు సరికొత్త రికార్డులు సృష్టించింద న్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్: మహానాడు2026లో తీసుకున్న అత్యంత విప్లవాత్మక నిర్ణయాల్లో మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్ ఒకటని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహిళా సాధికారత కు ఎన్టీఆర్ పునాది వేయగా, చంద్రబాబు ఆర్థిక స్వావలంబన కల్పించారని, ఇప్పుడు నారా లోకేష్ మహిళలను నేరుగా రాజకీయ నిర్ణయాధికార కేంద్రంలోకి తీసుకు వచ్చే చారిత్రాత్మక నిర్ణయం ప్రతిపాదించారన్నారు. దేశ వ్యాప్తంగా మహిళా రిజర్వేషన్ల గురించి చర్చలు జరిగినా ఒక రాజకీయ పార్టీ తన సంస్థాగత నిర్మాణంలో, రాజకీయాల్లో 33శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ప్రకటించడం గొప్ప సంస్క రణ అని పేర్కొన్నారు. ఇది కేవలం రిజర్వేషన్ కాదని మహిళలకు రాజకీయ అధికారం పంచిపెట్టే నిర్ణయమని అభివర్ణించారు.

21 తీర్మానాలు: మహానాడు వేదికగా 21 కీలక తీర్మానాలు ఆమోదించామని, ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరడం నుంచి మహిళా సాధికారత, యువత ఉపాధి, బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సాంకేతిక అభివృద్ధి వరకు అన్ని అంశాలపై విస్తృత చర్చ జరిగిందన్నారు. 88మంది నాయకులు, కార్య కర్తలు వివిధ తీర్మానాలపై ప్రసంగించడం మహా నాడుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.

మహానాడు విజయంతో ప్రయాణం ముగియ లేదని, ఇక్కడ తీసుకున్న తీర్మానాలు, ప్రభుత్వ విజయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసు కెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మహానాడు2026ను ఘన విజయవంతం చేసిన పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్, నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

30-5Pg5.qxd OKo/p:30-5Pg5.qxd 1/1/02 7:20 AM Page 1

భారత్‌లో ఇక ప్లాస్టిక్ కరెన్సీ!

- ప్రపంచంలోని 60 దేశాల్లో ఇదే చెలామణి
- నకిలీలు, బోగస్‌నోట్లకు సరైన ప్రత్యామ్నాయం

ముంబయి, మే 29: భారత్‌లో చెలామణిలో ఉన్న నగదు కొరత పెరిగిపోవడం, నకిలీలు, బోగస్ నోట్లు దేశంలోకి వెల్లువలా వచ్చిపడుతుండటంతో ఆర్‌బిఐ కొత్తప్రణాళికలకు దిగింది. ఇకపై ఇప్పటివరకూ ముగిస్తున్న కాగితపు నోట్లకు స్వస్తి చెప్పి వాటి స్థానంలో అత్యంత మన్నికైన ప్లాస్టిక్ అంటే పాలిమర్ నోట్లను ముద్రించే అంశాన్ని ఆర్‌బీఐ తీవ్రంగా పరిశీలిస్తోంది. పాట్నా, ముంబైలలో జరిగిన ఆర్‌బీఐ బోర్డు సమావేశాలలో ఈ మార్పుపై క్షుణ్ణంగా చర్చలు జరిగినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి ప్రపంచ దేశాల్లో ఇప్పటికే ఈ ప్లాస్టిక్ నోట్లు చలామణిలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 60 దేశాలు ప్లాస్టిక్ నోట్లను పాక్షికంగా వాడుతున్నప్పటికీ, ఆరుదేశాలు మాత్రం తమ ఆర్థిక వ్యవస్థ నుంచి కాగితపు నోట్లను పూర్తిగా తుడిచేసి, వంద శాతం పాలిమర్ కరెన్సీని వాడుతున్నాయి. 1988లోనే పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టిన ప్రపంచపు మొట్టమొదటి దేశం ఆస్ట్రేలియా. ప్రస్తుతం ప్రపంచంలో ఈ నోట్లను ఉత్పత్తి చేస్తున్న ఏకైక దేశం కూడా ఇదే. న్యూజిలాండ్‌లో 1999లోనే తన కాగితపు కరెన్సీ మొత్తాన్ని చలామణి నుంచి తొలగించింది. ఇక్కడ 5 నుంచి 100 వరకు అన్నీ ప్లాస్టిక్ నోట్లే చలామణిలో ఉన్నాయి. ఆగ్నేయాసియాలోని సంపన్న దేశం బ్రూనై నకిలీ నోట్ల ముప్పును పూర్తిగా నిర్మూలించడానికి ప్లాస్టిక్ నోట్లను స్వీకరించింది. అలాగే వియత్నాంలో కూడా 2003లో పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టారు. ఇక్కడి కరెన్సీ డాంగ్ పూర్తిగా ప్లాస్టిక్‌తోనే తయారవుతుంది. ఇక 2005లో రొమేనియా దేశంలోని అన్ని నోట్లను పాలిమర్‌గా కరెన్సీగా మార్చిన ఏకైక యూరోపియన్ దేశంగా రికార్డు సృష్టించింది. 1975 తర్వాత కినా అనే సరికొత్త ప్లాస్టిక్ కరెన్సీని పపువా న్యూ గినియా వాడుకలోకి తీసుకొచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కరెన్సీకి పెరుగుతున్న క్రేజ్.. కానీ ప్రస్తుతం సింగపూర్, ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్, కెనడా వంటి దాదాపు 60 దేశాల్లో ఈ సరికొత్త సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత బలమైన కరెన్సీ అయిన అమెరికా డాలర్ మాత్రం ఇప్పటికీ పూర్తిగా ప్లాస్టిక్‌తో తయారుకాలేదు. అమెరికా తన కరెన్సీని పత్తి, నారల ప్రత్యేక మిశ్రమంతో తయారు చేస్తుంది. ప్రస్తుతం ప్రపంచ ధోరణిని బట్టి చూస్తే త్వరలోనే భారత కరెన్సీ రూపాయి కూడా సరికొత్త ప్లాస్టిక్ రూపంలో మన జేబుల్లోకి రావడం ఖాయంగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. కాగితపు నోట్లను దశలవారీగా తొలగించి, ప్లాస్టిక్ నోట్లను తీసుకురావడానికి ప్రధాన కారణాలు లేకపోలేదు. వాటి తక్కువ ఖర్చు, ఎక్కువ మన్నిక అనే చెబుతున్నారు. సాధారణ కాగితపు నోట్ల కంటే ప్లాస్టిక్ నోట్లు సుమారు రెండున్నర రెట్లు ఎక్కువ కాలం చలామణిలో ఉండగలవని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఈ నోట్లు నీరు, తేమ, మురికిని సులభంగా తట్టుకోవడం పెద్ద ప్లస్ అని అంటున్నారు. ఈ నోట్లు అంత తేలిగ్గా చిరగవు. దీనివల్ల పదేపదే కొత్త నోట్లు ముద్రించే ఖర్చు ప్రభుత్వానికి తప్పుతుంది. అన్నింటికంటే ప్లాస్టిక్ నోట్లను నకిలీ చేయడం లేదా కాపీ కొట్టడం ఎవరికీ సాధ్యం కాదని చెబుతున్నారు. ఇన్ని ప్రత్యేకతలు ఉండటం వల్లనే ఆర్బీఐ కూడా పాలిమర్‌కరెన్సీ వైపు మొగ్గుచూపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంట్రల్ బ్యాంకునుంచి మాత్రం ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు.

దక్షిణాదిలో కొలువైన సంపన్న సిఎంలు!

డికె, విజయ్‌ల ఆస్తులు వందల కోట్లు

చెన్నై, మే 29: ముఖ్యమంత్రులంటే ఎంతో నీతినియమాలతో ఉండాలి. సంపన్నులు ఈ పీఠంపైకి రాకూడదన్న భావనతో ఉండే పాతతరం పోకడలు ఇపుడు పోయాయి. ఎంత సంపన్నులైతే అంత పకడ్బందీగా పాలనచేస్తారన్న భావన అటు ప్రజల్లోను, ఇటు రాజకీయ నేతల్లో కూడా గూడుకట్టుకుపోయింది. ఇందులోభాగంగా తాజాగా రెండు దక్షిణాదిరాష్ట్రాల్లో ఉన్న సీఎంలపరిస్థితిని చూస్తే వారి సంపదసృష్టి, వారి విలాసజీవన శైలి ఎలా ఉంటుందో తెలుస్తుంది. విజయ్ స్వతహాగా నటుడే కావడంతో తనదైనశైలిని ప్రదర్శిస్తుంటారు. ఇక కర్ణాటకకు కాబోయే ముఖ్యమంత్రిగా ప్రచారంలో ఉన్న డీకే శివకుమార్ జీవనశైలిలోప్రత్యేకతను చాటుకుంటారు. తన విలాసవంతమైన జీవనశైలిని ఎప్పుడూ దాచుకోలేదు. ఖరీదైన గూచీ స్కార్ఫ్‌లు, లూయీ విటన్ స్టోల్స్, రోలెక్స్, కార్టియర్ వంటి లగ్జరీ వాచ్‌లను ధరించి బహిరంగంగా కనిపిస్తారు. గతంలో తన వాచ్‌లపై విమర్శలు వచ్చినప్పుడు నాకు నచ్చిన వాచ్ ధరించే హక్కు నాకు లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. 2023 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆయన ఆస్తుల విలువ రూ. 1,413.80 కోట్లు. రియల్ ఎస్టేట్, క్వారీయింగ్, విద్యాసంస్థల ద్వారా ఆయన భారీగా ఆస్తులు కూడబెట్టారు. మరోవైపు తమిళనాడులో తన టీవీకే పార్టీని అతిపెద్ద శక్తిగా నిలిపిన నటుడురాజకీయవేత్త విజయ్ తీరు దీనికి భిన్నం. ఆయనది నిశ్శబ్ద సంపద. తన ఎన్నికల అఫిడవిట్‌లో రూ. 624 కోట్ల నికర ఆస్తులు ప్రకటించిన విజయ్, డబ్బు విషయంలో చాలా సంప్రదాయబద్ధంగా వ్యవహరిస్తారు. ఆయన తన సంపదలో దాదాపు రూ. 313 కోట్లను కేవలం బ్యాంకు డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతాల్లోనే ఉంచారు. ఒకే సేవింగ్స్ ఖాతాలో రూ. 213 కోట్లు ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్‌లో ఆయన పెట్టుబడులు నామమాత్రం. రూ. 220 కోట్ల విలువైన స్థిరాస్తులు, రూ. 13.5 కోట్లు విలువైన లగ్జరీ కార్ల కలెక్షన్ ఆయనకు ఉంది. డీకే శివకుమార్ తన సంపదను ఆడంబరంగా ప్రదర్శిస్తే, విజయ్ దానిని నిశ్శబ్దంగా దాచుకున్నారు. కానీ వీరిద్దరూ ఒకే మార్పును సూచిస్తున్నారు.

వందేమాతరం ఆలపించకపోవడంపై కేరళ గవర్నర్ అసంతృప్తి

తిరువనంతపురం,మే 29: కేరళంలో వందేమాతరంపై మరోసారి వివాదం చోటుచేసుకుంది. యుడిఎఫ్ పాలసీ అడ్రస్ సందర్భంగా అసెంబ్లీలో వందేమాతరం గేయాన్ని పూర్తిస్థాయిలో పాడకపోవడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసారు. అసెంబ్లీ నుంచి బయటకు వస్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారిక కార్యక్రమాల్లో గవర్నర్ ఎప్పుడు హాజరైనా సరైన ప్రోటాకాల్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ముందు, తరువాత ఒక బ్యాండ్ టీమ్ వందేమాతరం గేయంలోని మొదటి చరణాలను మాత్రమే ప్లే చేసింది. దీనిపై గవర్నర్ మాట్లాడుతూ, గవర్నర్ ఎప్పుడు హాజరైనా వందేమాతర గేయాన్ని పూర్తిగానే పాడాల్సి ఉంటుందని అన్నారు. గేయాన్ని ఆలపించలేదు, ప్లే మాత్రమే చేశారు అని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ తిరువాంచూర్ రాధాకృష్ణన్‌తోమాట్లాడానని, ఏం జరుగుతోందో చూద్దామని అన్నారు.

భారత్‌లో నాకు మెగా ఫాలోవర్లు ఉన్నారు!

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

జెరూసలెం, మే 29: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరోసారి భారత్‌పై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ దేశం ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కానీ భారత్‌తో తమకు అద్భుతమైన మద్దతు లభిస్తోందని ఆయన అన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాకు సమస్యలు లేని ఏకైక దేశం భారత్అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ ఒక అతిపెద్ద శక్తి. ఆ దేశంతో మాకు ఒక ప్రత్యేకమైన సంబంధం ఉంది. ప్రపంచంలోని చాలా దేశాల్లో మా ప్రతిష్ఠకు సవాలు ఎదురవుతోంది. ఇండియాలో మాత్రం మాకు ఎలాంటి సమస్యా లేదు.అక్కడ ఇజ్రాయెల్ పట్ల ప్రజల్లో పిచ్చి అభిమానం ఉంది. అది నిజంగా అసాధారణం అని నెతన్యాహు పేర్కొన్నారు. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంతగా, భారత్ నుంచే తనకు ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారని ఆయన తెలిపారు. అయితే, అంతర్జాతీయంగా ముఖ్యంగా అమెరికాలో నెతన్యాహు ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్‌లో ప్యూ రీసెర్చ్ సెంటర్ విడుదల చేసిన సర్వే ప్రకారం అమెరికాలో 60 శాతం మందికి ఇజ్రాయెల్‌పై ప్రతికూల అభిప్రాయం ఉంది. గత ఏడాది ఇది 53 శాతంగా ఉండేది. అలాగే, 59 శాతం అమెరికన్లు నెతన్యాహు అంతర్జాతీయ వ్యవహారాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారనే నమ్మకం లేదని వెల్లడించారు. గతంలో కూడా నెతన్యాహు అనేక సందర్భాల్లో భారత్‌పై ప్రశంసలు కురిపించారు. 2018లో తన భార్య సారాతో కలిసి భారత్‌లో పర్యటించినప్పుడు తనకు లభించిన ఆదరణను ఆయన లవ్ ఫెస్ట్ ప్రేమ పండుగగా అభివర్ణించారు.

సిద్దరామయ్య రాజీనామాకు గవర్నర్ ఆమోదం

ఢిల్లీలో మకాంవేసిన సిద్దరామయ్య, డికె శివకుమార్‌లు
మంత్రివర్గ కూర్పు,చేర్పులపై రాహుల్‌తో భేటీ
జూన్ 1 లేదా 4న కర్ణాటక కొత్త సిఎంగా డికె ప్రమాణం



బెంగళూరు, మే 29: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆమోదించడంతో ప్రస్తుత మంత్రిమండలి కూడా తక్షణమే రద్దయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్దరామయ్యను గవర్నర్ కోరారు. మరోవైపు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియను పూర్తి చేసేందుకు అధిష్ఠానం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గురువారం రాత్రే ఢిల్లీ చేరుకున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమై కొత్త ప్రభుత్వంపై చర్చిస్తున్నారు. మరోవైపు సిద్దరామయ్య ప్రయాణిస్తున్న విమానం ప్రతికూల వాతావరణం వల్ల మొదట జైపూర్‌కు మళ్లించారు. దీంతో కాస్త ఆలస్యంగా ఆయన కూడా ఢిల్లీ చేరుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీకి సిద్ధమయ్యారు. కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై ఢిల్లీ విమానాశ్రయంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సిద్దరామయ్య క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. శాసనసభ పక్షం, పార్టీ హైకమాండ్ కలిసి కొత్త నాయకుణ్ని ప్రకటిస్తాయని స్పష్టం చేశారు. తనకు రాజ్యసభ సీటు ఆఫర్ వచ్చినట్లు జరుగుతున్న ప్రచారంపై మాత్రం ఆయన స్పందించలేదు. ఆ ప్రశ్నకు సమాధానం దాటవేస్తూ నేరుగా ముందుకు సాగిపోయారు. డీకే శివకుమార్ కూడా అధిష్ఠానంతో చర్చల తర్వాతే తదుపరి నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఇదిలా ఉంటే సిద్దరామయ్య రాహుల్‌గాంధీ, ఖర్గే, కెసి వేణుగోపాల్ వంటి వారిని కలిసి తనవర్గానికి మంత్రిపదవులు ఇవ్వాలని లిస్ట్ ఇచ్చినట్లు సమాచారం. వారిలో తన కుమారుడు యతీంద్ర సిద్దరామయ్య కూడా ఉన్నారు. తనవిధేయులకు దామాషా ప్రకారం మరోవైపు అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ డీకే. శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు దాదాపు మార్గం సుగమమైంది. మంత్రివర్గ కూర్పు, సిద్దరామయ్య డిమాండ్లపైనే అధిష్ఠానంతో ఆయన చర్చిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇవి కొలిక్కి వస్తే ఆయన ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. జూన్ 1 లేదా 4వ తేదీన ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందంటూ పార్టీల వర్గాల ద్వారా తెలుస్తోంది.

చంద్రుడిపై శాశ్వత నగరం!

20 బిలియన్ డాలర్లతో ప్రాజెక్టు

న్యూయార్క్, మే 28 : అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా మరో చరిత్రాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతున్నది. చంద్రుడిపై మానవుల శాశ్వత నివాసం కోసం ఓ నగరాన్నే నిర్మించబోతున్నది. 20 బిలియన్ డాలర్ల ఖర్చుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు 2032 వరకు పూర్తవుతుందని నాసా ప్రకటిం చింది. దీంతో భూమి బయట మాన వులు బతికే మొదటి నివాసం ఇదే కాబో తున్నది. ఈ ఏడాది చివరికల్లా దీన్ని ప్రారంభిస్తారు. మొదట్లో చిన్న క్యాంపు లాగా ప్రారంభించి తర్వాత దాన్ని విస్తరించబోతున్నారు. ఈ నగరాన్ని భూమి మీద నుంచి తీసుకెళ్లే మడతపెట్టగల వసువులతో తయారు చేస్తారు. చంద్రుడి దక్షిణ ధృవంకు దగ్గర్లోనే ఈ నగరాన్ని నిర్మించబోతున్నారు. ఎందుకంటే అక్కడ నీటి నిక్షేపాలు ఉన్నాయి. ఈ నగరం భూమిమీద ఉన్న ఇండ్ల మాదిరిగా ఉండబోతున్నది. అలాగే కఠినమైన పరిస్థి తులను తట్టుకునేలా దీన్ని డిజైన్ చేస్తారు. నాసా అడ్మినిస్ట్రేటర్ జేరెడ్ ఇసాక్‌మాన్ మాట్లా డుతూ.. ఈ ఏడాది చివర్లో చంద్రుడిపైకి సైంటి ఫిక్ వస్తువులను పంపుతామన్నారు. వాటి ద్వా రా ఎక్కడ నగరం నిర్మాణానికి అనువుగా ఉంటుందో సెర్చ్ చేసి వచ్చే సంవత్సరం నుంచి నిర్మాణ పనులు మొదలు పెడుతామన్నారు.

దేశంలో అత్యవసర సేవలన్నింటికీ ఒకే నంబర్ 112: సుప్రీం కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ, మే 29: దేశవ్యాప్తంగా అందరికీ అన్నింటికీ ఒకే హెల్ప్‌లైన్ నెంబర్ అమలులోకి రాబోతుంది. 112 నెంబర్‌ను దేశవ్యాప్తంగా, ఎమర్జెన్సీ నెంబర్‌గా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లోగా ఈ నెంబర్ అమలయ్యేలాగా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాలకు సూచించింది. సేవ్ లైఫ్ ఫౌండేషన్ అనే రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యం లోని సుప్రీం బెంచ్ దీనిపై విచారణ జరిపి, ఆదేశాలిచ్చింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ఎమర్జెన్సీ నెంబర్లు అమలులో ఉన్నాయి. పోలీసులకు 100, ఫైర్ సర్వీసెస్ కోసం 101, అంబులెన్స్‌ల కోసం 102, 108, హైవేలపై సహాయం కోసం 1033, మహిళల భద్రత కోసం 1091 నెంబర్లు దేశవ్యాప్తంగా అమలవు తున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వీరిలో ఏ నెంబర్‌కు చేయాల అనే విషయంలో చాలా మంది గందరగోళానికి గురవుతున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో అందాల్సిన సహాయం అందడం లేదు అందుకే అన్నింటికీ కలిపి ఒకే ఎమర్జెన్సీ సర్వీస్ నెంబర్ ఉంటే బాగుటుందని సేవ్ లైఫ్ సంస్థ కోరింది. ఈ నేపథ్యంలో అన్నింటినీ కలిపి ఒకే నెంబర్‌గా 112 అమలు చేయాలని కేంద్రం సూచించింది. రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరూ అత్యవసర వైద్య సేవలు పొందే హక్కు కలిగి ఉన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన పరిస్థితుల్లో ప్రతి నిమిషం కూడా ముఖ్యమేనని, బాధితుల పరిస్థితి క్షణాల్లోనే విషమించే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అత్యవసర సేవలు ఆలస్యమైతే బాధితుల్ని కాపాడటం కష్టమవు తుందని కోర్టు అభిప్రాయపడింది. త్వరగా స్పందిస్తే బాధితుల్ని కాపాడవచ్చని తెలిపింది. ప్రభుత్వాలు మూడు నెలల్లోగా 112 నెంబర్‌ను పూర్తిస్థాయిలో అమలులోకి తేవాలని ఆదేశించింది. ప్రతినెలా నివేదిక ఇవ్వాలని సూచించింది. రోడ్డు ప్రమాదాల్లో సేవలందిం చేందుకు జాతీయ భద్రతా ప్రమాణాలకు అను గుణంగా ప్రభుత్వ, ప్రైవేటు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాలకు సూచించింది.

ఎన్నో విజయాలు.. వెన్నంటే ఆటుపోట్లు!

అంచలంచెలుగా సిఎం స్థాయికి చేరుకున్న డికెశివకుమార్

బెంగళూరు, మే 29: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలను వెన్నంటే ఆటుపోట్లు, పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ప్రత్యర్థులకు కనకపుర బండగా పేరుపొందిన డైనమిక్ లీడర్ ఇప్పుడు రాష్ట్ర సీఎం పీఠంపైకి వస్తున్నాడని డిప్యూటీ సిఎం డికెశివకుమార్ అనుచరగణం సంబరపడిపోతోంది. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంచలంచెలుగా డిప్యూటీ స్థాయికి ఎదిగారు. ఎన్నికలకు ముందు ఆయనే సీఎం అవుతారని భావించినా చివరినిమిషంలో సిద్ధరామయ్య ఆ పదవిని తన్నుకుపోయారు. అయితే ముందుగా కుదిరిన అధికార మార్పిడి ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయడంతో, కర్ణాటక నూతన సారథిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 1980లలో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శివకుమార్, 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై అపజయం ఎరుగని నేతగా తన పట్టు నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారీ డీకే శివకుమార్ ముందుండి సమస్యలను పరిష్కరించేవారు. అందుకే ఆయనకు పార్టీలో ట్రబుల్ షూటర్ అనే పేరు స్థిరపడింది. ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కఠినమైన దశ కూడా ఎదురైంది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్ట్ చేయడంతో సుమారు 50 రోజులు తీహార్ జైలులో గడపాల్సి వచ్చింది. బీజేపీలో చేరండి, లేదంటే జైలుకు వెళ్లండి అని నాకు రెండు దారులు చూపారు. నేను జైలుకే వెళ్లానని శివకుమార్ ఆ రోజులను పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు.

ఆయన జైలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ స్వయంగా వెళ్లి పరామర్శించడం అప్పట్లో రాజకీయంగా సంచలనం సృష్టించింది. జైలు నుంచి బయటకు వచ్చాక మరింత బలపడిన శివకుమార్, కెపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో అహర్నిశలు శ్రమించారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా, బెంగళూరు నగర అభివృద్ధి శాఖ మంత్రిగా కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీల అమలులో కీలక పాత్ర పోషించారు.

గాలివానకు కూలిపోయిన నిర్మాణంలోని వంతెన

ఆరుగురు కార్మికులు మృతి, మరో ముగ్గురుశిథిలాలకిందే

లక్నో, మే 29: గాలి వానకు నిర్మాణంలో ఉన్న వంతెన భాగం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మరణించారు. మరో ముగ్గురు శిథిలాల కింద చిక్కుకున్నారు. అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని హమీర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మోరకందర్ నుంచి కందౌర్ గ్రామం వరకు బెత్వా నదిపై ఒక బ్రిడ్జి నిర్మిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో కొంత మంది కార్మికులు లిఫ్ట్ యంత్రం కింద నిల్చొని ఉన్నారు. అయితే గాలి వాన బీభత్సం వల్ల నిర్మాణంలో ఉన్న వంతెనకు చెందిన ఒక స్లాబ్ కూలిపోయింది. దీంతో ఆధార స్తంభాలు కూడా కూలిపోయాయి. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు, అధికారులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు.

రూ.34 కోట్లభరణం చెల్లించి ఉరిశిక్ష నుంచి బయటపడిన కేరళవాసి!

తిరువనంతపురం, మే 29: బతుకుదెరువు కోసం ఇరవై ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లిన కేరళకు చెందిన వ్యక్తి తన యజమానిఇంట్లోని బాలుడి మరణానికి కారణమయ్యాడంటూ అక్కడి న్యాయస్థానం ఆయనకు మరణశిక్ష విధించింది. కానీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఆయనకు సహాయం చేయడంతో సుమారు రూ.34 కోట్ల మొత్తాన్ని క్షమాధనంగా చెల్లించి, కేరళకు చేరుకున్నాడు. సొంత దేశానికి చేరుకున్న అతను తన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను చూడగానే భావోద్వేగానికి లోనయ్యాడు. కేరళలోని కోజీకోడ్‌కు చెందిన అబ్దుల్ రహీమ్ 2006లో సౌదీ అరేబియా వెళ్లాడు. అక్కడ ఒక దివ్యాంగ బాలుడికి కేర్ టేకర్‌గా చేరాడు. ప్రమాదవశాత్తూ ఆ బాలుడు మృతి చెందడంతో రహీమ్‌పై సౌదీ అధికారులు కేసు నమోదు చేశారు. రహీమ్‌కు క్షమాభిక్ష పెట్టడానికి బాలుడి కుటుంబం నిరాకరించింది. దీంతో 2018లో కోర్టు అతనికి మరణశిక్షను విధించింది. అబ్దుల్ రహీమ్ ఈ శిక్ష నుంచి తప్పించుకోవడానికి ఆ దేశ చట్టాల ప్రకారం భారీ మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది. రహీమ్‌ను ఉరిశిక్ష నుంచి కాపాడటానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఏకమయ్యారు. విరాళాల రూపంలో 15 మిలియన్ల సౌదీ రియాల్స్ సౌదీ కోర్టుకు చెల్లించారు.

ఈ మొత్తం మన కరెన్సీలో సుమారు రూ.34 కోట్లు. క్షమాధనం చెల్లించడంతో సౌదీ కోర్టు అతనిని విడుదల చేసింది.

సంక్షిప్తంగా..

బెజోస్ కంపెనీ న్యూగ్లెన్ రాకెట్ పరీక్ష విఫలం

ఫ్లోరిడా, మే 29: బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఆర్జిన్ కంపెనీ అంతరిక్ష ప్రయోగాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆ కంపెనీ చేపట్టిన న్యూగ్లెన్ రాకెట్ పరీక్ష విఫలమైంది. ఫ్లోరిడాలోని కేప్ కెనరవల్ లాంచ్ ప్యాడ్‌లో గ్లెన్ రాకెట్ పేలింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని ఆ కంపెనీ వెల్లడించింది. హాట్‌ఫైర్ పరీక్ష సమయంలో లోపాలు తలెత్తాయని ఆ కంపెనీ తన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నది. బ్లూ ఆర్జిన్ ప్రత్యర్థి స్పేస్ ఎక్స్ కంపెనీ ఆ ప్రమాదం పట్ల సంతాపం తెలిపింది. దురదృష్టకరమైన ఘటన అని వెల్లడిచింది. ప్రయోగ సమయంలో రాకెట్ కింద భాగం నుంచి పొగ వచ్చినట్లు ఓ విడియోలో కనిపించింది. సుమారు 98 మీటర్ల ఎత్తు ఉన్న ఆ రాకెట్ భారీ స్థాయిలో పేలడంతో ఫైర్‌బాల్ ఏర్పడింది. బెజోస్ ఈ ఘటనపై స్పందిస్తూ ఏం జరిగిందన్న దానిపై ఇప్పుడే ఏమీ అంచనా వేయలేమన్నారు.

సిఐఎ మాజీ అధికారి అరెస్ట్, 300 కిలోల బంగారం స్వాధీనం

వాషింగ్టన్, మే 29: అమెరికా గూఢచర్య సంస్థ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) ప్రపంచంలోనే పెద్ద పెద్ద దేశాధినేతలనే బోల్తా కొట్టించి నిఘా సమాచారం సేకరిస్తుంది. అలాంటి సంస్థనే దోచేశాడు దాని మాజీ అధికారి ఒకరు అతడి ఇంట బంగారం ఖజానా చూసి ఎఫ్‌బిఐ సిబ్బంది అవాక్కయ్యారు. సిఐఎ మాజీ అధికారి దేవిడ్ రష్ ఇంట ఒక్కోటీ కిలో బరువున్న 300 బంగారం బిస్కెట్లను అధికారులు గుర్తించారు. వీటితోపాటు 35 లగ్జరీ వాచ్‌లు కూడా బయటపడ్డాయి. వీటిల్లో అత్యంత ఖరీదైన రోలెక్స్ మోడళ్లు ఉన్నాయి.

ఇక, 2 మిలియన్ డాలర్ల నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో డేవిడ్‌ను అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. డేవిడ్ రష్ సిఐఎలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉద్యోగ అవసరాల పేరిట 2025-26 మధ్య ప్రభుత్వం నుంచి భారీ మొత్తంలో బంగారం, నగదు తీసుకున్నట్లు ఎఫ్‌బిఐ చెబుతోంది.

మంటల్లో చిక్కుకుని సిసిఐ తొలిచైర్మన్ మృతి

న్యూఢిల్లీ, మే 29: రాజధానిలోని హౌజ్ ఖాస్ ప్రాంతంలో ఉన్న ఒక నివాసంలో ఘోర ప్రమాదం జరిగింది. ఇంట్లోని ఎయిర్ కండిషనర్ (ఏసీ) ఇండోర్ యూనిట్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తొలి ఛైర్మన్, ప్రముఖ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనేంద్ర కుమార్ (80) తీవ్ర పొగ పీల్చడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన్ను రక్షించే క్రమంలో గాయపడిన కుమారుడు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఐదుగురు ఉండగా స్థానికులు, పోలీసులు కలిసి వారిని బయటకు తీసుకొచ్చారు. తీవ్ర అస్వస్థతకు గురైన ధనేంద్ర కుమార్‌ను ట్రామా సెంటర్‌కు తరలించినా ఫలితం లేదు.

మహిళలపై లైంగిక దాడుల్లో రష్యా, ఇజ్రాయెల్

న్యూయార్కు, మే 29: ప్రపంచదేశాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్రిక్తతలున్న దేశాల్లో మహిళలపై జరుగుతున్న దాడులపైనా సమితి ఆందోళన వ్యక్తంచేసింది. వివిధ దేశాల్లోని సంక్షోభ ప్రదేశాల్లో లైంగిక హింసపై ఐక్యరాజ్యసమితి వార్షిక నివేదికను విడుదల చేసింది. గత 15 ఏళ్లుగా ఐక్యరాజ్యసమితి ఈ నివేదికను విడుదల చేస్తోంది. ఈసారి ఈ జాబితాలో రష్యా, ఇజ్రాయెల్ బలగాల పేర్లను కూడా చేర్చడం వివాదాస్పదమయింది. నివేదికలో తొలిసారి రష్యా, ఇజ్రాయెల్ పేర్లను ఐరాస చేర్చింది. ఉక్రెయిన్ బందీలపై రష్యా సైనికులు లైంగిక హింసకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో రష్యా బలగాలను నివేదికలో ఐక్యరాజ్యసమితి చేర్చింది.

కాక్రోచ్ జనతాపార్టీ ఎక్స్ ఖాతా పునరుద్ధరణకు ఢిల్లీ హైకోర్టు నో

న్యూఢిల్లీ, మే 29: భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీ తాజా సంచలనాలకు కేంద్ర బిందువుగా మారిన సంగతి తెలిసిందే. పెద్ద సంఖ్యలో యువత, సెలబ్రిటీలు ఈ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారు. మరోవైపు, ఈ పార్టీ ఎక్స్ ఖాతాను ఇండియాలో నిలిపి వేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఎక్స్ ఖాతాను నిలిపివేయడంపై కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణం లేకుండానే తమ పార్టీ ఖాతాను ఎక్స్ నిలిపి వేసిందంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ పురుషైంద్ర కుమార్ కౌరవ్ ధర్మాసనం పిటిషన్ ను విచారించింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 30, మే 2026

విఎంఆర్‌డిఏ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన దాట్ల కీర్తి

విశాఖపట్నం -ప్రభాతవార్త

విఎంఆర్‌డిఏ అదనపు కమిషనర్‌గా దాట్ల కీర్తి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కీర్తిని విఎంఆర్‌డిఏ అదనపు కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె శుక్రవారం మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన తదుపరి బాధ్యతలు చేపట్టారు. కీర్తి గతంలో విఎంఆర్‌డిఏ కార్యదర్శిగా పని చేశారు. అదనపు కమిషనర్‌గా విధుల్లో చేరిన ఈమెకు పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

విఈఆర్ పరిధిలో ప్రాజక్టుల అమలుకు
ప్రణాళిక సిద్ధం చేయాలి

ఎంఆర్డిఏ తదితర అధికారులకు కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశం

విశాఖపట్నం, మే 29,ప్రభాతవార్త

విశాఖ ఎకనామిక్ రీజియన్(విఈఆర్)లోని 49 ప్రాజెక్టుల అమలుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ విఎంఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎకనమిక్ రీజియన్ పై సమీక్షించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విఎంఆర్డిఏ, టూరిజం, జీవీఎంసీ, రెవెన్యూ ,ఐటీ కన్సల్టెంట్స్ లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక రూపకల్పనలో నోడల్ ఏజెన్సీగా విఎంఆర్డిఏ అధికారులు జీవీఎంసీ టూరిజం, ఇతర అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విఈఆర్ ప్రణాళికలో భాగమైన విశాఖ బేసిటీ కోసం ప్రస్తుతం అమలవుతున్న ప్రణాళికను వేగవంతం చేయాలన్నారు. విఈఆర్‌కు అవసరమైన అనువైన భూములు ఎంపిక చేయాలన్నారు. అడ్వెంచర్ థీమ్ పార్క్, ఐటీ, డేటా సెంటర్లు, రహదారుల అనుసంధానం, మౌలిక వసతుల పురోగతి, లేఅవుట్లు ,రెసిడెన్షియల్ నీడ్స్, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ తదితర అంశాలపై చర్చించి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, ఆర్డీవో సంగీత్ మాధుర్, విఎమ్ఆర్డిఏ జీవీఎంసీ అధికారులు, టూరిజం, పరిశ్రమల శాఖల అధికారులు, కన్సల్టెన్సీలు పాల్గొన్నారు.

రైల్వే మ్యాప్‌లో..
భారీ మార్పులు..!

జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా కొత్త జోన్ కార్యకలాపాలు

దక్షిణ మధ్య రైల్వేకు కుదింపు

ప్రభాతవార్త-విశాఖపట్నం

దేశ రైల్వే వ్యవస్థలో తెలుగు రాష్ట్రాలకు కీలక ప్రాధాన్యం కల్పిస్తూ కేంద్ర రైల్వే శాఖ సంచలన నిర్ణయాలు తీసుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్త దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలకు జూన్ 1 నుంచి శ్రీకారం చుట్టనుండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధి భారీగా కుదించబడుతోంది. ఈ మేరకు రైల్వే శాఖ అధికారికంగా కీలక ప్రతిపాదనలను ఖరారు చేసింది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు కొత్తగా ఏర్పడుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోకి మారనున్నాయి. అలాగే వాల్తేరు డివిజన్ స్థానంలో విశాఖపట్నం డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కొత్త జోన్ పరిధిలో మొత్తం నాలుగు డివిజన్లు ఉండనున్నాయి. ఇకపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లకే పరిమితం కానుంది. జోన్ పరిధి 6,637 8వ పేజీలో

గాలివాన బీభత్సం..
రాత్రికిరాత్రే విద్యుత్ పునరుద్ధరణ

ఏపీఈపీడీసీఎల్‌కు రూ.2.15 కోట్ల నష్టం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

భారీ గాలులు, వర్షాల ధాటికి ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని పలు జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్నప్ప టికీ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది రాత్రంతా యుద్ధప్రాతిపదికన పనిచేసి ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. ఈ విషయాన్ని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి వెల్లడించారు. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో గురువారం 8వ పేజీలో

ఇది కారాగారం కాదు.. కర్మాగారం..

ఇక్కడున్నది ఖైదీలు కాదు- నైపుణ్యం కలిగిన కార్మికులు -ఖైదీల్లో ఊహించని మార్పుకు కేంద్ర బిందువుగా విశాఖ సెంట్రల్ జైలు.. వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయం : ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఖైదీల్లో ఊహించని మార్పులు తీసుకువస్తూ వారికి నచ్చిన వృత్తివిద్యల్లో శిక్షణ, నైపుణ్యాభివృద్ధి ఆపై ఉత్పాదక యూనిట్‌లను వారిచేతే నిర్వహింపజేస్తూ విశాఖ సెంట్రల్ జైల్ మినీ ఇండస్ట్రియల్ హబ్‌గా మిగిలిన జైళ్లకు ఆదర్శంగా నిలుస్తోందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ప్రశంసించారు. ఖైదీల పునరావాసం, మానసిక మార్పు, ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి దిశగా జైలు పరిపాలనలో చేపడుతున్న కార్యక్రమాలను శుక్రవారం స్వయంగా చూసి జైలు యాజమాన్యాన్ని అభినందించారు. విశాఖపట్నం సెంట్రల్ జైల్ సందర్శనకు విచ్చేసిన ఎంపీ శ్రీభరత్‌కి జైలు అదనపు సూపరింటెండెంట్ మహేష్ బాబు అతని సిబ్బంది జైలు నిర్వహణ, ఖైదీల్లో వస్తోన్న సత్ప్రవర్తన, పునరావాస కార్యక్రమాల ప్రభావాన్ని వివరిం చారు. జైలు పరిసరాలు, ఖైదీల కోసం నిర్వహిస్తున్న వృత్తి శిక్షణా కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ఎం.పి. శ్రీభరత్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఖైదీలను సమాజంలో తిరిగి గౌరవప్రదమైన జీవితానికి సిద్ధం చేయాలనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ప్రేరణాత్మకంగా ఉన్నాయని తెలిపారు. జైలులో స్టీల్ ఫర్నిచర్ తయారీ, టాయిలెట్ సోప్, డిటర్జెంట్ సోప్, వాషింగ్ పౌడర్, డిష్ వాష్ కేక్ తయారీ యూనిట్లతో పాటు ఫ్లై యాష్ ఇటుకల తయారీ కేంద్రాన్ని ఎంపీ పరిశీలించారు. ముఖ్యంగా ఫ్లై యాష్ బ్రిక్ యూనిట్ ద్వారా తయారవుతున్న ఇటుకలు నాణ్యత, బలంతో గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. అలాగే స్టీల్ ఫ్యాబ్రికేషన్, బుక్ బైండింగ్, నేత, రంగుల అద్దకం, టైలరింగ్, బేకరీ, వ్యవసాయం, డెయిరీ ఫార్మింగ్ వంటి విభిన్న రంగాల్లో ఖైదీలకు ఉపాధి నైపుణ్యాలు అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతోందని పేర్కొన్నారు. ఖైదీల విద్యాభివృద్ధికి ఏర్పాటు చేసిన సాధారణ గ్రంథాలయం, కంప్యూటర్లతో 8వ పేజీలో

పేద, మధ్యతరగతి వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలకు దూరమవుతోన్న పేద, మధ్యతరగతి వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందజేస్తోన్న సాయం ఒక వరంగా మారిందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. విశాఖపట్నం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ధరకాస్తు చేసుకున్న 9 మంది లబ్దిదారులకు మొత్తం రూ.3,78,816లను చెక్కుల రూపంలో అందజేశారు... ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రభుత్వం అండగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధిని ఒక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. పేద కుటుంబాలు వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా తమ కార్యాలయం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద సహాయం పొందిన లబ్ధిదారిలో గెంబలి సుధాకర్ రావు- రూ.87,808, పసి ఎర్రయ్యమ్మ- రూ.1,21,943, కొసాన సతీష్ కుమార్- రూ.24,884, పోట్నూరు సాయిలక్ష్మి- రూ.14,000, కుచ్చు సుమశ్రీ- రూ.24,000, పెంటకోట సుప్రజ- రూ.40,379, యలమెల్లి వెంకటరావు- రూ. 18,000, నిద్దాని రామణబాబు- రూ.28,701, దుగుమర్తి నూకరాజు- రూ.19,101 వున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాల్లో బాట్లింగ్ ప్లాంట్ వద్దు

6లో

సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఒక నెల - ఒక గ్రామం -నాలుగు పర్యటనలలో గంటా

6లో

గిరిజన ప్రాంతాలలో వైద్య మౌలిక వసతులు అభివృద్ధి, సేవలు బలోపేతం చేయడమే
ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

పాడేరు,మే29, ప్రభాతవార్త

జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందడమే లక్ష్యంగా జిల్లా అధికారులు, వైద్య బృందం పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశించారు. శుక్రవారం పాడేరు ప్రభుత్వ కళాశాల సమావేశ మందిరం నందు జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి సుదీర్ఘంగా ఆరోగ్య శాఖ ద్వారా రాష్ట్ర ప్రజలు అందిస్తున్న సేవలపై వివరించారు. గతంతో పోలిస్తే వైద్య సేవలు 8వ పేజీలో

మహానాడు తీర్మానాలపై ప్రచారం చేయండి..

క్యాడర్ మీటింగ్‌లో టిడిపి అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ డా.సియ్యారి దొన్ను దొర

అరకు రూరల్, మే 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో హైబ్రిడ్ విధానం లో కూడా మహానాడుకు భారీ ఎత్తున హాజరు కావడంతో తెలిసిందని ఆ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ డా.సియ్యారి దొన్ను దొర అన్నారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ కేడర్ మీటింగు అరకు దొన్ను దొర క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహానాడులో మహిళలకు 33 శాతం సీట్ల కేటాయించేలా రిజర్వేషన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం ఓ చారిత్రాత్మక అంశం అన్నారు. ఇది మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మహానాడులో చేసిన తీర్మానాలపై విస్తృతంగా ప్రచారం చేయడం అవసరం ఉందన్నారు. ప్రత్యక్షంగా మహానాడు నిర్వహించిన హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నుంచి భారీ ఎత్తున స్పందన రావడం విశేషం అన్నారు. లక్షల మంది మహానాడుకు హాజరై రికార్డ్ సృష్టించారన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజలలో విస్తృత స్థాయిలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తే రానున్న ఎన్నికల్లోను 2024లో వచ్చిన విజయం పునరావృతము తుందన్నారు. ఈ రాష్ట్రాన్ని 20 ఏళ్ల పాటు కూటమిపాలిస్తే సుస్థిర అభివృద్ధి, యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేదిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరకు వ్యాలీ మండల అధ్యక్షుడు లోకోయు మహాదేవ్, దుంబ్రిగుడ మండలం అధ్యక్షుడు కిల్లో ఆనందరావు, పట్టిలోయిని శంకర్ నాయుడు, ఏఎంసి చైర్పర్సన్ బోరి బొంగి లక్ష్మి, తడబారికి చిన్నగున్ను, సింహాచలం దేవస్థానం డైరెక్టర్ కొర్ర నీరజ లక్ష్మి కుమారి, పాంగి రాజు, కూన నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ కొర్ర శేఖర్, జన్ని మత్స్యరాజు, కొర్ర నాగరాజు, మాజీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, అర్జున్, మాజీ ఎంపిటిసి కిల్లో కుమార్, కొర్ర సుబ్బారావు, మాజీ ఎంపిటిసి వంతల వెంకటరావు, బూత్ ఇన్చార్జ్ కొర్ర భీమన్న, టిడిపి సీనియర్ నాయకుడు కిల్లో శ్యామ్, మజ్జి నారాయణ, పూజారి మాణిక్యం, బోయి దామోదర్, పాంగి భగత్, కొర్ర బాబురావు, కొర్ర బాలరాజు, పీసా అధ్యక్షుడు పాంగి రవి, గుండన్న, టిడిపి నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

జూన్ 4న ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ: తహశీల్దార్

గూడెంకొత్తవీధి,మే 29,ప్రభాతవార్త

మండలంలోనిలో జూన్ 4న ప్రారంభం కానున్న 'ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ' కార్యక్రమాల పై శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.రెవెన్యూ తహశీల్దార్ అన్నాజీ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశం లో వైఎస్ఆర్సీపీ,టీడీపీ, జనసేన, కాంగ్రెస్, బీజేపీ, పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వచ్చే నెల జూన్ 4 నుండి మండల వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియ ప్రభుత్వ అధికారికంగా ప్రారంభం కానుందని ప్రకటించారు. ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రాముఖ్యతను,ఇందులో భాగస్వాములందరి క్రియాశీల పాత్ర ఎంత అవసరమనే విషయాన్ని వారికి కూలంకషంగా వివరించడం జరిగింది. బీ.ఎల్.ఓ.లతో కలిసి ప్రతి ఇంటిని సందర్శించి, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, తప్పుల సవరణ మరియు చిరునామా మార్పులను క్షుణ్ణంగా పరిశీలించి సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు తమ తమ పరిధిలోని బూత్ స్థాయి ఏజెంట్లకు తగిన ఆదేశాలు మరియు దిశా నిర్దేశం చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను తహశీల్దార్ కోరారు.

ఎన్‌సిసిపై యువతకు అవగాహన

అరకురూరల్, మే 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి.టి, 13 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి సంయుక్త ఆధ్వర్యంలో అరకు లోయలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు ఎంతో స్ఫూర్తి దాయకంగా, విజయవంతంగా ముగిసింది. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్‌కు హాజరైన ఎన్‌సిసి కేడెట్లు, స్థానిక గిరిజన యువత ఈ కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి ద్వారా లభించే ప్రయోజనాలు, ఉన్నత విద్యా-ఉపాధి రంగాలలో లభించే వివిధ అవకాశాలపై విస్తృత అవగాహన కల్పించారు. అనంతరం కేడెట్లు, గిరిజన యువత తమ ఆలోచనలను, వ్యక్తిగత అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక సమ్మేళనం యువతలో ఐక్యతను, పరస్పర అవగాహనను మరింత పెంపొందించింది. ఏజెన్సీ ప్రాంత గిరిజన యువతకు భాషా పరమైన ఇబ్బందులు లేకుండా, భావ వ్యక్తీకరణ సాఫీగా సాగేందుకు వీలుగా అధికారికంగా ఒక అనువాదకుడిని కూడా నియమించారు. ఎంతో అర్థవంతంగా, ఉత్పాదకతతో సాగిన ఈ సదస్సు ఏజెన్సీ యువతలో సరికొత్త స్ఫూర్తిని నింపిందని జిల్లా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు కార్యక్రమంలో డిడిటి డబ్ల్యూ పరిమళ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు ఓ ఎస్ డి గురుకులం స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మూర్తి ఎన్ సీసీ ట్రైనింగ్ అధికారులు సమ్మర్ యూత్ క్యాంపు విద్యార్థులు ఎన్ సి సి క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలి

పిజిఆర్ఎస్ 96 అర్జీలు -జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ

పాడేరు,మే29,ప్రభాతవార్త:

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజి ఆర్ఎస్)కు 96 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, డిఆర్వో (ఎఫ్ఎ సి)ఎంవి ఎస్ లోకేశ్వరరావు, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పిజిఆర్ ఎస్ నోడల్ అధికారి బి. నీల కంఠరావులతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి, త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్లో వచ్చిన ఫిర్యా దులు క్షుణ్ణంగా పరిశీలించి ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్జిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీదారులకు తెలిపారు. జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పని సరిగా జిల్లా అధికారి ఆ శాఖ సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్‌లో అధికారి మాత్రమే ఉండాలి, ఒకవేళ రాలేని పరిస్థితుల్లో ముందుగానే పర్మిషన్ తీసుకోని కింద స్థాయి అధికారిని ఉంచాలని తెలిపారు. అర్జీల నమోదు కౌంటర్ దగ్గర శాఖా పరమైన అంశాలు తెలిసిన కింద స్థాయి శాఖ అధికారిని ఉండాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి బుధవారం ఒక మండలంలో నిర్వహించే జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం వల్ల జిల్లాకు వచ్చే సమస్యలు తగ్గాయని తెలిపారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలన్నారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లా స్థాయిలో ఎక్కువ మంది ప్రజా ఫిర్యాదు చేసేందుకు రారని, అలాగే ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు.జిల్లా అధికారులు మండల తాసిల్దార్, ఎంపీడీవో, మండలనికి సంబంధించిన అధికారుల ఆయా శాఖ లకు సంబంధించినవివరాలు తెలుసుకొని ఉండాలన్నారు. గ్రీవెన్స్‌లో ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు ఖచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రతాప్,స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా మలేరియా అధికారిని డాక్టర్ తులసి, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి (ఎఫ్ఏసి) పి.అనిల్ కుమార్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, పలు మండలల తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్ పోలరాజు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, మే 29, ప్రభాతవార్త

గ్రామాల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ప్రారంభించిన "ఒక నెల- ఒక గ్రామం- నాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన రెండో విడత "ఒక నెల- ఒక గ్రామం- నాలుగు పర్యటనలు"లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార యంత్రాంగమే ప్రజల దగ్గరకు వచ్చి సమస్యలకు పరిష్కారం చూపించడమనేది అరుదైన విషయమన్నారు. ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తున్నప్పటికీ దూరంగా ఉన్న కలెక్టరేట్ కు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. మరోవైపు ప్రజా ఫిర్యాదులను అత్యధికంగా ఆయా ప్రభుత్వ విభాగాలకు పంపి బాధ్యత తీరిపోయిందనే ఆలోచన సరి కాదని అభిప్రాయపడ్డారు. సమస్యలపై మరింత శ్రద్ధ కేంద్రీకరించ దానికి, శాశ్వత పరిష్కారానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారాలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ విద్యాధరి, డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్‌లు అర్జీలు స్వీకరించారు. ఎమ్మార్వో శ్రీనుబాబు, ఎంపీడీఓ జానకి, డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, లొడగల వెంకట్రావు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, గంర్రెడ్డి సోమినాయుడు, మహంతి శివాజీ, ఎర్రరాజు, సూరాల సత్య వరప్రసాద్ పాల్గొన్నారు.

వరప్రసాద్‌ను ఆశీర్వదించండి..

మహానాడులో తీర్మానం చేసిన మహిళలు, కార్యకర్తలు

మాధవధార, మే, 29, ప్రభాతవార్త

50 వార్డు టీడీపీ ప్రెసిడెంట్, స్టేట్ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్‌ను రాబోయే కార్పొరేషన్ ఎలక్షన్లలో కార్పొరేటర్గా గెలవాలని ఆశీర్వదిస్తున్నట్లు తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలు తెలిపారు. మురళీనగర్‌లో నిర్వహించిన మహానాడులో వారు మాట్లాడుతు 2021లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ కు గట్టి పోటీ ఇచ్చి తక్కువ ఓట్లు తో ఓడిపోయిన వరప్రసాద్ కు కూటమి సహకారం ఈసారి మనం గెలిపించుకోవాలి అన్నారు. పార్టీలో ఉండి వెన్నుపోటు రాజకీయ చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వరప్రసాద్ కు విన్నపవించారు. వాస్తవంగా వరప్రసాద్ 40 ఇయర్స్ నుంచి టీడీపీలో ఉండి పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా సేవలు అందిస్తున్నరు. అందరితో కలిసిపోవడం అతని నైజం. బి. టెక్,. చదువుకొని మంచి ఉద్యోగం అవకాశం వచ్చిన వదిలి, అతని జీవితం పూర్తిగా టీడీపీ తో ఉండడం చాలా గొప్ప విషయం అని టీడీపీ మహిళలు తెలిపారు.

సమిష్టి కృషితో హైబ్రిడ్ మహానాడు విజయవంతం

గాజువాక,మే 30,ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు గాజువాక నియోజకవర్గ పరిధిలోని 12 క్లస్టర్లలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు విజయవంతం అయ్యిందని, ఇందుకు అందరి సమిష్టి కృషే కారణమని నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశాశీలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని సూచించారని తెలిపారు. ఆయా వార్డుల్లోని క్లస్టర్ ఇంఛార్జిలు, వార్డు అధ్యక్షులు,ఇంచార్జిలు,కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి మహానాడుకు వన్నె తెచ్చారని అన్నారు. పసుపు పండుగ కార్యకర్తల కళ్ళల్లో ఆనందాన్ని నింపిందన్నారు. సీఎం ఇచ్చిన ఒక్క పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా హైబ్రిడ్ మహానాడు చరిత్ర సృష్టించిశీదన్నారు. సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు.. 'దగా డీఎస్సీ'

వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్

గాజువాక,మే 30,ప్రభాతవార్త

మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విశాఖ ఎల్ఐసీ జంక్షన్ వద్ద శుక్రవారం భారీ నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్‌లతో పాటు నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడలతీష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం డీఎస్సీని ఆదాయ వనరుగా మార్చుకుందని, మెరిట్ విద్యార్థులను పక్కనబెట్టి అక్రమ మార్గాల్లో ఉద్యోగాలు కేటాయించారని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా దుర్వినియోగంపై సీబీఐ విచారణ జరపాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ డీఎస్సీని రద్దు చేసి, పూర్తి పారదర్శకతతో మళ్లీ నిర్వహిం చాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గత వైఎస్సార్సీపీ హయాంలో సచివాలయ ఉద్యోగాలను కేవలం మెరిట్ ఆధారంగానే భర్తీ చేశామని, ప్రస్తుత ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు అలాగే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నివాస ప్రాంతాల్లో బాట్లింగ్ ప్లాంట్ వద్దు

బీపీసీఎల్ ప్రతిపాదనపై ప్రజాగ్రహ -ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన వైకాపా, జేపీసీ నేతలు -అనుమతులిస్తే ఉద్యమం తప్పదని హెచ్చరిక

గాజువాక,మే 29,ప్రభాతవార్త

జనవాసాల మధ్య ప్రమాదకరమైన బీపీసీఎల్ గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని స్థానిక ప్రజలు, జేఏసీ సభ్యులు, వైకాపా నేతలు డిమాండ్ చేశారు. గాజువాక జీవీఎంసీ 68వ వార్డు పరిధిలోని మింది, అక్కిరెడ్డిపాలెం, పంచవటి టౌన్‌షిప్ సమీపంలో పోర్ట్ అథారిటీ భూముల్లో ఈ ప్లాంట్‌ను ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో శనివారం జేఏసీ, వైకాపా నాయకులు స్థానికులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి, ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ.. వేలాది మంది ప్రజలు జీవిస్తున్న ప్రాంతానికి అత్యంత సమీపంలో ఇలాంటి ప్రమాదకర గ్యాస్ ప్లాంట్ నెలకొల్పడం ప్రజా భద్రతకు, పర్యావరణానికి తీవ్ర ముప్పని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాజీ కార్పొరేటర్ గుడివాడ అనూష, రాష్ట్రవైకాపా సంయుక్తకార్యదర్శి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో కలెక్టర్, పోర్ట్ చైర్మన్, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడంతో అప్పట్లో పీసీబీ ఈ ప్రతిపాదనను తిరస్కరించిందని గుర్తుచేశారు. అయినప్పటికీ బీపీసీఎల్ సంస్థ పునఃపరిశీలన కోసం పట్టుబట్టడం సరికాదన్నారు. ఇటీవల పీసీబీ నిర్వహించిన జూమ్ సమావేశంలోనూ గుడివాడ లతీష్, పగడ చిన్నారావు, రామోహన్ తదితరులు పాల్గొని ప్లాంట్ ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించారని తెలిపారు. ప్రజల ప్రాణాలు, భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులిస్తే సహించేది లేదని, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వైకాపా నాయకులు సంద్రాన నూకరాజు, అంజి, నరసింహ మూర్తి, పగడ చిన్నారావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జేఏసీ సభ్యులు, పాల్గొన్నారు.

1వ తరగతి నుండి 10 ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాలు

విశాఖపట్నం మే 29 ప్రభాతవార్త

విద్యాలయ హైస్కూల్ - జూనియర్ కాలెజి నేత్ర విద్యాలయ-ఉచిత ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నారు. 2026-27 విద్యాసంవత్సరానికి 1వ తరగతి నుండి 10 ఇంటర్మీడియట్ 1వ సంవత్సరం 2వ సంవత్సరం (సిఇసి, హెచ్ఇసి) వరకు ప్రవేశాలు ప్రారంభించబడినవి. శ్రీమన్నారాయణ విద్యాలయ హైస్కూల్ - జూనియర్ కాలెజి నేత్ర విద్యాలయ - వారిజా మంగమారిపేట, సంస్థలో క్యాంపస్, విశాఖపట్నంలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. కనీసం 40% దృష్టి లోపం ఉన్నట్లు చూపించే సదరం సర్టిఫికేట్ (దృష్టి లోపం ఉన్న విద్యార్థులకే ప్రవేశం), గత తరగతి మార్కుల జాబితా, ఫలితాలు, ట్రాన్సపర్ సర్టిఫికేట్ (టిసి) గుర్తింపు పత్రాలు (ఆధార్ కార్డు, జనన తేదీ సర్టిఫికేట్ మొదలైనవి తీసుకుని రావాలని కోరారు. విశాఖపట్నంలోని ఈ సంస్థ మొదటగా 2001లో విజయనగరంలో ప్రారంభించబడింది. తరువాత 2013లో వారితో మంగమారిపేట క్యాంపసకు మారి, ప్రస్తుతం అభివృద్ధి చెందుతోంది. ఇది 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు ఉచిత హాస్టల్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది. ప్రతి సంవత్సరం ఎస్ఎస్‌సి పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధిస్తోంది. 2025 - 26 సంవత్సరంలో, ఇంటర్మీడియట్ (జూనియర్ కాలేజ్)ను సిఇసి, హెచ్ ఇ సి గ్రూపులతో ప్రారంభించి మొదటి సంవత్సరంలోనే జూనియర్ కాలేజ్ విశేషమైన ఫలితాలను సాధించింది. టాపర్ ఏ. కాలి చరణ్ 97.2% మార్కులు సాధించగా, 27 మంది విద్యార్థుల్లో 16 మంది 90% పైగా మార్కులు సాధించారు. మొత్తం పాస్ శాతం 100%గా నమోదైంది. చదువులోనే కాకుండా మా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. ఇటీవల మా విద్యార్థులు రోబోటిక్స్ పోటీలలో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అలాగే దృష్టి లోపం ఉన్న మహిళల క్రికెట్ జట్టులో మా విద్యార్థిని అంతర్జాతీయంగా భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించడం మా సంస్థకు గర్వకారణం. గోల్బాల్, ఫుట్బాల్,స్విమ్మింగ్ లో కూడా మా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచారు. నేత్ర కమిటీ అధ్యక్షులు పి ఎస్ ఎన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాల కోసం ఈ నెంబర్లో 964003 6681,9989 695888 సంప్రదించాలని కోరారు.

తాగునీటి కనెక్షన్లు పునరుద్ధరించాలి..

అక్కిరెడ్డిపాలెంలో అధికారుల తీరుపై వైకాపా ధ్వజం

గాజువాక,మే 29,ప్రభాతవార్త

గాజువాక 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం రైల్వే ట్రాక్ సమీపంలోని పేద కుటుంబాలకు తొలగించిన తాగునీటి కనెక్షన్లను వెంటనే పునరుద్ధరించాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ డిమాండ్ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా అధికారులు నీటి కనెక్షన్లను తొలగించడాన్ని నిరసిస్తూ శనివారం వారు స్థానికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్కడ సుమారు 150 కుటుంబాలు గత 40 ఏళ్లుగా నివాసం ఉంటున్నాయన్నారు. గతంలో అప్పటి కార్పొరేటర్ గుడివాడ అమర్‌నాథ్, ఆ తర్వాత ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ గుడివాడ అనూషల హయాంలో ఇక్కడి ప్రజలకు ఇండెమ్నిటీ బాండ్ల ద్వారా మొత్తం 70 నీటి కనెక్షన్లు మంజూరు చేయించామని గుర్తుచేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఇక్కడ ఎలాంటి ప్రభుత్వ అభివృద్ధి ప్రాజెక్టులు అమలులో లేకపోయినా.. కక్షసాధింపుగా అధికారులు కనెక్షన్లను తొలగించడం దుర్మార్గమన్నారు. కనీస ప్రాథమిక హక్కు అయిన తాగునీటిని నిలిపివేయడం అన్యాయమని, తక్షణమే కనెక్షన్లు పునరుద్ధరించకుంటే వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు ఎం. పరదేశి, ఎస్. నూకరాజు, జె. నాగేంద్ర, జి. వెంకటరమణ రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గాజువాకలో బీజేపీ జిల్లా ప్రశిక్షణ తరగతులు

గాజువాక,మే 29,ప్రభాతవార్త

కూర్మన్నపాలెం దామా కన్వెన్షన్‌లో నేడు, రేపు విశాఖ జిల్లా 'పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026' నిర్వహించను న్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యశాలలో 250 మంది మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటున్నారు. ఈ శిక్షణా తరగతులకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్, రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, మంత్రి సత్యకుమార్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఏర్పాట్లను నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, సీనియర్ నాయకుడు దామా సుబ్బారావు పర్యవేక్షించారు. ఇందులో దానేష్, తదితర నేతలు పాల్గొన్నారు.

బీజేపీలో భారీచేరికలు

గాజువాక,మే 29,ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్ట్ రాపేటి సునీల్ కుమార్ తన కుటుంబ సభ్యులు, సహచరులతో కలిసి బీజేపీలో చేరారు. జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గాజువాక నాయకుడు కరణంరెడ్డి నరసింగరావు ఆహ్వానం మేరకు తాను పార్టీలో చేరానని, ప్రధాని మోదీ సుపరిపాలనకు ఆకర్షితుడినై పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సునీల్ కుమార్ పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో ఉదయలక్ష్మి, కీర్తన్ చంద్ర, జర్నలిస్ట్ అనిల్ కుమార్, సామాజిక కార్యకర్తలు శ్రీకాంత్, దివ్యవాణి, నంబారి సాయి ఉన్నారు. కష్టపడి పనిచేసే వారికి బీజేపీలో తగిన గుర్తింపు ఉంటుందని కేవీఎస్ఆర్ ఈ సందర్భంగా అన్నారు.

రేవిడి యానాద్రి చెరువు ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన పోలీసునాయుడు

పద్మనాభం,మే 29, ప్రభాతవార్త

మండలంలో రేవిడి గ్రామంలో ఉన్న యానాద్రి చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం ఇదే గ్రామానికి చెందిన తూగురోతు బంగారు నాయుడు (పోలీసు నాయుడు) మజ్జిగ ప్యాకెట్లును పంపిణీ చేసారు. ఎండలు మెండుగా ఉండడంతో వేసవి దాహార్తిని తీర్చడానికి తాను సుమారు నాలుగు వందల మంది ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లును అంద జేస్తున్నట్లు ఆయన చెప్పారు. గత నాలుగు క్రితం నుండి ఇవ్వడమే కాకుండా ఉపాధి పనులు పూర్తియినంత వరకు కూలీలకు మజ్జిగను అందజేస్తారని ఆయన అన్నారు. అయితే వేసవిలో అలమటించిపోతున్న కూలీలకు చల్లని మజ్జిగ అందజేయడం పట్ల కూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు చందకిషోర్, కనకల తాతారావు పాల్గొన్నారు.

గెద్దపేట గ్రామంలో ఈదురు గాలులకు ధ్వంసమైన బొబ్బాయి తోట

పద్మనాభం, మే 29, ప్రభాతవార్త

ఇటీవల రెండు రోజుల క్రితం వీచిన ఈదురు గాలులకు మండలంలో గెద్దపేట గ్రామంలో గెద్ద పైడి నాయుడుకి చెందిన బొప్పాయి తోట పూర్తిగా ధ్వంసమైంది. దీంతో రైతు లబోదిబోమంటున్నాడు. సంవత్సరం ఆరు మాసాల క్రితం సుమారు అర ఎకరంలో బొప్పాయి పంటను వేసాడు.ఈ పంట ప్రస్తుతం పూర్తిగా కాపుకొచ్చింది. మరో రెండు వారాలలో చేతికొచ్చిన సమయానికి గాలివల్ల ధ్వంసమైంది. దీంతో ఈపంటకి పెట్టిన పెట్టుబడులు నష్టపోయాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాయలు ఎందుకు పనికిరాక పోవడంతో రైతు కంటనీరు పెట్టాడు.అలాగే గ్రామంలో మిగిలిన రైతుల బొప్పాయి, అరటి పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అధికారులు పాలకులు స్పందించి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

మతి స్థిమితం లేనివారిని మానసిక వైద్యశాలకు తరలింపు

ఆనందపురం, మే 29, ప్రభాతవార్త

ఆనందపురం మండలం పరిధిలో 16వ జాతీయ రహదారిపై మానసిక ఆరోగ్య పరిస్థితి బాగోలేక మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న వారిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆనందపురం పోలీసులు గుర్తించి విశాఖ నగరంలోని మానసిక వైద్యశాలకు శుక్రవారం తరలించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి మురళి మాట్లాడుతూ.. సొసైటీ జిల్లా అధ్యక్షుడు బాల సతీష్ ఆదేశాల మేరకు జాతీయ రహదారిలో మతిస్థిమితం లేకున్నా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించడం జరిగిందన్నారు. వీరిని మొదట మానసిక హాస్పిటల్ కు తరలించి, అక్కడ నుంచి విశాఖపట్నం పెద్దవాల్తేరులోని రెడ్ క్రాస్ సొసైటీ హోం లెస్ షెల్టర్ కు తరలిస్తామన్నారు. అందులో ఒక మహిళ, ముగ్గురు పురుషులు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం సిఐ చింతా వాసునాయుడు, ఎస్ఐ హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకగా ముగిసిన కోటి శ్రీ విష్ణు సహస్రనామ పారాయిణం

అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం

విశాఖపట్నం, మే 29,ప్రభాతవార్త

వన్ టౌన్ రాజప్ప నాయుడు వీధిలో ఉన్న శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా మందిర సన్నిధానంలో నిర్వహించిన శ్రీ సుదర్శన హోమ సహిత కోటి శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం లోక కళ్యాణార్థం నిర్వహించిన శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణంతో ఘనంగా ముగిసింది. వేడుకలో భాగంగా మంగళధ్వని వేదమంత్రములతో గణపతిపూజ, లక్ష్మమల్లెల పూజ, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి అనంతరం శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణాన్ని రఘు ఆచార్యులు, గోపాలా ఆచార్యులు కనుల పండువగా కళ్యాణ లోగల మధుర ఘట్టాలను విశ్లేషిస్తూ లోక కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం చతుర్వేద పారాయణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము అందజేశారు. భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మికంగా నిర్వహించిన కోటి శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం ముగింపు ఉత్సవంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి జగన్ మోహనరావు, కార్యదర్శి ఎం.వనజాదేవి, సంయుక్త కార్యదర్శి పి నూకరాజు, కోశాధికారి జివిఆర్ ప్రసాద్ జి లక్ష్మీనరసింహ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఎండలు తీవ్రతకి చెరువులలో మృతి చెందుతున్న చేపలు

పద్మనాభం, మే 29, ప్రభాతవార్త



గత వారం రోజుల నుండి కాస్తున్న తీవ్రమైన ఎండలకు మండలంలో గెద్దపేట గ్రామంలో ఉన్న కృష్ణంరాజు చెరువులో పద్మనాభంకి చెందిన జాలర్లు పెంచుతున్న చేపలు మృతి చెందాయి. దీంతో జాలర్లు ఆంధోళన చెందుతున్నారు. ఈ చెరువులో సుమారు సంవత్సరం క్రితం నుండి చేపలను పెంచుతున్నారు. అయితే తీవ్రమైన ఎండలకు చెరువులలో ఉన్న నీరు వేడెక్కడంతో సుమారు టన్ను చేపలు మృతిచెందాయని జాలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో వేలాది రూపాయలు నష్టం వచ్చిందని వారు తెలిపారు. మత్స్యశాఖ అధికారులు స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టులతో గిరిజన ఉనికికే ప్రమాదం

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఉత్తర్వులను రద్దు చేయాలి

పాడేరు, మే 28,ప్రభాతవార్త

హుకుంపేట మండలం మజ్జివలస గ్రామంలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మిత ప్రాంతాల్లో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా బృందం విస్తృతంగా పర్యటించింది. సంఘం జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో ప్రాజెక్ట్ వల్ల స్థానిక గిరిజన గ్రామాలకు కలిగే నష్టాలను, వారి ఆవేదనను గ్రామస్తుల ద్వారా స్వయంగా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పర్యావరణానికి, గిరిజన మనుగడకు తీవ్ర ముప్పు తెచ్చే ఇలాంటి భారీ ప్రాజెక్టులను ఏజెన్సీ ప్రాంతాల్లో అనుమతించడం రాజ్యాంగ విరుద్ధమని మండి పడ్డారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో గ్రామసభల అనుమతి లేకుండా, స్థానిక గిరిజనుల హక్కులను కాల రాస్తూ ప్రాజెక్టులు చేపట్టడం సరైన పద్ధతి కాదన్నారు. గిరిజన ప్రాంతాల స్వయంప్రతిపత్తిని, హక్కులను బల హీనపరిచే విధంగా ఉన్న జీవో నెం.02, జీవో నెం.13, జీవో నెం.51లను ప్రభుత్వం తక్షణమే స్పందించి రద్దు చేయాలి స్థానిక ఆదివాసీలను నిరాశ్రయుల ను చేసే ఏజెన్సీ పరిధిలోని అన్ని రకాల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను శాశ్వతంగా విరమించుకోవాలి. గిరిజన ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ చట్టాలను గౌరవిస్తూ, బాధితులకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో స్థానిక గిరిజన పెద్దలు, మజ్జి సురేష్ కుమార్, పూర్ణచంద్ర, యువకులు, సంఘ ప్రతినిధులు వి.కొండలరావు, కె.ఈశ్వరరావు, గురుదొర, సిహెచ్.యువరాజు కె.రామ్మూర్తి నాయుడు, ఎల్.వి.దొర, టి.రామస్వామి జే.తెల్లబాబు ఏం.మోహన్, వందే మాత రం శ్రీను, జి.రాజబాబు రాజబాబు, రమణ, డి.భూచేశ్వరావు, డి.దేవుళ్ళు, ఎన్.అప్పన్న ఎస్.కోట, చ.మధుబాబు, కె.మల్లేశ్వరరావు పి.తిరుపతిరావు, టి.చక్రధర్ పీ.ఆనందు, పీ.నందూ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గిరిజన వికాసమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర వైద్య విద్యా, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

పాడేరు,మే29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నిర్వహించిన 'పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026-శిక్షణ తరగతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్యా, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై బీజేపీ పార్టీ కార్యకర్తలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. గిరిజన వికాసమే ధ్యేయంగా మన కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ ఆయన పేర్కొన్నారు. నాయకత్వ పటిమ: కార్యకర్తలను రేపటి తరం నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం. సరికొత్త టెక్నాలజీ (ఎఐ)పై అవగాహనతో నిరంతరం ప్రజల్లో ఉండాలనీ కేడార్ కు మంత్రి.సూచించారు. గిరిజన వికాస బడ్జెట్: నాడు కాంగ్రెస్ హయాంలో గిరిజన సంక్షేమ బడ్జెట్ రూ.4,497 కోట్లు ఉంటే, నేడు మోదీ దానిని రూ.15,000 కోట్లకు పెంచారన్నారు. ఏకలవ్య స్కూల్స్: దేశవ్యాప్తంగా 750 పాఠశాలలు. ఒక్కో స్కూల్ వసతుల కోసం నిధులను రూ.12 కోట్ల నుండి రూ.32- రూ.42 కోట్లకు పెంచి కేంద్రం ఖర్చు చేస్తోందన్నారు. పీఎం జన్మన్ అత్యంత వెనుకబడిన గిరిజన తెగల (పీవిటిజిల) తండాలకు రోడ్లు, తాగునీరు, వైద్య సదుపాయాల కల్పన చర్యలు తీసుకున్నామన్నారు. పీఎం సూర్య ఘర్: ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత సోలార్ కరెంట్. కేంద్ర, రాష్ట్రాల నుండి భారీ సబ్సిడీతో 25 ఏళ్ల పాటు ఉచిత విద్యుత్, రూ.3 లక్షల పొదుపు.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రతి గిరిజన లబ్ధిదారునికి చేరవేస్తూ, ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య పటిష్టమైన వారధిగా బిజెపి కార్యకర్తలు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలనీ మంత్రి పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమం లో బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంతకుమారి, జాతీయ కౌన్సిల్ సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, కార్యక్రమం ఇంచార్జి పెనుమాక రవికుమార్, జిల్లా ఇంచార్జి పుట్ట గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు నందోలి ఉమా మహేష్, డొంబు నాయుడు, పోలవరం జిల్లా అధ్యక్షులు బుల్లి కొండలు దొర బీజేపీ నాయకులు పాంగి మత్స్య కొండ బాబు, గోపాల పాత్రుడు, మౌనిక, కేజియా రాణి, సత్యవతి పాల్గొన్నారు.

ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

మంత్రికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ వినతి

పాడేరు,మే29,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, కార్యవర్గ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మంత్రికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రంలో ప్రభుత్వ హోమి యోపతి ఆసుపత్రి పునరుద్ధరణ, పాడేరులో గతంలో ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి ద్వారా ప్రజల కు నాణ్యమైన వైద్య సేవలు అందేవి. గిరిజనులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సేవలను ఉప యోగించుకుని దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం పొందేవారు. అయితే, గత 25 ఏళ్లుగా ఈ ఆసుపత్రి సేవలు నిలిచిపోవడంతో స్థానికులు హోమియో వైద్యానికి దూరమయ్యారు. ప్రస్తుత జీవన విధానం, ఒత్తిడి, కల్తీ ఆహార లవల్ల పెరుగుతున్న షుగర్, బీపీ, నరాల బలహీనత, జీర్ణకోశ సమస్యలకు హోమియోపతిలో మంచి ఫలితాలు ఉన్నందున.. తక్షణమే పాడేరులో హోమియో ఆసుపత్రిని పునరుద్ధరించి, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. జోన్ మార్పు: ప్రభుత్వ గెజిట్ ప్రకారం ప్రస్తుతం జోన్-2 లో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాను, పూర్వపు జోన్-1 లోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 3 కి సమానతర చట్టం: గిరిజన ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 100 శాతం అవకాశాలు కల్పించే జీవో నెంబర్ 3 నకు సమానతరంగా ఒక బలమైన చట్టాన్ని తీసుకువచ్చి, ఆదివాసీల హక్కులను కాపాడాలని కోరారు. ఉద్యోగోన్నతులు అల్లూరి జిల్లా పరిధిలోని పి.హెచ్.సి (పిహెచ్ సి) లలో ఖాళీగా ఉన్న 14 ఎం.పి.హెచ్.ఎస్-ఎంపీహెచ్ఎస్ (స్త్రీ) పోస్టులను, ప్రభుత్వ జీవో నెంబర్ 68 (తేదీ: 16.04.1988) ప్రకారం అర్హులైన ఎం.పి.హెచ్.ఎ- (స్త్రీ) లకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయాలని కోరారు.

మంత్రి సానుకూల స్పందన

ఈ సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సానుకూలంగా స్పందించారు. వీటిని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ ఎల్ రవీంద్రబాబు పాత్రుడు, జిల్లా కో-చైర్మన్ కుడుముల కాంతారావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుల్లేలి సింహాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు మటం సూర్య నారాయణ, పలువురు ఉద్యోగ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఉచిత భోజన సౌకర్యాన్ని పరిశీలించిన

ప్రభుత్వ ప్రధాన సలహాదారు గుల్జర్ నటరాజన్

పాడేరు,మే29,ప్రభాతవార్త:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్)కు వచ్చే లబ్ధిదారులు, అర్జీదారులకు ఈ లాంటి ఉచిత భోజన సౌకర్యాన్ని సద్వినియోగపరుచుకోవాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు(చీఫ్ పాలసీ) అధికారి గుల్జర్ నటరాజన్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీదారుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత భోజన సౌకర్యాన్ని ఆయన శుక్రవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భోజన శాలను సందర్శించి, అక్కడ లబ్ధిదారులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడున్న అర్జీదారులతో మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని నిరంతరం అందించాలని ఆదేశించారు. "ప్రభుత్వ సేవల కోసం వచ్చే సామాన్య ప్రజల సంక్షేమమే ప్రాధాన్యతగా భావించి, భోజన సదుపాయంలో ఎక్కడా రాజీ పడకూడదని గుల్జర్ నటరాజన్, చీఫ్ పాలసీ అధికారి తెలిపారు. వారితో పాటు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఐటిడిఏ పరిపాలన అధికారి హేమలత, సర్వ శిక్ష అభియాన్ అధికారి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహణ అధికారులు, ఇతర సిబ్బంది లబ్ధిదారులు ఈ ఉచిత భోజన సౌకర్యాన్ని పట్ల భోజనం చేసిన అర్జీదారులు హర్షం వ్యక్తం చేశారు.

కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్త రమేష్‌కు పరామర్శ..

ప్రమాదంలో గాయపడిన కార్యకర్త ఆరోగ్యంపై ఆరా ..అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్

గూడెం కొత్తవీధి, మే 29,ప్రభాతవార్త

గతవారం జీకే వీధి మండలం దారకొండ ఘాట్ రోడ్డులో జరిగిన బొలెరో వాహన ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న జనసేన పార్టీ కార్యకర్త తాబి రమేష్‌ను జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్ పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకుని, కోలుకునే వరకు పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రమేష్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు గడుతూరి పరమేశ్వర రావు, జీకే వీధి హెడ్‌క్వార్టర్స్ పెసా సెక్రెటరీ ముక్కులి గిరిప్రసాద్ పాల్గొన్నారు.

పునర్నియాకమైన 730 మల్టీపర్పస్ కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లకు జీతాలు

విడుదలకై మంత్రికి వినతి

పాడేరు,మే29,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా సబ్ యూనిట్‌లలో జి.ఓ. 96 ద్వారా ఫిబ్రవరి నెలలో పునర్నియాకమైన 730 మల్టీపర్పస్ కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లకు 4 నెలల జీతాలు చెల్లించడానికి ఆదేశాలు జారీ చేయాలని ఎ.పి. కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కన్వీనర్లు ఆర్.కృష్ణ, బి.ఎలీషా రావు కోరారు. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ ను పాడేరు శ్రీ బిర్సాముండా కార్యాలయంలో వారు కలిసారు.23 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమను హై కోర్టు తీర్పుతో తొలగించగా, సుప్రీమ్ కోర్టులో తమకు అనుకూలంగా అఫిడవిట్ వేయించి పునర్నియామకం కావడానికి మంత్రి సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. అనంతరం జి.ఓ.14 ప్రకారం 100% సాలరీకు అర్హులమని, 4 నెలలుగా జీతాలులేక ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకొని వచ్చారు. మంత్రి స్పందిస్తూ జీతాలు ఆలస్యం కావడానికి కారణాలు కనుక్కొని త్వరలో విడుదల చేయిస్తానని అభయం ఇచ్చారు. అల్లూరి జిల్లాలో మైదాన ప్రాంత హెల్త్ అసిస్టెంట్స్ 19 మంది 23 ఏళ్లుగా పనిచేస్తున్నారని వారిని స్వంత జిల్లాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రతినిధులు శంకర్ రావు, పి. శ్రీనివాసరావు, ఎస్. అప్పలనాయుడు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా 11 మండలాలను జోన్-1లోనే యధాతథంగా కొనసాగించాలి

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం వినతి

పాడేరు,మే29,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఏజెన్సీ (గిరిజన) ప్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న తీవ్రమైన జోనల్ వ్యవస్థ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ పాడేరులో మంత్రికి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి మాట్లాడుతూ నూతన జోనల్ గెజిట్ ప్రతిపాదనల వల్ల గిరిజన ప్రాంత అభ్యర్థులకు, ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలోని 11 గిరిజన మండలాలను ఎటువంటి మార్పులు లేకుండా జోన్-1లోనే యధాతథంగా కొనసాగించాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానికత దెబ్బతిన కుండా చూడాలన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి చొరవ తీసుకుని, గిరిజన ప్రాంత ప్రత్యేక పరిస్థితులను మరియు 5వ షెడ్యూల్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని జోనల్ వ్యవస్థపై గిరిజన ఉద్యోగులకు అనుకూలంగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆదివాసుల సాంప్రదాయాల హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని ఖండించండి

ఆదివాసీలకు మతం ప్రాతిపదిన రిజర్వేషన్ వ్యతిరేకించండి..

ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ వైస్ చైర్మన్ మాజీ ఎంపీ మీడియం బాబూరావు

అరకులోయ, మే 29, ప్రభాతవార్త

ఆదివాసీల హక్కులు, సాంప్రదాయాలపై బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని ఖండించాలని ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ వైస్ చైర్మన్, మాజీ ఎంపీ మీడియం బాబురావు పిలుపునిచ్చారు. శుక్రవారం అరకలోయలో నిర్వహించిన ఈ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన తెగలు అనాది కాలం నుంచి నివసిస్తున్నాయన్నారు. ఈ తెగలు తమ స్వంత ఆలోచనలు, సాంప్రదాయాలు, మత విశ్వాసాలతో ముఖ్యంగా ప్రకృతి ఆరాధకులుగా జీవిస్తున్నారని, 1961 సెన్సస్ తర్వాత వచ్చిన అన్ని జనాభా గణనలలోనూ వీరిని హిందువులుగా బలవంతంగా నమోదు చేయడం పూర్తిగా సరికాదని, అందువలన రాబోయే 2027 సెన్సెస్‌లో ఆదివాసులందరినీ ఎస్టీ కాలమ్‌లోనే నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. హిందూ లేదా ఇతరుల కాలమ్‌లో వారిని చేర్చడాన్ని తీవ్రంగావ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల చేసిన వాక్యాలు ఆదివాసులు చర్చికి లేదా మసీదుకు వెళ్తే ఎస్టీ హోదా కోల్పోతారు అనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఎస్టీ రిజర్వేషన్ మతం ఆధారంగా ఇవ్వబడలేదన్నారు. ఇది తెగ మరియు 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ ప్రాంతాల ఆధారంగా రాజ్యాంగం ఇచ్చిన హక్కుని. రాజ్యాంగం ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ ఉందని చెప్పారు. ఆదివాసీ తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. అరకు ఎన్నికల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఇచ్చిన జీవో నెం-3 పునరుద్ధరణ హామీని రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. రాష్ట్రపతి, గవర్నర్‌కు ఉన్న విచక్షణాధికారం ఉపయోగించి ఆర్డినెన్స్ ద్వారా ఈ జీవోను పునరుద్ధరించాలని కోరారు. చంద్రబాబు నాయుడు చిత్తశుద్దీని సంకించవలసి వచ్చిందని, మహానాడులో కనీసం ఆదివాసీ సమస్యలపై ప్రకటన లేదని అన్నారు. జీవోలు 13, 51, 2ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు పి. అప్పలనర్స, జాతీయ కార్యవర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, ఆదివాసీ గిరిజన సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఆదివాసీ గిరిజన సంఘం,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బుజ్జిబాబు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిధుల వాటా మార్పుతో గిరిజనులకు అన్యాయం

రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు

పాడేరు,మే29,ప్రభాతవార్త:

పాడేరు మండలం కిండంగి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కూలీలతో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు, బొర్రా నాగరాజు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, గతంలో ఉపాధి హామీ పథకం నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం, కేంద్ర ప్రభుత్వం 90 శాతం భరించేదని తెలిపారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం భరించే దశకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక గిరిజన ప్రాంతంలో పాత పద్ధతిలోనే పనులు చేపడితే గిరిజనులకు న్యాయం జరుగుతుందని, పనులు కూడా ఎక్కువగా జరిగే పరిస్థితి కలుగుతుందని నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. నిధుల వాటా పెరగడంతో గిరిజన ప్రాంతాల్లో పనులు మందగిస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తూ, పాత విధానం కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్షలో ఉపాధి హామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి జిల్లా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సమ్మర్ కిట్లు ఎస్పీ పంపిణీ

పాడేరు, మే29,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ కార్యాలయం, పాడేరు వద్ద వేసవి కాలంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్రత్యేక సమ్మర్ కిట్లను జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఓఅర్ఎస్ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ హ్యాట్లు, కూలింగ్ గాగుల్స్, హ్యాండ్ గ్లవ్స్, ఎస్పీ అందజేశారు. తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో విధులు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ఎస్పీ అమిత్ బర్దర్ అవగాహన కల్పించారు. విధుల సమయంలో తరచుగా నీరు తాగడం, ఎండలో ఎక్కువసేపు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.అప్పల నాయుడు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ జి. సంజీవరావు,పాడేరు ఇన్‌స్పెక్టర్ దీనబంధు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా అమిత్ బర్దార్ పేర్కొన్నారు.

రైతులకు శుభవార్త...11 గ్రామాల్లో రీ-సర్వే పట్టాల పంపిణీకి సర్వం సిద్ధం



గూడెం కొత్తవీధి మే 29, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక ఆదేశాల మేరకు, గత రెండు సంవత్సరాల క్రితం రీ-సర్వే పూర్తి చేసుకున్న 11 గ్రామాల్లో భూ యజమానులకు శాశ్వత భూ హక్కు పత్రాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది.ఈ ఏడాది జూన్ 2వ తేదీ (02.06.2026) నుండి జూన్ 9వ తేదీ (09.06.2026) వరకు వారం రోజుల పాటు ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. అర్హులైన రైతులందరికీ అధికారిక ప్రభుత్వ "రాజముద్ర"తో కూడిన సరికొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు.ఈ నిర్ణయంతో సదరు 11 గ్రామాల రైతులకు తమ భూములపై పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు లభించనున్నాయి. మొత్తం 1169 ఖాతాలకు చెందిన రైతులకు ఈ పుస్తకాలను అందజేయనున్నారు.సాగులు, బూసులు గ్రామాలకు జూన్ 2న, నీలవరం, సురవరం గ్రామాలకు జూన్ 3న, అసరాడ, చినజడుమూరు గ్రామాలకు జూన్ 4న పంపిణీ చేపట్టనున్నారు. అలాగే చిలకవీధి గ్రామానికి జూన్ 5న, కొరపల్లి, గుడివాడ గ్రామాలకు జూన్ 6న, సిగనపల్లి గ్రామానికి జూన్ 8న, దారకొండ గ్రామానికి జూన్ 9న పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నిర్ణీత తేదీల్లో రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది సమక్షంలో లబ్ధిదారులకు ఈ పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నారు.

ప్రమాదం జరగకముందే విద్యుత్తు తీగలు మార్చండి

గ్రీవెన్స్‌లో విద్యుత్తు అధికారులను ఆదేశించిన డా.సియ్యారి దొన్ను దొర

అరకులోయ, మే 29, ప్రభాతవార్త

గిరిజన గ్రామంలో ప్రమాద భరితంగా మారిన విద్యుత్ తీగలను ఎటువంటి ప్రమాదం జరగక ముందే ఊరికి దూరంగా మార్చాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డా.సియ్యారి దొన్ను దొర, ఏపీపీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు. అరకులోయలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా వేదిక నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌కు డుంబ్రిగూడ మండలం సాగర పంచాయతీ పరిధిలో సాగర మధ్యలో నుంచి సొవ్వాకు సింగిల్ ఫేస్ విద్యుత్ వైరు అనుసంధానం చేశారని ఆ గ్రామస్తులు గ్రీవెన్స్‌ను ఆశ్రయించారు. భారీ వర్షం కురిసినా, గాలులు వేసినా ప్రతిసారి ఆ విద్యుత్ తీగల తెగిపడి పోతున్నాయని, చాలాసార్లు ప్రజలు ఆ ప్రమాదం నుంచి బయటపడ్డారని తెలిపారు. ఈ సమస్యపై విద్యుత్ అధికారులకు విన్నవిస్తే రెండు లక్షలు చెల్లిస్తే వేరేచోటకు లైన్ మారుస్తామని చెబుతున్నారని అని తెలియజేశారు. ఈ విషయంపై ఎలక్ట్రికల్ ఏఈకి గ్రీవెన్స్ వేదిక నుంచి మాట్లాడి వెంటనే ఆ లైన్ ను జనావాసాలకు దూరంగా తరలించాలని ఆదేశించారు. ప్రాణనష్టం జరగకముందే ఆ పని పూర్తి అవ్వాలని దొన్ను దొర ఎలక్ట్రికల్ అధికారికి సూచించారు. అలాగే కితలంగి పంచాయతీ పాడి గ్రామంలో తాగునీటి సమస్యతో సతమతమవుతున్నామని గ్రీవెన్స్‌లో వినిపించారు. వెంటనే దొన్ను దొర ఎంపీడీవోతో మాట్లాడుతూ ఆ సమస్య పరిష్కారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతోపాటు డ్రైనేజీ నిర్మించాలని చెప్పారు. చినలబుడు పంచాయతీ కుడుమువలస, కొక్కడివలస తాగునీరు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని వేసవి అద్దడి వల్ల ఆ సమస్య మరింత ఎక్కువైందని ఆ గ్రామస్తులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు ఈ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలని ఎంపిడివోకు ఆదేశించారు. గ్రామంలో వర్షం పడేటప్పుడు నీరంతా ఇల్ల పైకి వస్తుందని డ్రైనేజీ నిర్మాణానికి సహకరించాలని ఓ వినతుదారుడు గ్రీవెన్స్ లో కోరారు.ఈ కార్యక్రమంలో అరకులోయ మండల మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, డుంబ్రిగుడ మండలం అధ్యక్షుడు కిల్లో ఆనందరావు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పట్టిబోయిన శంకర్ నాయుడు, ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మీ, నాయకులు తడబారికి చిన్నగేన్ను, సింహాచలం, దేవస్థానం డైరెక్టర్ కొర్ర నీరాజ లక్ష్మి కుమారి, పాంగి రాజు, కూన నాగరాజు, కొర్ర శేఖర్, జన్నీ మత్స్యరాజు, కొర్ర నాగరాజు, పెట్టెలి దాసు బాబు, పిఎసిఎస్ డైరెక్టర్ అద్రబారి అర్జున్, మాజీ ఎంపిటిసి కిల్లో కుమార్, కొర్ర సుబ్బారావు, వంతల వెంకటరావు, కొర్ర భీమన్న, కిల్లో శ్యామ్, మజ్జి నారాయణ, పూజారి మాణిక్యం, బోయి దామోదర్, పాంగి భగత్, కొర్ర బాబురావు, కొర్ర బాలరాజు, పాంగి రవి, గుండన్న, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, హాస్పిటల్ శానిటేషన్ కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి

పాడేరు,మే29,ప్రభాతవార్త:

పాడేరు జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌ను ఆసాలుగా మార్పు చేయాలని ఆశ వర్కర్ వచ్చే సౌకర్యాలు అన్ని అమలు చేయాలని. ప్రభుత్వ ఆస్పటల్‌లో పనిచేస్తున్న సానిటేషన్,సెక్యూరిటీ గార్డ్ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం పాడేరు పర్యటనకు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌ను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్రావు సానిటేషన్ వర్కర్స్ అధ్యక్షులు ముత్యాలమ్మ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానిటేషన్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సంబంధించిన డబ్బులు పాత కాంట్రాక్ట్ చెల్లించుకున్న మోసం చేశాడని మంత్రికి తెలియజేశారు జీవో ప్రకారం వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. గ్రామ వార్డు సచివాలయం హెల్త్ సెక్రెటరీ ప్రమోషన్ ఇవ్వాలని చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసమ్మ, పార్వతి, మోదకొండమ్మ, తదితరు పాల్గొన్నారు.

భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు,మే29,ప్రభాతవార్త

పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమం స్వీకరించారు. కరాటే మాస్టర్ బాకూరి పాండురాజు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ బోనంకి వెంకటరమణ కిల్లు చంద్రమోహన్ కుమార్ గూడెపు సూర్యప్రకాష్ కూర రాము లకే రత్నబయి పలాసి రమణమ్మ సత్యనారాయణ పాల్గొన్నారు.

జీకే వీధిలో భారీగా గంజాయి పట్టుబడి: నలుగురు నిందితులు అరెస్ట్

గూడెంకొత్తవీధి మే 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలో పోలీసులు నిర్వహించిన ముమ్మర వాహన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టు బడింది. జీకే వీధి ఎస్ఐ సురేష్‌కు అందిన సమాచారం మేరకు.. పోలీసులు పాతవీధి జంక్షన్ వద్ద నిఘా పెట్టారు. స్థానిక సిబ్బందితో కలిసి ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో అక్కడ వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ క్రమంలో సీలేరు వైపు నుంచి చింతపల్లి వైపు వెళ్తున్న ఒక కారు, ఒక బైక్ అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు వాటిని ఆపి తనిఖీలు చేపట్టారు. కారును పరిశీలించగా అందులో తరలిస్తున్న 170 కేజీల గంజాయి బయటపడింది. దీంతో పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని, కారు మరియు బైక్‌లో ఉన్న నలుగురు వ్యక్తులను వెంటనే అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో అరెస్టయిన నిందితులను చిత్తూరుకు చెందిన దామోదరం, రాజానగరానికి చెందిన సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, అలాగే జీకే వీధికి చెందిన మార్క్ అలియాస్ సిద్ధూగా గుర్తించారు. నిందితుల నుంచి గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన కారు, బైక్‌ను మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను జీకే వీధి సీ.ఐ సుధాకర్ ఆధ్వర్యంలో చింతపల్లి కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

అరకులోయలో భారత్ గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్

భారత్ గ్యాస్ లబ్ధిదారులతో ధర్నా

అరకు రూరల్, మే 29, ప్రభాతవార్త

అరకు లోయలో భారత్ గ్యాస్ ఏజెన్సీ- గోడౌన్ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ అరకు లోయలో భారత్ గ్యాస్ ఏజెన్సీ లేకపోవడంతో అనేకమంది భారత్ గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అరకు లోయ మండలంలో మాడుగుల భారత్ గ్యాస్ కనెక్షన్లు సుమారు 3000 వేలకు పైగా కనెక్షన్లు ఉన్నప్పటికీ భారత్ గ్యాస్ ఏజెన్సీ అరకు లోయలో లేకపోవడం దుర్మార్గం సామాన్యులు భారత్ గ్యాస్ గోడౌన్ లేక సకాలంలో భారత్ గ్యాస్ అందక ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి అరకు మారుమూల ప్రాంతం నుండి మండల కేంద్రానికి వచ్చి భారత్ గ్యాస్ అందుబాటులో లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న భారత్ గ్యాస్ వినియోగదారుల సమస్య పరిష్కారం కోసం అరకు లోయలో భారత్ గ్యాస్ గోడౌన్ ఏర్పాటుచేసి సామాన్యులకు భారత్ గ్యాస్ అందుబాటులో తీసుకురావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భారత్ గ్యాస్ వినియోగదారులతో అరకు లోయలో తాసిల్దార్ కార్యాలయంలో ధర్నా చేయడం జరిగింది. భారత్ గ్యాస్ బుక్ చేసినప్పటికీ సకాలంలో అందడం లేదు వచ్చిన భారత్ గ్యాస్ వినియోగదారులకు అందించకుండా బ్లాక్ మార్కెట్లో తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అరకు లోయ మండల భారత్ గ్యాస్ వినియోగదారుల సమస్య పరిష్కారం కోసం ఐటిడిఏ అధికారి, మరియు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని విన్నవించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పొగాకు అత్యంత ప్రాణాంతకరం

సైలెంట్ కిల్లర్‌గా వ్యాప్తి -ఏడాదిలో 20 లక్షల మంది మృతి -చెడు వ్యసనాలు విడనాడండి

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో పొగాకు నివారణ దినోత్సవం

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

ప్రపంచ దేశాల్లో పొగాకు మరణాలు తీవ్ర భయాందోళనలను సృష్టిస్తున్నాయని టిబి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్.సునీల్ కుమార్ అన్నారు.శుక్రవారం ఇక్కడ దాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పొగాకు ఇతర మత్తు పదార్థాలను సేవించడం వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా 20 లక్షల మంది మృతి చెందుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఒక్క భారతదేశంలోనే 16 లక్షల మంది పొగాకు బారిన పడి వివిధ క్యాన్సర్ల రూపంలో బాధితులు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు అన్నారు.పొగాకు ఇతర మత్తు పదార్థాలను యువత విడనాడాలన్నారు.ఇందుకోసం ప్రభుత్వం కూడా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా పొగాకు నివారణ కోసం నడుం బిగించాలన్నారు. టీబీ ఆసుపత్రిలో పొగాకు నివారణ కోసం ప్రత్యేక సెమినార్లు నిర్వహించి కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. గౌరవ అతిథిగా హాజరైన క్రైమ్ ఏసిపి లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ యువతను పెడదారి పట్టిస్తున్న మత్తు పదార్థాలను నివారించడానికి తమ వంతు ప్రయత్నాలు నిరంతరం చేస్తున్నామన్నారు. ప్రధానంగా స్కూల్స్,కళాశాలలు ఇతర బహిరంగ ప్రదేశాలు వంటి ప్రాంతాల్లో పొగాకు మత్తు పదార్థాలు సేవించకుండా యువతను అప్రమత్తం చేస్తున్నామన్నారు. నిరంతరం పొగాకు వల్ల కలిగే నష్టాలపై పోలీసు విభాగం అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు.మరో అతిథి ప్రముఖ అంకాలజిస్టు సుష్మ మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్యాన్సర్ రోగులు ఎక్కువగా పెరుగుతున్నట్లు తాము గుర్తించామన్నారు.అందులో పొగాకు ఇతర మత్తు పదార్థాల వినియోగించిన వారే అధికంగా ఉన్నట్లు రుజువైందన్నారు.కాబట్టి ఆరోగ్యానికి హాని చేసే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం నిర్వాహకులు బ్రహ్మకుమారి బి కె రామేశ్వరి మాట్లాడుతూ సమాజానికి యువత అత్యంత కీలకమన్నారు.అందుకే పొగాకు మత్తు పదార్థాలను విడనాడితే నాలుగు రూపాల్లో ప్రశాంతత లభిస్తుంది అన్నారు. సామాజిక మానసిక ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగే అవకాశం కలుగుతుందన్నారు.ప్రతి ఏటా పొగాకు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పొగాకు నుంచి యువతను దూరం చేయడానికి తమ వంతు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు గురువులు పోలీసులు. పాత్రికేయులు స్వచ్ఛంద సంస్థలు యువతను పెడదారి పట్టకుండా చూడాలని కోరారు. ఈ సదస్సులో సీనియర్ పాత్రికేయులు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్.. టూరిజం దర్శకులు మణిభూషణ్ పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

మాధవధార,మే 29, ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ తాయని అవినాష్ సావే ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ కూన వెంకట్రావు అన్నారు. తన కుమారుడు కూన అవినాష్ అకాల మరణంతో పేదవారికి సహాయం చేయాలని, విద్యార్థులు, క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలని ఉద్దేశంతో అవినాష్ సావే ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు కూన వెంకట్రావు తెలిపారు.కూన అవినాష్ 7వ వర్ధంతి పురస్కరించుకొని మాధవధారలో గల మాధవ యువజన సమాజం ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ పోటీలను శుక్రవారం పలువురు ముఖ్య అతిథులు ప్రారంభించారు. జూన్ 1వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఆరోజు సాయంత్రం బహుమతి ప్రధానం చేయనున్నట్లు వెంకటరావు తెలిపారు.

భీమిలి కోర్టు పరిధి మార్పుపై న్యాయవాదుల ఆందోళన

ఎంపీ భరత్‌కు విశాఖ జిల్లా బార్ అసోసియేషన్ వినతి

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖపట్నం కోర్టు పరిధిలో ఉన్న పలు ప్రాంతాలను భీమిలి కోర్టు పరిధిలోకి మార్చడం వల్ల న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విశాఖపట్నం జిల్లా బార్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం విశాఖ ఎంపీ ఎం.భరత్‌ను కలిసి మెమొరాండం సమర్పించింది.భీమిలి కోర్టు పరిధిలోకి గోపాలపట్నం, పెందుర్తి, జనమునివిదావా, పెదగంట్యాడ, ఆదర్శనగర్, సాగర్‌నగర్, ఎండాడ, షీలానగర్ తదితర ప్రాంతాలను చేర్చడంతో సుమారు 2500 కేసులు భీమిలి కోర్టులకు బదిలీ అయినట్లు తెలిపారు. దీని కారణంగా విశాఖపట్నంలో ప్రాక్టీస్ చేస్తున్న సుమారు 6000 మంది న్యాయవాదులు రోజూ 20 నుంచి 30 కిలోమీటర్ల ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిధి మార్పులపై గత బార్ అసోసియేషన్ నుంచి సంబంధిత అధికారులకు సరైన అభ్యంతరాలు తెలియజేయకపోవడంతోనే ఈ ఉత్తర్వులు వెలువడినట్లు న్యాయవాదులు భావిస్తున్నారని పేర్కొన్నారు. కొత్త కార్యవర్గం ఏర్పడిన తర్వాత పలుమార్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పోర్ట్‌ఫోలియో జడ్జి, హైకోర్టు న్యాయమూర్తులు మానవేంద్ర రాయ్, చీమలపాటి రవి తదితరులను కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ భరత్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బీవీఆర్ మూర్తి, మంజులత, లక్ష్మీదుర్గశ్రీతో పాటు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ జాతీయ నేత శివప్రకాష్‌కు కరణంరెడ్డి ఘన స్వాగతం

గాజువాక,మే 29 ప్రభాతవార్త

ఢిల్లీ బీజేపీ కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం సాయంత్రం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న బీజేపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) శివప్రకాష్‌ను బీజేపీ గాజువాక నియోజక వర్గ ఇంచార్జ్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయం లో శివప్రకాష్‌కు కరణంరెడ్డి నరసింగరావు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం నగరంలో పార్టీ సంస్థాగత బలోపేతం, గాజువాక నియోజకవర్గంలో పార్టీ తాజా రాజకీయ పరిస్థితులపై వారు కొద్దిసేపు చర్చించారు. ఈ స్వాగత కార్యక్రమంలో పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది కారాగారం కాదు.. కర్మాగారం..

5వ పేజీ తరువాయి ..

కూడిన డిజిటల్ లైబ్రరీ ద్వారా విద్య, ప్రేరణాత్మక అంశాలు అందించడం అభినందనీయమన్నారు. ఖైదీల సంక్షేమం కోసం జైలు ఆసుపత్రి, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం, కిచెన్ గార్డెన్స్, కుటుంబ సభ్యులతో సంబంధాలు కొనసాగించేందుకు ఇంటర్వ్యూ మరియు కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించడం జైలు పరిపాలన మానవతా దృక్పథానికి నిదర్శనమని తెలిపారు. మహిళా ఖైదీల కోసం ప్రత్యేక పునరావాస కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళా సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించడం సానుకూల పరిణామమన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "ఖైదీల్లో వృత్తి నైపుణ్యాలు పెంపొందించి వారిని సమాజానికి ఉపయోగపడే మానవవనరులుగా తీర్చిదిద్దడం ఎంతో గొప్ప విషయమన్నారు. విశాఖ సెంట్రల్ జైలు సంస్కరణాత్మక దృక్పథంతో పనిచేస్తూ రాష్ట్రంలోని ఇతర జైళ్లకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

రైల్వే మ్యాప్‌లో ..

5వ పేజీ తరువాయి ..

ట్రాక్ కిలోమీటర్ల నుంచి 3,589 ట్రాక్ కిలోమీటర్లకు తగ్గిపోనుంది. దీంతో దక్షిణ మధ్య రైల్వే పరిపాలనలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. కొత్త జోన్ ఏర్పాటుతో రైల్వే డివిజన్ల సరిహద్దులు, రైలు నిర్వహణ, ఆదాయం పంపకం, సిగ్నలింగ్ వ్యవస్థలో మార్పులు అమలులోకి రానున్నాయి. గుంటూరు డివిజన్‌లోని పాడిపల్లె--విష్ణుపురం--జాన్‌పహాడ్ సెక్షన్, గుంతకల్ డివిజన్ పరిధిలోని రాయచూరు--వాడి సెక్షన్లను సికింద్రాబాద్ డివిజన్‌లో విలీనం చేయాలని అధికారులు నిర్ణయించారు. తాజా మార్పులతో సికింద్రాబాద్ డివిజన్ పరిధి మరో 204 కిలోమీటర్ల మేర పెరగనుంది. దీంతో రైళ్ల రాకపోకలు, సిగ్నలింగ్ సమన్వయం వంటి అంశాల్లో అదనపు ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌తో పాటు వివిధ విభాగాధిపతుల నియామకాలు పూర్తయ్యాయి. 128 గెజిటెడ్, 1100 నాన్‌గెజిటెడ్ పోస్టులను రైల్వే బోర్డు మంజూరు చేయగా, ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తయింది. దీంతో జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనుంది.

గిరిజన ప్రాంతాలలో వైద్య మౌళిక వసతులు..

5వ పేజీ తరువాయి ..

గణనీయంగా పెరిగాయని, దాదాపు 130% వృద్ధి నమోదైందని తెలిపారు.గతంలో నెలకు 1.5 లక్షల మంది రోగులు వస్తుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.5 లక్షలకు చేరిందని వివరించారు. గతంలో నెలకు సుమారు 600 మందిని మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నానికి రిఫర్ చేసేవారని, ఇప్పుడు అది 250కి తగ్గిండం శుభపరిణామన్నారు. భవిష్యత్తులో ఒక్క పేషెంట్ కూడా విశాఖపట్నం వెళ్లాల్సిన అవసరం రాకుండా, స్థానికంగానే (పాడేరు లాంటి ప్రాంతాల్లో) అత్యుత్తమ వైద్యం అందేలా చేయడమే తమ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ప్రభుత్వానికి కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ, ఎదురయ్యే సవాళ్లను అధిగమించి ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రజల వైద్య ఖర్చులను తగ్గించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని తెలిపారు. గతంలో మెడికల్ కాలేజీలు కేవలం మెట్రో నగరాలకే పరిమితమయ్యేవి. ఇప్పుడు ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు. 2014లో దేశంలో 387 మెడికల్ కాలేజీలు ఉండగా, ప్రస్తుతం అవి 708కి పెరిగాయని గణాంకాలతో వివరించారు 2004 వరకు దేశంలో ఒకే ఒక ఎయిమ్స్ ఉండగా, ఆ తర్వాత అది 6 రాష్ట్రాలకు విస్తరించిందని, ఇప్పుడు దేశవ్యాప్తంగా 26 ఎయిమ్స్ సంస్థలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. భౌగోళిక సవాళ్లు ఉన్నప్పటికీ, మారుమూల ప్రాంతాలకు కూడా మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ ఉద్దేశమని తెలిపారు. 108, 102 (తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్) ఫీడర్ అంబులెన్స్‌ల మధ్య మెరుగైన సమన్వయం ఉంటే ప్రజలకు ఇంకా నాణ్యమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా అనేక కళాశాలలను ఇస్తుండగా, కొన్నింటిని మాత్రమే సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీం సిఎస్ఎస్ కింద అందించింది. అందులో భాగంగా పాడేరు ఒకటి, మచిలీపట్నం ఒకటి, పిడుగురాళ్లలో ఈ ఏడాది ఒక కళాశాలను ప్రారంభించబోతున్నామన్నారు. ఎన్ఎంసి (నేషనల్ మెడికల్ కమీషన్) నిబంధనలు చాలా కఠినంగా ఉండడం వల్ల గత ఏడాది 50 సీట్లు వచ్చాయి. ఈసారి ఆ ఇన్ టేక్ (ఇన్ టేక్) 100కి పెరుగుతోంది, తద్వారా మొత్తం కళాశాల స్ట్రెంత్ 200 అవుతుంది."మనం అందించే సేవలు పెరిగాయని చెప్పడానికి ఇక్కడ గణాంకాలే నిదర్శనమన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే సెకండరీ హెల్త్ కేర్ సర్వీసెస్‌లో పని చేస్తున్న వారిని నేను అభినందిస్తున్నానన్నారు. గతంలో ఓపీ (ఔటపేషెంట్) సేవలు 3,20,000 ఉంటే, అవి ఇప్పుడు 3,45,000 కి పెరిగాయని, 25,000 ఓపీ సేవలు పెరిగాయన్నారు. విశాఖపట్నం మీద గతంలో విపరీతమైన భారం ఉండేదని, అక్కడ 500 బెడ్లు ఉంటే, సుమారు 1100 మంది పేషెంట్స్ ఉండేవారని, ఎంసీహెచ్ (ఎమ్ సిహెచ్) వార్డులో బెడ్ల సంఖ్య కంటే పేషెంట్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉండేదని,ఒక్కో మంచం మీద ఇద్దరు గర్భిణీలు ఉండాల్సిన పరిస్థితి ఉండేదని వైద్య సేవలు మెరుగుపరచడం వలన, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. డాక్టర్లు ఉదయం నుండి రాత్రి వరకు ఓపీ, వార్డుల సందర్శన, శస్త్రచికిత్సలు, బోధనతో ఎంతో బిజీగా ఉంటారని, ప్రారంభంలో డాక్టర్లు ఎందుకు తక్కువ పరిశోధనా పత్రాలు (రీసెర్చ్ పేపర్స్) సమర్పిస్తున్నారో అర్థం కాలేదని, కానీ వారి పని ఒత్తిడిని గమనించిన తర్వాత సమయం లేకపోవడమే ప్రధాన కారణమని తెలిసిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులు తమ కుటుంబాలను, పిల్లలను, తల్లిదండ్రులను వదిలి చేస్తున్న సేవలను వక్త కొనియాడారు. ఆసుపత్రిలో వైద్యులు ఉదయం నుండి సాయంత్రం వరకు రౌండ్స్, సర్జరీలు, బోధన (టీచింగ్)తో చాలా బిజీగా ఉంటారు. ఈ పని ఒత్తిడి కారణంగానే చాలా మంది వైద్యులు పరిశోధనల (రీసెర్చ్)పై దృష్టి పెట్టలేక పోతున్నారని,గతంలో ఎందుకు వైద్యులు అంతర్జాతీయ జర్నల్స్‌లో పేపర్లు పబ్లిష్ చేయడం లేదని తాను అనుకునేవాడినని, కానీ వారి పనిని దగ్గర నుండి చూశాక సమయం దొరకడం ఎంత కష్టమో అర్థమైందని తెలిపారు. అందుకోసం వైద్యుల విధులను సరళతరం చేయడం జరిగిందన్నారు. గత కొన్ని ఏళ్లలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యత సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. సేవ రకం 2 ఏళ్ల క్రితం ప్రధాన శస్త్రచికిత్సలు 121, గత సంవత్సరం ప్రధాన శస్త్రచికిత్సలు 363, ల్యాబ్ పరీక్షలు 4,61,000, 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రధాన శస్త్రచికిత్సలు 432, ల్యాబ్ పరీక్షలు 7,45,000-7,46,000గా ఉన్నాయన్నారు. ఇది దాదాపు 75% వృద్ధిని సూచిస్తుంది. సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ (డైగ్నోసిస్) జరగడం వల్ల ఆసుపత్రిపై భారం తగ్గుతుందని, రోగులకు మెరుగైన చికిత్స అందుతుందని ఆయన పేర్కొన్నారు. కాగా, గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత (అనీమియా) సమస్య ఎక్కువగా ఉందని, దానిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సికిల్ సెల్ అనీమియా చికిత్స, పరిశోధన కోసం విశాఖపట్నంలోని కెజిహెచ్ (కింగ్ జార్జ్ హాస్పిటల్) లో 6 కోట్ల రూపాయలతో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్యాన్సర్ అనేది మరణాలకు దారితీస్తున్న మూడవ అతిపెద్ద కారణమని, రాష్ట్రంలో 17 శాతం మరణాలు దీనివల్లే సంభవిస్తున్నాయని తెలిపారు. ముందస్తుగా క్యాన్సర్ స్క్రీనింగ్ (ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్) కార్యక్రమాలను చేపడుతున్నామని, అనుమానిత కేసులను గుర్తించి తగిన చికిత్స అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యాధుల భారాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా కృషి చేస్తున్న వైద్యులు ఎంతో సేవా నిరతితో, మరి కాస్త మానవతావాదాన్ని అద్ది, ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య సేవల్ని అందిస్తూ, వాళ్ళ ఆరోగ్య సంరక్షణ చేపడుతున్న ఈ పాడేరు మెడికల్ కళాశాల, జిజిహెచ్ వైద్య సిబ్బందికి, ప్రతి ఒక్కరికీ కిందస్థాయి సిబ్బంది నుంచి పై వైద్య బృందానికి చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంతి. టి మాట్లాడుతూ ?వైద్య వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది ఒక గొప్ప సేవా మార్గమని పేర్కొన్నారు. సమాజ సేవ కోసం వైద్యులు చేసే త్యాగాలు ఎంతో విలువైనవని కొనియాడారు. ఒక వ్యక్తి, కుటుంబం లేదా రాష్ట్రం ఆర్థికంగా ఎదగాలంటే ఆరోగ్యం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఆరోగ్యవంతమైన సమాజం అవసరమని, అటువంటి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే బాధ్యత వైద్యులపై ఉందని స్పష్టం చేశారు ?కొత్త మెడికల్ కాలేజీలు రావడంతో, కెజిహెచ్ పై తగ్గిన భారం తగ్గిందని, గతంలో కేజీహెచ్ లో 600 గా ఉన్న రెఫరల్స్ ఇప్పుడు 250 కి తగ్గాయని, సాధారణ చికిత్సలు స్థానిక మెడికల్ కాలేజీల్లోనే అందుతున్నాయన్నారు. కేవలం సూపర్ స్పెషాలిటీ సేవల కోసం మాత్రమే కేజీహెచ్ కి పంపిస్తున్నామన్నారు. మాతృ మరణాల రేటును జిల్లాలో ఎంఎంఆర్ ఐఎంఆర్ (శిశు మరణాల రేటు)ను సున్నాకు తగ్గించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తోందన్నారు. ప్రతి గర్భిణీని ట్రాక్ చేయడానికి ఏఎన్ఎం లతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని వారి పోషకాహారం, వైద్య పరీక్షలు (4 విజిట్స్), మరియు స్కాన్ల గురించి రోజూ ఆరా తీస్తున్నామన్నారు. 'జీరో ఎన్ ఎమ్ ఆర్ సాధించేందుకు చింతపల్లి క్లస్టర్‌లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని అది విజయవంత మైందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ను జిల్లా లో అన్ని ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు చెందిన సూపరింటెండెంట్లు, వైద్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున వైద్యులకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని, ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజలందరికీ వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయనీ , ఇప్పుడు అందిస్తున్న సేవల కంటే భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింగరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణ మూర్తి నాయక్, డిసిహెచ్ ఎస్ నీల వేణి, ఏపిఎమ్ఎస్ ఐడిసి ఎస్ ఈ, ఈఈ, డిఈలు విజయ భాస్కర్, అక్షం నాయుడు, వర్మ, ఎన్ సి సి సీనియర్ ఇంజనీర్లు, మేనేజర్లు,ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణా రావు, మఠం మాజీ సర్పంచ్ శాంత కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధి పాంగి రాజారావు, పాడేరు మార్కెటింగ్ చైర్మన్ మంగతల్లి, మార్కెట్ కమిటీ సభ్యుడు ప్రభుదాసు, మెడికల్ కళాశాల వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. రకాల పరీక్షలు నిర్వహించి, రోగుల రిస్క్ స్థాయిని (నార్మల్‌లో, మీడియం, హై రిస్క్) వర్గీకరిస్తున్నామని, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా రోగులకు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ, ఆహారపు అలవాట్లపై సలహాలు, నిరంతర పర్యవేక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ గ్రామాల్లోని విలేజ్ క్లినిక్‌లను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలుగా పిలుస్తున్నామని, ఇవి ప్రాథమిక వైద్య సదుపాయాలకు కేంద్ర బిందువులని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 1.75 లక్షల మందిరాలను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 10,000 మందిరాలు ఏర్పాటు అవుతున్నాయన్నారు.?15వ ఆర్థిక సంఘం (15 వ ఫైనాన్స్ కమీషన్) పీఎం అభిమ్ (ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్) కింద రాష్ట్రానికి మొత్తం రూ. 1,200 కోట్లు మంజూరయ్యాయని . అందులో భాగంగా ఈ జిల్లాకు రూ. 112 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో అల్లూరి జిల్లాలో 239 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మిస్తున్నామన్నారు. ప్రతి మందిరానికి రూ. 9 లక్షల నుండి రూ. 55 లక్షల వరకు ఖర్చు చేస్తున్నామని, అదనంగా 12 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు (బీపీహెచ్ యు) మరియు 2 కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పీహెచ్ సీ) కూడా నిర్మిస్తున్నామన్నారు. ఈ నిర్మాణ పనులను 2 నుండి 3 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ పనుల బాధ్యతను పంచాయితీ రాజ్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. మొత్తం అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 444 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు గాను రూ. 731 కోట్లు మంజూరయ్యాయన్నారు.. ఇది రాష్ట్రవ్యాప్త లక్ష్యంలో సుమారు 10% ఉండటం విశేషమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఆర్ బిఎస్ కే (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) వంటి పథకాల ద్వారా పిల్లల్లో ఎదుగుదల లోపాలను గుర్తించడం జరుగుతోందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉందని, దానిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సికిల్ సెల్ అనీమియా చికిత్స, పరిశోధన కోసం విశాఖపట్నంలోని కెజిహెచ్ (కింగ్ జార్జ్ హాస్పిటల్) లో 6 కోట్ల రూపాయలతో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్యాన్సర్ అనేది మరణాలకు దారితీస్తున్న మూడవ అతిపెద్ద కారణమని, రాష్ట్రంలో 17 శాతం మరణాలు దీనివల్లే సంభవిస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను చేపడుతున్నామని, అనుమానిత కేసులను గుర్తించి తగిన చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు.క్యాన్సర్, రక్తహీనత (అనీ మియా), సికిల్ సెల్ అనీమియా వంటి వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోందని రాష్ట్రంలో క్యాన్సర్ మరణాల రేటు సుమారు 10%గా ఉంది. దీనిని అరికట్టడానికి ముందస్తు పరీక్షల సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.విశాఖపట్నం (కేజీహెచ్), కర్నూలు, కడప మరియు గుంటూరు వంటి నగరాల్లో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స కేంద్రాలను, పెట్ స్కానర్ (పెట్ స్కానర్), లీనాక్ మిషన్ల వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు.

బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

-రూ.5.65 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త:

దక్షిణ నియోజకవర్గ పరిధిలోని పలు వార్డులకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన రూ.5.65 లక్షల విలువైన చెక్కులను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జీవీఎంసీ సౌత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. 33వ వార్డుకు చెందిన గ్రంధి జగన్నాథరావుకు రూ.55 వేల చెక్కు, కోమటి దేవికి రూ.1.18 లక్షలు, 34వ వార్డుకు చెందిన చుక్కా ప్రమీలకు రూ.30,265, 37వ వార్డుకు చెందిన చింతపల్లి దుర్గాకు రూ.20,541, 39వ వార్డుకు చెందిన భీమవరం సత్యకు రూ.1,18,787, 41వ వార్డుకు చెందిన బోడాల నిర్మలాదేవికి రూ.39,769, 42వ వార్డుకు చెందిన గురువుపల్లి త్రినాధరావుకు రూ.26,084 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో వివిధ వార్డుల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఎమ్మెల్యే స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ



విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త:

విశాఖపట్నం జిల్లా చినగదిలి మండలం చంద్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్దేశించిన యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గణిత ఉపాధ్యాయులు కె. ఉషా మంగళం, ఎస్.నాగేంద్ర, ఎ.శ్రీనివాస్, బి. పద్మ రాజు, కె. సాహితి, ఎం. అరుణదేవి, ఎ. పద్మజ, ఆర్. అచ్యుతాంబ తదితరులు చైర్మన్ అచ్యుతరావు ర్యాలీ ప్రారంభించారు. మారికవలస కాలనీలో 10 మంది విద్యార్థులను మోటివేట్ చేయగా 6 విద్యార్థులు అడ్మిట్ అయ్యారు. అడ్మిషన్ ఫారాలను ప్రధానోపాధ్యాయులు ములుగు వెంకటరావుకు పి.రవీంద్రనాథ్ సమర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులను వివిధ క్లాసుల్లో చేర్చుకున్నారని తెలిపారు.

గాలివాన బీభత్సం..

5వ పేజీ తరువాయి ..

రాత్రి భారీ గాలులు, వర్షాలు బీభత్సం సృష్టించాయి. చెట్లు, కొమ్మలు, ఫ్లెక్సీలు విద్యుత్ లైన్లపై పడటంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 243 33కేవీ ఫీడర్లు, 1,230 11కేవీ ఫీడర్లు దెబ్బతిన్నప్పటికీ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి అన్ని ఫీడర్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిం చారు. అలాగే 808 విద్యుత్ స్తంభాలు, 176 డీటీఆర్‌లు, 38.46 కిలోమీటర్ల మేర విద్యుత్ కండక్టర్లు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. విద్యుత్ శాఖ ఇంజినీర్లు, సిబ్బంది రాత్రంతా విశ్రాంతి లేకుండా పనిచేసి దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మత్తు చేసి శుక్రవారం తెల్లవారుజామునే సరఫరాను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. ముందస్తుగా అవసరమైన సామగ్రి అందుబాటులో ఉంచడం వల్ల పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తయ్యాయని సీఎండీ తెలిపారు. ఈ గాలులు, వర్షాల కారణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలకు ప్రాథమిక అంచనా మేరకు రూ.2.15 కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. విపత్కర పరిస్థితుల్లో సేవలందించిన అధికారులు, ఇంజనీర్లు, సిబ్బందిని సీఎండీ అభినందించారు. విద్యుత్ తీగలు తెగిపడి కనిపించినా, స్తంభాలు విరిగిపోయినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912కు లేదా స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

జీవీఎంసీలో వార్డుల పెంపుపై హైకోర్టు స్టే..!

120కు బ్రేక్.. 150 వార్డులకే భారీ మద్దతు -ప్రభుత్వ ఆదేశాల కోసం నిరీక్షణ

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జీవీఎంసీ వార్డుల పునర్విభజన ప్రక్రియ కొత్త మలుపు తిరిగింది. ఇప్పటికే 120 వార్డుల ముసాయిదా సిద్ధం చేసిన అధికారులకు ప్రజల నుంచి ఊహించని స్థాయిలో 150 వార్డుల డిమాండ్ వెల్లువెత్తింది. ఇదే సమయంలో వార్డుల విభజన ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం చర్చనీయాంశమైంది. వార్డుల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. వేసవి సెలవులు ముగిసే వరకు స్టే విధించిందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ అధికారిక ఉత్తర్వులు తమకు అందలేదని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 98 వార్డులతో కొనసాగుతున్న జీవీఎంసీని ప్రభుత్వం సూచనల మేరకు 120 వార్డులుగా విభజిస్తూ ఈ నెల 17న ముసాయిదా విడుదల చేశారు. అనంతరం ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించగా అన్ని జోన్ల నుంచి సుమారు 2200 వరకు అభ్యం తరాలు అందినట్లు సమాచారం. అయితే అందులో అత్యధికంగా 1920 అభ్యంతరాలు జీవీఎంసీని 150 వార్డులుగా విస్తరించాలని కోరుతూ రావడం విశేషం. ముఖ్యంగా విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచే 1845 దరఖాస్తులు రావడం గమనార్హం. వార్డుల సరిహద్దులు, జనాభా ప్రాతిపదిక, మ్యాపింగ్ లోపాలపై ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జీవీఎంసీ పరిధిలో సుమారు 19 లక్షల జనాభా ఉన్నందున 120 కంటే ఎక్కువ వార్డులు ఉండే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ప్రజాభిప్రాయం, జనాభా ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుని 150 వార్డుల ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వచ్చిన అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన జరుగుతోందని, పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు సీసీపీ ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందితే 150 వార్డుల విభజన ప్రక్రియను తిరిగి చేపట్టేందుకు జీవీఎంసీ అధికారులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

అంగరంగ వైభవంగా స్వామివారి "స్వాతి హోమం"

సింహాచలం,మే 29, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలంలో శుక్రవారం స్వామివారి జన్మనక్షత్రం "స్వాతి" సందర్భంగా భక్తి పారవశ్యంతో కళకళలాడింది. పచ్చని అడవులు, ఔషధ మొక్కల సుగంధ గాలులు, గంగధార ప్రవాహం మధ్య వెలసిన సింహగిరి భక్తులకు అపూర్వమైన దైవానుభూతిని కలిగించింది. వేల ఏళ్ల చారిత్రక వైభవాన్ని సంతరించు కున్న సింహాచల క్షేత్రంలో నిర్వహించిన స్వామివారి "స్వాతి హోమం" అత్యంత వైభవం గా జరిగింది. ఈ మహోత్సవంలో ప్రత్యక్షంగా 505 మంది దంపతులు, పరోక్షంగా 98 మంది దంపతులు పాల్గొనగా, మొత్తం 603 జంటలు స్వాతి హోమ సేవలో భాగ స్వాములై స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. తెల్లవారుజామున ఆలయ అర్చకులు ప్రభాత ఆరాధనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్తర రాజగోపురం సమీపం లోని వార్షిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ సుదర్శన స్వామి వారిని ఆశీనులను చేసి, వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రో క్తంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసా చార్యుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు మరియు ఆలయ అర్చక స్వాములు కలశారాధన, మండపారాధన, బింభారాధనలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ జరిపించారు. తదుపరి అగ్ని ప్రతిష్ఠాపన, పంచసూక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాల అవాహనతో హోమ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మహాపూర్ణాహుతి అనంతరం కలశంతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించి, పవిత్ర తీర్థ జలాలను భక్తులకు ప్రోక్షణ చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య యజ్ఞప్రసాదా లను భక్తులకు అందజేశారు.

సెన్సస్ 2027 ఇండ్ల గణనకు నేడే చివరి రోజు

నమోదు కాని గృహస్తులు వెంటనే హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలి: జీవీఎంసీ

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో సెన్సస్-2027 తొలి విడత ఇండ్ల గణన (హౌస్ లిస్టింగ్) ప్రక్రియకు శనివారంతో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంకా నమోదు కాని గృహస్తులు వెంటనే స్పందించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ (రెవెన్యూ), సిటీ సెన్సస్ అధికారి డి.వి. రమణమూర్తి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జీవీఎంసీ కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు మే 1న ప్రారంభమైన ఇండ్ల గణన ప్రక్రియ మే 30తో ముగియనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జనగణన అధికారులు ఇంటింటికి వెళ్లి 9,45,809 ఇండ్ల గణన పూర్తి చేసినట్లు వెల్లడించారు. మరో 1,57,344 ఇళ్లు ఖాళీగా ఉండగా, 17,705 ఇళ్లకు తాళాలు వేసి ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇంకా తమ ఇంటి గణన జరగలేదని భావించే వారు వెంటనే జీవీఎంసీ జనగణన కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్ 9014218870ను సంప్రదించాలన్నారు. అలాగే సంబంధిత వార్డ్ సచివాలయాన్ని సందర్శించి తమ ఇండ్ల గణన వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. సెన్సస్-2027 అసలైన జనాభా లెక్కల సేకరణ రెండో విడత 2027 ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్నట్లు సిటీ సెన్సస్ అధికారి తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS **CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ **I, SATISH KUMAR AGARWAL** S/O JAGADISH PRASAD AGARWAL previously called SATISH AGARWAL R/O FLAT NO.402, PRASAD VINAYAGAR GRAND, NOWROJI ROAD, VISAKHAPATNAM, now changed my name from SATISH AGARWAL to SATISH KUMAR AGARWAL. Henceforth I will be called as **SATISH KUMAR AGARWAL** for all purposes.

(Ro.No.8347)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp10:vsp10.qxd 29-05-2026 21:56 Page 1

క్రీడాకారులకు పట్టుదల అవసరం : వీసం నానాజీ

(నక్కపల్లి, ప్రభాతవార్త):

క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే పట్టుదల చాలా అవసరమని పట్టుదల ఉంటే అనుకున్న విషయాలు వెంట వస్తాయని పోటీ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క క్రీడాకారుడు కష్టపడాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మండల కేంద్రం లో గత కొద్ది రోజులుగా ప్రతిష్ఠాత్మకంగా హాకీ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్పోర్ట్స్ ఆధారిటి ఆధ్వర్యంలో బియస్ హాకీ క్లబ్, ఇన్ఫినిటీ హాకీ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న హాకీ ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ఆకీ క్రీడాకారులతో ముచ్చటించారు. నక్కపల్లి బియస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి తాతాజీ, రామచంద్ర రావు,స్థానిక శాప్ కోచ్ రాంబాబు లు క్రీడ ప్రాంగణానికి వచ్చిన వీసం నానాజీకి స్వాగతం పలికారు.అనంతరం వెస్ట్ బెంగాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి హాకీ శిక్షణకు వచ్చిన క్రీడాకారులను నానాజీ పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ నక్కపల్లి హాకీ అనతి కాలంలోనే ప్రపంచ స్థాయి లో ఇక్కడ క్రీడాకారులు ఆడే విధంగా తొలి మెట్టు వేశారని ఇది నక్క పలికే గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా నమ్మి గీతశ్రీ క్రీడాకారిణి జపాన్ వరకు వెళ్లడం లో హాకీ సభ్యులు కృషి అభినందనీయమని అన్నారు. వివిధ రాష్ట్రాలు నుండి నక్కపల్లి కి తర్ఫీదు పొందడానికి రావడం చూస్తుంటే హాకీ క్రీడాకారులు కష్టం తెలుస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఆర్థిక సహాయం క్రీడాకారులకు భోజన, వసతి కల్పించి వారికి అన్ని సౌకర్యాలు ప్రత్యేకంగా ఇవ్వడం బాగుందని కొనియాడారు. ఇదే పాఠశాలలో చదువుకుని ప్రస్తుతం బెంగళూరులో ఉంటున్న పూర్వపు విద్యార్థి కనుమూరి కృష్ణ వేణి క్రీడా పరికరాలు కొనుగోలకు అందించిన ఆర్థిక సహాయాన్ని నానాజీ చేతులు మీదుగా క్రీడాకారులకు అందించారు. కార్యక్రమం లో రంజిత్, కె. నానాజీ,ఎమ్. రమేష్,హాకీ సీనియర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

(నక్కపల్లి , ప్రభాతవార్త) :

నక్కపల్లి సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం వారపు సంతకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భజన మండలి సభ్యులు కక్కిరాల సురేష్, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ) తో పాటు నున్న విశ్వేశ్వరరావు, కొత్త రాము, భగవాన్ ,నున్న కాశీ, శ్రీపాద ప్రణవ్ రామ్, విశ్వనాథ్ ,సత్తికొండ, నవర నూకరాజు శర్మ , తదితరులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ ఆందోళనకు తరలివెళ్లిన పేట విద్యార్థి విభాగం

(నక్కపల్లి రూరల్/అడ్డు రోడ్డు, ప్రభాతవార్త):

కూటమి ప్రభుత్వం నిర్వహించిన దగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో జరిగిన ఆందోళన కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు ఆధ్వర్యంలో నియోజకవర్గ విద్యార్థి విభాగం కన్వీనర్ ఎలమంచిలి చందు సారధ్యంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదను ఎలమంచిలి చందు ఆధ్వర్యంలో సత్కరించారు.

రావి శివ కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నాయకులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మేడ మీద నుండి కింది పడి తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న నక్కపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్కి చెందిన రావి శివను మాజీ శాసన సభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు , రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ , నక్కపల్లి మండల అధ్యక్షులు గొర్ల గోవిందరావు , రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి సురకాసుల గోవింద్ , మాజీ సర్పంచ్ భార్గవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నరేష్, రావి చిన్ని, రాజులు గ్రామ నాయకులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.

రైతులకు రుణాలు పంపిణీ

(నక్కపల్లి,ప్రభాతవార్త) :

నక్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము పరిధిలో వ్యవసాయ భూమి తనకా పై ఆరుగురు రైతులకు రూ.23,90,000/ రుణాలు మంజూరు చేశారు. రుణాలు అవసరమైనటువంటి రైతులు స్వయంగా సంఘానికి సంప్రదిస్తే తక్కువ వడ్డీకే త్వరగా మీకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రైవేటు ఫైనాన్స్ బారిన పడి అధిక వడ్డీ చెల్లించి రైతులు నష్టపోకూడదని సొసైటీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, డైరెక్టర్లు కోసూరి శ్రీను, మనబాల కొండబాబు చెప్పారు. కార్యక్రమంలో సంఘ సీఈవో కె వి శ్రీనివాస్, సిబ్బంది ఖాన్, నాగేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : జనసేన నేత రామ్‌కి

అనకాపల్లి, మే 29 , (ప్రభాత వార్త):

ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బీమరశెట్టి రామ్ కి అన్నారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజల ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ షాపుల యజమాన్యం నుంచి సమస్య సంబంధించిన వినతి పత్రాం స్వీకరించారు. షాపుల యాజమాన్యం కరెంటు లోడ్ సరిపడక ప్రత్యేకమైన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయ స్వామి వార్షికోత్సవ ఏర్పాట్లు

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

(అచ్యుతాపురం, మే 29 ప్రభాతవార్త):

భక్తి, ఆధ్యాత్మికత సమాజానికి సానుకూల దిశానిర్దేశం చేస్తాయని యలమంచిలి నియోజక వర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. అచ్యుతాపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించనున్న అభయాంజనేయ స్వామి తొలి వార్షికోత్సవ మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సత్సంకల్పాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. బొందలపు శ్యామ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలు నివారించాలి : దాడి రత్నాకర్

అనకాపల్లి, మే 29,(ప్రభాత వార్త):

పట్టణంలో గత కొన్ని వారాలుగా విద్యుత్ శాఖ అప్రకటితంగా విధిస్తున్న విద్యుత్ కోతలపై వినతి పత్రాన్ని పర్యవేక్షణ ఇంజనీర్ గారికి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ శుక్రవారం అందజేశారు. రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవు సరిపడా విద్యుత్ ప్రజలకు అందించగలుగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పి ఉన్నారని దానికి భిన్నంగా అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణంలో గత 20 రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలను విధిస్తున్నారని ఈ విషయమై డివిజన్ 1 ఏఈ , డివిజన్ 2 ఏఈ స్పందించడం లేదని అన్నారు. విద్యుత్ కార్యాలయంలో ప్రజలు అడిగితే స్పందించే అధికారి కూడా కరువయ్యారని అన్నారు. అర్ధరాత్రి వేళల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు ఉండే చోట ఈ పరిస్థితి మరి ఇబ్బందికరంగా ఉందని వారు ఉక్కపోత తాళలేక రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఏపీ ఈపీడీసీఎల్ అధికారుల తీరు ఉండడం చేత దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ సూపరిండెండెంట్ ఇంజనీర్ అధికారి కిస్వయంగా కలిసి చెప్పడం జరిగిందని అన్నారు. అనకాపల్లి జిల్లా కావడంతో అనేక వాణిజ్య పరిశ్రమలు ఇక్కడకు వస్తున్నాయని లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని ఈ సమయంలో ఇటువంటి విద్యుత్ కోతల వల్ల సంకోచం ఏర్పడి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా అధికారుల తీరు ఉందని అన్నారు. ముఖ్యంగా నివాస గృహాలు ఉండే ప్రాంతాల్లో కరెంటు కోతల వల్ల సామాన్య ప్రజలు కేవలం కరెంటుపై ఆధారపడుతూ మండువేసవిలో ఇళ్లలోనే ఉండే ప్రజలు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇటువంటి వేసవికాలంలో బయటికి రావద్దని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయని అటువంటి పరిస్థితుల్లో కరెంటు లేకపోతే ప్రజలు ఎలా ఉండగలుగుతారు అని అన్నారు. ఇక్కడ ప్రజలు సామాన్య మధ్యతరగతి వారిని వారి ఇళ్లల్లో చాలామందికి జనరేటర్లు గాని, ఇన్వెర్టర్లు గాని లేవని అన్నారు. రాబోయే రెండు రోజుల్లో విద్యుత్ కోతల సమస్యను పరిష్కరించాలని లో వోల్టేజ్ సమస్య వల్ల గృహాల్లో ఉండే విలువైన విద్యుత్ ఉపకరణాలు దెబ్బతింటున్నాయని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లను వేయవలసిందిగా కోరడం జరిగిందని దానికి వారు స్థల సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని ఎక్కడైతే ఎటువంటి సమస్య ఉందో దానిని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. విద్యుత్ శాఖలో ఏఈల తీరును తీవ్రంగా తప్పు పట్టడం జరిగిందని రాబోయే రెండు రోజుల్లో సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొణతాల భాస్కర్, కర్రీ అప్పాజీ, పొలిమేర నాయుడు, దాడి ఆదినారాయణ,కోరబిల్లి రుద్ర, కోరుమిల్లి పరమేశ్వరరావు,కోటిపల్లి శ్రీను,కొణతాల పరదేశి నాయుడు, పెంటకోట కోదండపాణి, బుద్ధ శ్రీను, వేగి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

దగా డీఎస్సీకి వ్యతిరేకంగా వైసిపి విద్యార్థి విభాగం ఆందోళన

అనకాపల్లి, మే 29 ,(ప్రభాతవార్త) :

రాష్ట్ర ప్రభుత్వ డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలు, నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ దగా డీఎస్సీకి వ్యతిరేకంగా వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శిం చారు. డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం బాధాకరమని, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు వైసిపి పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు బొడ్డపల్లి హేమంత్ కుమార్ నాయకత్వం జరిగిన కార్యక్రమంలో ముందుగా అనకాపల్లి పార్టీ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, వైసిపి నాయకులు జాజుల రమేష్, కె ఎం నాయుడు, బొడ్డేడ శివ, ఏడు నియోజకవర్గాల వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు, మండలం పార్టీ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నక్కపల్లిలో వైకాపా బిఎల్ఏల సమావేశం

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త) :

పాయకరావుపేట నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యంలో డీఎల్ఏ విస్తృత స్థాయి సమావేశం నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం లో శనివారం మధ్యాహ్నం జరుగుతుందని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న పార్టీ నాయకులతో పాటు మాజీ మంత్రివర్యులు, రీజినల్ కో–ఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ , అనకాపల్లి జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ , అనకాపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ హెడ్ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , అనకాపల్లి జిల్లా పార్లమెంట్ పరిశీలకులు శోభా హైమవతి , పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు దిలీప్ రాజు , రాష్ట్ర పార్టీ కార్యదర్శి దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న పాయకరావుపేట నియోజకవర్గ నాలుగు మండలాల ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీ , ఎంపీపీ లు, వైస్ ఎంపీపీ, సీనియర్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ , బి ఎల్ ఏ , అందరితోపాటు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

యువతకు ఉపాధే లక్ష్యం

అచ్యుతాపురం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

(అచ్యుతాపురం, మే 29 ప్రభాతవార్త):

అచ్యుతాపురం మండల అభివృద్ధితో పాటు స్థానిక యువతకు అధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అందరూ సమిష్టిగా కృషిచేయాలని యలమం చిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు.అచ్యుతాపురం మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అచ్యుతాపురం మండలంలో ప్రత్యేక ఆర్థిక మండలి (యస్ఇజడ్)తో పాటు అనేక పరిశ్రమలు ఉన్న నేపథ్యంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అత్యంత ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అందరూ ఒకే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు.ఈ నెల 30న నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా గ్రామస్థాయిలో విస్తృత ప్రచా రం నిర్వహించాలని కోరారు. ప్రతి యువకుడికి ఉపాధి అవకాశాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. పరిశ్రమలు – యువత మధ్య సమన్వయం పెంచి స్థానిక నిరుద్యోగ సమస్య తగ్గించే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

అచ్యుతాపురంలో 32 చెత్త రిక్షాల పంపిణీ

(అచ్చుతాపురం మే 29 ప్రభాతవార్త):

అచ్చుతాపురం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచ డంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అచ్యుతాపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం 32 చెత్త రిక్షాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛత, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన వసతులు, పరికరాలు అందిస్తూ వారి సేవలకు గుర్తింపు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామాల్లో చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ రిక్షాలు ఉపయోగపడతాయని, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలు కూడా స్వచ్ఛత పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను నెట్ జీరో దిశగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

అనకాపల్లి, మే 29 (ప్రభాతవార్త):

నెట్ జీరో హెల్తీ క్యాంపస్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ సభ్యులు , హార్ట్‌ఫుల్‌నెస్ వాలంటీర్లతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ , సామాజిక సంక్షేమ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన , హరిత కార్యక్రమాల అమలుపై కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో గుంతల తవ్వకం కార్యక్రమాన్ని నిర్వహించి, విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమ పురోగతి, ప్రాజెక్ట్ నవీకరణలు , ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. పాఠశాలల కార్యకలాపాల వల్ల ఉత్పత్తి అవుతున్న కార్బన్ ఉద్గారాలను లెక్కించి, వాటిని తగ్గించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులు పాఠశాలలను నెట్ జీరో దిశగా తీసుకెళ్లేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టరుకు సమర్పించారు. జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, స్థానిక స్వచ్ఛంద సంస్థలు ఇతర భాగస్వాములతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. ఫారెస్ట్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్, శర్వానంద్, వాలంటీర్లు సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు ప్రతీకగా విగ్రహావిష్కరణ

(అచ్చుతాపురం, మే 29, ప్రభాతవార్త):

మునగపాక సామాజిక సమానత్వం, విద్యా హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి యువకుడు ఆచరణలో పెట్టాలని ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు.అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మూలపేట పంచాయితీ గంగాదేవిపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ చూపించిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామాల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

గంగాదేవిపేటలో సీసీ రోడ్లకు శ్రీకారం

(అచ్చుతాపురం, మే 29, ప్రభాతవార్త):

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలోని మునగపాక మండలం మూలపేట పంచాయితీ గంగాదేవిపేట గ్రామ ఎస్సీ కాలనీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) కింద రూ.5.02 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు, యువకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగాదేవిపేటలో శుద్ధజలాల సౌకర్యం ప్రారంభం

(అచ్చుతాపురం, మే 29, ప్రభాతవార్త):

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని మునగపాక మండలం మూలపేట పంచాయతీ గంగాదేవిపేట గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని, ఇంటింటికీ కుళాయిల ద్వారా నీటి సరఫరా వ్యవస్థను స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ పథకం అమలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ప్రత్యేక దృష్టి

(అచ్చుతాపురం, మే 29, ప్రభాతవార్త):

అచ్చుతాపురం మండలం మోసయ్యపేట– గాజువాక బైపాస్ రోడ్డులో ఉన్న చికెన్ దుకాణాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, డ్రైనేజీల పనితీరును స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రజారోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డ్రైనేజీలను ఎప్పటి కప్పుడు శుభ్రపరచి, మురుగు నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.ప్రాంతంలో పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్లపై మురుగునీరు వదిలితే కఠిన చర్యలు

పెండింగ్ ఆర్అండ్‌బీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు

(అచ్యుతాపురం , మే 29, ప్రభాతవార్త):

అచ్యుతాపురం ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లపై మురుగునీటిని వదిలే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలోని అచ్యుతాపురం––చోడపల్లి, తిమ్మరాజుపేట–హరిపాలెం మార్గాల్లో శుక్రవారం సాయంత్రం ఆయన అధికారులతో కలిసి స్వయంగా నడుచుకుంటూ వెళ్లి ఆర్అండ్‌బీకి సంబంధించిన పెండింగ్ పనులను పరిశీలించారు.పరిశీలన సందర్భంగా రహదారుల వెంట ఉన్న కొన్ని అపార్ట్మెంట్లు, హోటళ్ల నుంచి డ్రైనేజీ నీరు నేరుగా రోడ్డుపైకి వదిలిపెట్టడాన్ని గమనించిన ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి, రహదారి భద్రతకు భంగం కలిగించే ఇటువంటి చర్యలు సహించబోమని హెచ్చరించారు. వెంటనే సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రహదారి విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ, పెండింగ్ అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత, రహదారి పరిరక్షణలో బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కఫ్తాన్ భలే కంఫర్ట్ !

ఫ్యాషన్ ఫ్యాషన్

బయట ఎండలు దంచేస్తున్నాయ్. ఈ ఉక్కబోతకు వదులు దుస్తుల్లో ఉండే సౌకర్యం.. దేన్లోనూ ఉండదు కదా! మరి బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు టాప్‌లూ, లెగ్గింగ్‌లూ ఒంటికి బిగుతుగా అనిపిస్తాయి. అవే వదులు దుస్తులు వేసుకుంటే కంఫర్ట్‌గా ఉంటాయి. పైగా శుభకార్యాలు ఏమైనా వచ్చినా పట్టు చీరలూ, ఓణీలాంటివి ఈ సీజన్‌లో అసౌకర్యంగా ఉంటాయి. ఇలాంటప్పుడు కఫ్తాన్ దుస్తులే ఫ్యాషన్. రకరకాల డిజైన్లలో, వదులుగా, సౌకర్యంగా ఉండే ఈ కఫ్తాన్ ఫ్యాషన్ ఎప్పటికీ ట్రెండే.అందుకే నేటితరం అమ్మాయిలు అటు ఇష్టం. ఇటు సౌకర్యానికే తగ్గట్టు వీటికే ఓటేస్తున్నారు. ట్రెండీగా, ఫ్యాషనబుల్‌గా కనిపించాలనుకుంటే వింటేజ్ స్టైల్ కొంచెం పాష్‌గా, అధునాతనంగా మెరవాలనుకున్నప్పుడు మ్యాక్సీను ఎంచుకుంటే సరి. గ్లామ కనిపించాలనుకున్నప్పుడు ఆఫ్ షోల్డర్ డిజైన్ సరిగ్గా నప్పుతుంది. మీరు కనుక కొంచెం ఎత్తు తక్కువ. ఉంటే, అలాంట ప్పుడు మిడీ కఫ్తాన్ డ్రెస్ ఉత్తమ ఎంపిక షార్ట్ డ్రెస్‌లో మీరు ఎత్తుగా కనిపిస్తారు. ఫ్యాషనబుల్ గానూ, ఆకర్షణీయం గానూ ఉంటారు

గ్లోబల్ ఫ్యాషన్ ఐకాన్ భవిత

అంతర్జాతీయ ఫ్యాషన్ ప్రపంచంలో హైదరాబాద్‌కు చెందిన 26 ఏళ్ల తెలుగు యువతి భవిత మండవ, అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.

ప్రతిష్ఠాత్మక ఫోర్బ్స్ '30 అండర్ 30' ఆసియా జాబితాలో చోటు దక్కించుకుని దేశానికి గర్వకారణంగా నిలిచారు. ఆసియా ఖండంలోని యువ పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులతో కూడిన ఈ జాబితాలో భవితకు స్థానం లభించింది.'రైజింగ్ టాలెంట్స్' కేటగిరీలో భవితను ఫోర్బ్స్ ఎంపికైంది తెలుగు కుటుంబంలో జన్మించిన భవిత, హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో ఆర్కిటెక్చర్ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత విద్య కోసం న్యూయార్క్‌లోని టాండన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీలో చేరారు. అతి తక్కువ కాలంలోనే ఆమె అంతర్జాతీయ వేదికలపై మెరిశారు. గత డిసెంబర్‌లో ప్రముఖ లగ్జరీ బ్రాండ్ షానెల్ మెటియర్స్ డి'ఆర్ట్ కలెక్షన్‌ను ప్రారంభించిన తొలి భారతీయ మోడల్‌గా చరిత్ర సృష్టించారు. ఆమె ప్రతిభకు ముగ్ధురాలైన షానెల్, మార్చి 2026లో ఆమెను తమ హౌస్ అంబాసిడర్‌గా నియమించుకుంది. ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన మెట్ గాలా ఈవెంట్‌లో ఆమె పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఆరోగ్య భాగ్యం: ముల్లంగితో ప్రయోజనాలు

ముల్లంగిలోని మెథనాల్ వల్ల బరువు తగ్గి స్థూలకాయం తగ్గుతుంది. హైపోపెన్సిల్ ప్రభావం వల్ల హై.బి.పి తగ్గుతుంది. పచ్చి ముల్లంగి తినడం వల్ల, ముల్లంగి పేస్ట్ మొలలపైన పూయడం వల్ల లేదా ముల్లంగి రసం+తేనె తినడం వల్ల మొలలు, మొలల నుండి రక్తస్రావం కారడం తగ్గుతుంది. ముల్లంగి జ్యూస్ కామెర్లు కాలేయం వ్యాధులకి పనిచేస్తుంది. ఇది హెపటోటాక్సిన్స్‌కి ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ముల్లంగి శరీరంలో వేడిని కల్గించి సంతానోత్పత్తి శక్తిని పెంచుతుంది. వీర్య వృద్ధిని కల్గిస్తుంది. ముల్లంగిలోని అనోటోసియనిన్లు వల్ల తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కల్గి ఉండడం వల్ల గ్లూకోజ్ శోషణని తగ్గించి రక్తంలో చక్కెరస్థాయిల్ని తగ్గించి చక్కెర నిరోధకత, నిర్వహణకు ఉపయోగపడుతుంది. ఆంటి కేన్సర్ ఏజెంట్‌గా కోలన్, కడుపు, ప్రేవులు, నోరు, కిడ్నీ కేన్సర్ల నిరోధకతకుపయోగపడుతుంది. థైరాయిడ్ హార్మోన్స్ వాటి సమ తుల్యతకు ముల్లంగి ఎంతగానో ఉపయోగపడుతుంది. కడుపునొప్పి, మంట, మలబద్ధకం, కడుపుబ్బరం వంటి గ్యాస్ట్రిక్ వ్యాధులు తీవ్రతని తగ్గించి, జీర్ణక్రియ శోషణ నియంత్రణలో ఉపయోగపడుతుంది. ముల్లంగిలోని ఫైబర్ వల్ల మలవిసర్జన సులభతరం అయి ప్రేవుల ఆరోగ్యానికుపయోగపడు తుంది. కిడ్నీలో స్టోన్స్ ఏర్పడకుండా, క్రియాటిగ్, యూరియాలు తగ్గించి మూత్రపిండాల ఆరోగ్యానికి తోడ్పడుతాయి. ముల్లంగిలోని సల్ఫర్ సమ్మేళనాల వల్ల విరేచనాలు అతి సారవ్యాధిని తగ్గించి కడుపులోని పురుగుల్ని నయం చేస్తుంది. ముల్లంగి విత్తనాలకి వెనిగర్ కలిపి చర్మంపై వచ్చే బొల్లి వ్యాధికి అప్లై చేస్తే తగు ఫలితం ఉంటుంది. కంది రీగలు, తేనెటీగలు కుట్టినచోట ముల్లంగి రసం అప్లై చేస్తే తగు ఫలితం ఉంటుంది. ముల్లంగి రసంలోకి నల్ల ఉప్పు జీలకర్ర మిరియాలపొడి కలిపి త్రాగితే దగ్గు, ఎలర్జీలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్. జ్వరం, కఫం తగ్గుతుంది. ముల్లంగిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రకోశ ఇన్ఫెక్షన్స్ తగ్గి మూత్ర సమస్యలూ, మంట, వాపు అదుపులో ఉండి వ్యర్థాలుండే మూత్రం ద్వారా వెళ్లిపోయే లా చేస్తుంది. ముల్లంగి గుజ్జుకాని, ముల్లంగి రసంలో నువ్వుల నూనె కలిపి చర్మానికి రాసినప్పుడు చర్మంపై వచ్చే దురదలు, మంటలు, మురికి, పచ్చలు పోయి చర్మం సౌందర్యం ఇనుమడిస్తుంది.

జాగ్రత్తలు : ముల్లంగిని మితంగా తీసుకోవాలి. ఎక్కువగా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక సైడ్ఎఫెక్ట్స్ కల్గుతాయి. ఇవి కొందరిలో కన్పించవచ్చు. వికారం, లోబి.పి. డీ హైడ్రేషన్, థైరాయిడ్ క్రియాశీలత తగ్గడం, హైపో థైరాయిడిజమ్, హార్మోన్ స్రావం తగ్గుతుంది. ముల్లంగిలోని అధిక పీచు వల్ల అతిసారం, పొత్తి కడుపు నొప్పి, వాంతులు, వికారం, హైపోగ్లైసీమియా వస్తుంది. గర్భధారణ సమయంలో ముల్లంగి ఎక్కువగా తినరాదు. దీనిలో హిస్టమిన్ లెవల్స్ తక్కువగా ఉంటాయి. కాబట్టి అరుదుగా కొందరిలో ఎలర్జీ వస్తుంది. రాష్, దద్దుర్లు అంజియోడిమా, క్రాంప్స్, పొట్ట ఉబ్బరం, పెదవుల వాపు వస్తుంది. పిల్లలకి ముల్లంగి తురుము మెత్తగా ఉడికించి నలిపి తీసుకోవాలి. ముల్లంగిని సాధ్యమైనంత వరకు రాత్రిపూట తినకుండా ఉంటేనే మంచిది. ఎందుకంటే దీని వల్ల మూత్రవిసర్జన జరిగి నిద్రా భంగం అవుతుంది. గర్భిణీలు పిత్తాశయంలో రాళ్ళు ఉన్నవారు, వాతరోగులు వీటిని తీసు కోకుండా ఉంటేనే

మంచిది. ముల్లంగికి విరుగుడుగా తేనె, జీల కర్ర, ఉప్పు, వెనిగర్ ఆవాల్ని వాడ వచ్చు. రంగు మారినా, జిగటగా ఉన్న, కుళ్లిన నల్లని గోధుమ రంగు మచ్చలుండే ముల్లంగిని తినరాదు. గ్యాస్ ట్రబుల్, ఆసిడ్ రిఫ్లెక్స్. ప్రేవుల సమస్య ఉంటే పచ్చివి తినరాదు. దీన్ని బెండ కాయతో, అరెంజెస్, దోసకాయ, టీతో తీసుకోరాదు. రెండింటికి మధ్య అరగంట నుండి గంట వ్యవధి ఉండాలి. జ్వరం, వళ్ళు నొప్పులు, శారీరక శ్రమ చేయనివారు మితంగా తీసుకోవాలి. ఆపరేషన్స్‌కి రెండు వారాల ముందు తర్వాత తినరాదు ముల్లంగి రసంని ఖాళీ కడుపుతో త్రాగవచ్చు. వాడి పోయిన ముల్లంగి ఆకులు, కాండం వేర్లపై పగిలిన చర్మం ఉన్న ముల్లంగులు ముదిరి లెక్క. ముల్లంగి పెరుగు, కాకర కాయతో కలిపి తినరాదు. ముల్లంగి తిన్న వెంటనే సిట్రస్ పండ్లు తినరాదు, కొందరిలో తిన్నతర్వాత తెల్ల మచ్చలు, కడుపు నొప్పి, గ్యాస్ ట్రబుల్ రావచ్చు. వండిన ఆహారంతో పచ్చికూర గాయల్ని తినరాదు. తింటే జీర్ణకోశ సమస్యలు వస్తాయి.

డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ప్లాస్టిక్‌తో ముప్పు

ప్లాస్టిక్ వినియోగం విషయంలో చాలామందికి ఈ సందేహం ఉంటుంది. ప్లాస్టిక్, క్యాన్సర్ మధ్య గల సంబంధాన్ని పరిశీలిస్తే.. ప్లాస్టిక్ తయారీ వాడే రసాయన సమ్మేళనాలు ఇందుకు కారణమవుతుంటాయి. ప్లాస్టిక్ తయారీ పరిశ్రమల్లో ఈ సమ్మేళనాలు గ్యాస్ రూపంలో బయటకు వస్తాయి. వాటిని పీల్చినప్పుడు కొంత ప్లాస్టిక్ కరిగి జీర్ణకోశంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి, ఫుడ్ గ్రేడ్ కాని ప్లాస్టిక్ వస్తువుల్లో వేడి పదార్థాలను పెట్టకపోవడం, అవెన్‌లో పెట్టి వేడి చేయకపోవడం, అలాంటి వస్తువులను వాడకపోవడం మంచిది. అలాగే క్యాన్సర్‌ను కారణమయ్యే రసాయ నాలను విడుదల చేసే పరిశ్రమలకు దూరంగా ఉండడం అన్ని రకాలుగానూ మంచిది. ఏ రకంగా అయిన సర్వే ప్లాస్టిక్ వినియోగానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉన్నప్పుడే ఇటు క్యాన్సర్ అటు ఇతర ఆర్యోగాల ముప్పును తగ్గించుకోవచ్చు.

బీట్‌రూట్ ఖర్జూరం హల్వా

కావాలసినవి : బీట్‌రూట్ రసం-కప్పు, ఖర్జూరం-10 (వేడి నీళ్లల్లో కడిగి..కాసేపు నానబెట్టి, గుజ్జులా చేసుకోవాలి) పంచదార- పావు కప్పుపైనే, నెయ్యి-పావు కప్పు, ఏలకులు 2 . జీడి పప్పు-15 పైనే ఫుడ్‌కలర్- కొద్దిగా, ముందుగా స్టవ్ ఆన్

చేసుకుని.. మంట చిన్నగా పెట్టుకోవాలి. కళాయి వేడికా గానే.. 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేసుకుని.. అందులో జీడిపప్పు దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అనంతరం కళాయిలో ఇంకాస్త నెయ్యి వేసి.. ఖర్జూరం గుజ్జు వేసుకుని తిప్పుతూ ఉండాలి. మధ్యమధ్యలో నెయ్యి వేసుకుంటూ బాగా కలపాలి. తర్వాత సరిపడా పంచదార, బీట్‌రూట్ రసం, ఫుడ్ కలర్ వేసి చిన్నగా గరిటెతో తిప్పుతూ ఉడికించు కోవాలి. మళ్లీ కొద్దిగా నెయ్యి వేసుకుని తిప్పాలి ఏలకులు, జీడిపప్పు వేసుకుని కలపాలి. మిగిలిన నెయ్యి మొత్తం వేసుకుని. తప్పుతూ దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ లోపలంతా నెయ్యిరాసి..ఆ మొత్తం మిశ్రమాన్ని..దానిలోకి తీసుకోవాలి. కాస్త చల్లారాక నచ్చిన షేప్‌లో కట్ చేసుకుంటే సరిపోతుంది.

తెర

'ఇట్లు అర్జున' ఫస్ట్ సింగిల్ 'హాయ్ రే' పాట

స్టార్ డైరెక్టర్ వెంకీ కుడుముల తన నిర్మాణ సంస్థ వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తొలి చిత్రం 'ఇట్లు అర్జున' 'న్యూ గై ఇన్ టౌన్' అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, మహేష్ఉప్పల దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌తోనే మంచి బజ్ క్రియేట్ చేసింది అనౌన్స్‌మెంట్ వీడియో, ప్రోమోతో అంచనాలు పెంచిన మేకర్స్, తాజాగా ఫస్ట్ సింగిల్ హాయ్ రేను విడుదల చేస్తూ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన ఈ పాట యూత్‌ఫుల్ ఎనర్జీతో, క్యాచీ ట్యూన్‌తో ఆకట్టుకుంటోంది. ఎస్. థమన్ ఈ పాటను స్ట్రాంగ్ ఎలక్ట్రానిక్, హిప్‌హాప్ బీట్స్‌తో ఫాస్ట్ పేస్డ్ రిథమ్ నంబర్‌గా కంపోజ్ చేశారు. ట్రెండీ రిథమ్స్‌తో పాటు క్లాసికల్ టచ్, బ్రైట్ ఇన్‌స్ట్రు మెంటేషన్ పాటకు మోడ్రన్ సోల్‌ఫుల్ ఫీల్ తీసుకొచ్చాయి. అనిరుధ్ రవిచందర్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాఫ్ట్ ఎమోషన్స్ నుంచి హై ఎనర్జీ హుక్స్ వరకు ఆయన వాయిస్ పాట మూడ్‌ను మరింత ఎలివేట్ చేసింది. ప్రోమోలో ఛాలెంజింగ్ పాత్రతో ఆకట్టుకున్న అనీష్, 'హాయ్ రే' పాటలో మరో కొత్త కోణాన్ని చూపించాడు. ముఖ్యంగా డ్యాన్స్‌లో తన నేచురల్ ఫ్లో, క్లీన్ మూవ్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకు న్నాడు. హిప్‌హాప్ స్టైల్‌లో ఆయన చేసిన డ్యాన్స్ విజువల్‌గా ఫ్రెష్ ఫీల్ ఇస్తోంది. థమన్ ఎనర్జిటిక్ కంపోజిషన్, అనిరుధ్ మ్యాజికల్ వాయిస్, అనీష్ స్టైలిష్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ కలిసి 'హాయ్ రే'ను ఇన్‌స్టంట్ లైకబుల్ ఫస్ట్ సింగిల్‌గా నిలబెట్టాయి.

'రోమాంచకం' మూవీ టైటిల్ పోస్టర్ రిలీజ్

అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ రూపొందించిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ పై తన సోదరుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ప్రతి చిత్రాన్ని నిర్మిస్తున్నారు ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా. ఈ సెన్సేషనల్ బ్రదర్స్ ఒక యంగ్ టీమ్ తో సినిమా ప్రొడ్యూస్ చేస్తున్నారంటే ఆ ప్రాజెక్ట్ తప్పకుండా మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తుంది, అందరిలో అంచనాలు పెంచేస్తుంది. అలాంటి క్రేజీ సినిమానే 'రోమాంచకం' సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని సందీప్‌రెడ్డి వంగా సమర్పిస్తుండగా, ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. 'రోమాంచకం' సినిమా టైటిల్ పోస్టర్ ఈ రోజు రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ మనసుకు హత్తుకునే ఫీల్ తో యూత్ ఫుల్ వైబ్స్ తో ఆకట్టుకుం టోంది. ఈ సినిమా లవ్, ఫన్, బ్యూటిఫుల్ ఎమోషన్స్ ఉన్న ఒక ఫ్రెష్ ఎంటర్ టైనర్ అనే ఇంప్రెషన్ టైటిల్ పోస్టర్‌తో కలుగు తోంది. ఈ చిత్రానికి పెట్టిన ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్ లైన్ ఆసక్తి కలిగిస్తోంది. ఈ సరికొత్త కథకు సుమంత్ ప్రభాస్, అనంతిక జంట మరింత ఫ్రెష్ నెస్ తీసుకొస్తున్నారు. ఎంతోమంది యంగ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్న 'రోమాంచకం' సినిమా ఒక ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతోంది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ వెల్లడించనున్నారు.

'పెద్ది' థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా

రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన గ్లింప్స్, రెండు చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది.

ఢిల్లీ ప్రెస్ మీట్ లో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా కోసం మేమంతా ఎంతో నిజాయితీగా పనిచేశాం. అంకితభావం కలిగిన దర్శకుడు బుచ్చిబాబు గారు, నిర్మాత సతీష్ గారు, లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ గారు, బోమన్ ఇరానీ గారు, దివ్యేందు ఇలా అద్భుతమైన టీమ్‌తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా అనిపించింది. హీరోయిన్ జాన్వి కపూర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నేను చాలా అద్భుతమైన పాత్ర చేశాను. డైరెక్టర్ బుచ్చిబాబుఆ క్యారెక్టర్‌ను చాలా చక్కగా డిజైన్ చేశారు. బోమన్ ఇరానీ మాట్లాడుతూ..

రామ్ చరణ్ అమేజింగ్ స్టార్. ఆయన డాన్స్, ఎనర్జీ అన్నీ అద్భుతంగా ఉంటాయి.

'దీవాన' 'తెల్లపోరి...' లిరికల్ సాంగ్ విడుదల

'దీవాన' వన్ సైడ్ లవ్ స్టోరీ లో ఉన్న మ్యాడ్ నెస్ ప్రేక్షకులకు ఆకట్టుకునేలా చూపించబోతోంది. "దీవాన' సినిమా ఇప్పటికే మ్యూజికల్‌గా సక్సెస్ అవుతోంది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఇది ప్రేమా .. ఇది ప్రేమా.. ఛాట్ బస్టర్ కాగా..ఇప్పుడు ఎనర్జిటిక్ టీజింగ్ సాంగ్ 'తెల్లపోరి...'ని మేకర్స్ రిలీజ్ చేశారు.తెల్లపోరి...' పాటను సంగీత దర్శకుడు ఈశ్వర్ చంద్ స్వరపర్చి, సాహిత్యాన్ని అందించి పాడటం విశేషం. ఈ పాటకు ది క్రింజ్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ అనే క్యాప్షన్ మంచి జస్టిఫికేషన్ ఇస్తోంది. ఈ పాట ఎలా ఉందో చూస్తే తెల్లపోరి, నా తెల్లపోరి బల్లి కంటే తెల్లగుంటది..తెల్లపోరి, నా తెల్లపోరి బల్లి కంటే తెల్లగుంటది., మెత్తమెత్త బుగ్గలు, పందిపిల్ల పెదవులు, గింతకంటే క్యూటు పిల్ల యాడ ఉంటది, బ్రష్ చేస్తున్నా, ఫ్లష్ చేస్తున్నా, గా పిల్ల మొఖమే తిరుగుతుంటది, నా బండి మీద స్టిక్కర్ ఆమె పేరు మీదే, పాస్ వర్డ్ నెంబర్ అంటే ఆమె బర్త్ డే, ఇంతమంచి ఫీలింగ్ కావాలనంటే లవ్ లోనే శాతనైతదే.. అంటూ ఫన్నీగా ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. పాటలోని కాన్సెప్ట్‌లకు యాప్ట్ అయ్యేలా డిజైన్ చేసిన కొరియోగ్రఫీ, డిఫరెంట్ లొకేషన్స్ లో చేసిన పిక్చరైజేషన్ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలుస్తున్నాయి. ఈ వన్ సైడ్ లవ్ స్టోరీ ఇప్పటికే సాంగ్, టీజర్ వంటి ప్రమోషనల్ కంటెంట్ తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. "దీవాన" సినిమా టీజర్, సాంగ్స్ సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుంటు న్నాయి. యూత్ ఆడియెన్స్ లో "దీవాన" సినిమా పట్ల మంచి క్రేజ్ ఏర్పడుతోంది. ఈ చిత్రాన్ని అర్వ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తు న్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో మణిమేగలై మరియు దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు.

'సిగ్మా' జూలై 31న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్

లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'సిగ్మా చిత్రం ప్రపంచ వ్యాప్తంగా జూలై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. అనౌన్స్మెంట్ నాటి నుంచే సినీ వర్గాల్లో, ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా, టీజర్‌కు అద్భుతమైన స్పందన రావడంతో మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. టీజర్ ఇప్పటికే 20 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి సినిమాపై అంచనాలను పెంచింది. లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కె.ఎం తమిళ్ కుమరన్ మాట్లాడుతూ.. 'జూలై 31న 'సిగ్మా' ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉంది. సినిమా అద్భుతంగా వచ్చింది. ప్రేక్షకులకు ఇది ఒక కొత్త సినీ అనుభూతిని అందిస్తుందని నమ్ముతున్నాం. దర్శకుడు జేసన్ సంజయ్ మాట్లాడుతూ.. 'సిగ్మా' నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైన ప్రయాణం. నా విజన్‌ను నమ్మి, ప్రతి దశలోనూ అండగా నిలిచిన లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. భారీ స్థాయిలో రూపొందిన ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అంబుదాసన్, యోగ్ జాపీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

'ది రెడ్ బ్యాగ్' హీరోయిన్ పోస్టర్ రిలీజ్..

డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్‌తో కొత్త నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి, మెమరీ మేకర్స్ బ్యానర్ మీద 'ది రెడ్ బ్యాగ్' అనే సినిమాని నిర్మిస్తున్నారు. బ్యాగ్ చుట్టూ తిరిగే ఈ మూవీకి రవి కుమార్ సీరపు కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఈ చిత్రంలో కబీర్ సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక, స్నేహా సింగ్, ఆకాంక్ష, ఈషాన్ శంకర్, అవినాష్ బదల్, భార్గవి తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. రీసెంట్‌గా రాశీ పాత్రకు సంబంధించిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా హీరోయిన్ రాధ్య పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆమెను చూపించిన తీరు, గన్ను పట్టుకున్న విధానం, చేతిలో ఉన్న ఆ వస్తువు ఇలా అన్నీ హైలెట్ అవుతున్నాయి. పవర్ ఫుల్ లుక్‌లో రాధ్య అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తొలి సినిమానే అయినా, నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి శేఖర్ మోపురి సంగీతమందించగా.. ప్రియేష్ గురుసామి కెమెరామెన్‌గా, శివ శర్వాని ఎడిటర్‌గా పని చేశారు. త్వరలోనే టీజర్‌తో మూవీపై మరింత బజ్ క్రియేట్ చేయనున్నారు.

30-5Pg6exHMNWJQE.qxd OKo/p:30-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1

మెట్లపూజలు నిర్వహిస్తున్న భక్తులు

దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి, మే 29 ప్రభాతవార్త: దుర్గమ్మని దర్శించుకోడానికి శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా చైర్మన్ రాధాకృష్ణ, ఇఒ వికె శీనా నాయక్, పాలకమండలి సభ్యులు చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి హరిబాబు తమ కుటుంబం తరఫున రూ.1,01,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

దుర్గమ్మ సేవలో విఐపిలు: దుర్గమ్మని శుక్రవారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి హరిహర నాద శర్మ, చత్తీస్‌ఘడ్ ప్రధాన న్యాయమూర్తి రమేష్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి ఎస్.సవిత దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

చత్తీస్‌గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేష్‌కుమార్ సిన్హాకి, ఏపి హైకోర్టు జడ్జి హరిహరనాథశర్మకి దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

మహానాడులో టిడిపికి భారీగా విరాళాలు

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ మహానాడు వైభవంగా జరిగింది. అయితే ప్రతి ఏడాది నిర్వహించే మహానాడును ఈ ఏడాది పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన మహానాడు గురువారం ముగిసింది. అయితే ప్రతి ఏడాది మాదిరిగానే మహానాడులో పలువురు నేతలు పార్టీకి విరాళాలు అందజేశారు. ఈ ఏడాది కూడా టిడిపికి మహానాడు సందర్భంగా భారీగా విరాళాలు అందాయి. రెండు రోజులప ఆటు నిర్వహించిన మహానాడులో టిడిపి రూ.25.61 కోట్ల విరాళాలు అందాయి. తొలిరోజైన బుధవారం రూ.13.17 కోట్లు వచ్చాయి. పార్టీ నేతలు, కార్యకర్తల అభిమానులు ఈ విరాళాలు అందజేశారు. దాతలు పేర్లను సీఎం చంద్రబాబు మహానాడు వేదికగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.అయితే మహానాడులో అత్యధికంగా విరాళం అందించినవారిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు నిలిచారు. ఒక్క వేమిరెడ్డి దంపతులే రూ.5 కోట్లు విరాళంగా అందించారు. ఈ ఏడాది మహానాడులో అత్యధిక విరాళం అందించింది వీరే, తొలి రోజు అత్యధిక విరాళాలు అందించినవారిలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ.1.50 కోట్లు రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ రూ.1.50 కోట్లు ప్రకటించారు. మంత్రులు టీజీ భరత్ రూ.కోటి, బీసీ జనార్దన్‌రెడ్డి రూ.కోటి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాష్యం రామకృష్ణ రూ.కోటి విరాళం ఇచ్చారు.

కెఎన్‌ఆర్ బ్యాంకు లావాదేవీలపైనా విచారణ

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: గతంలో జగన్‌కు పిఎగా పనిచేసిన కెఎన్‌ఆర్‌కు సంబంధించిన బ్యాంకు ఖాతాలు లావాదేవీలు చేస్తూ అవాక్కవాల్సిందేనని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఎవరి ఖాతాల్లోకి ఎన్ని రూ.కోట్లు వెళ్లాయో ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయని తెలిపారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి4 పథకం ద్వారా పేదలను ఆదుకునేందుకు సిఎం చంద్రబాబు ఆలోచన చేశారని అన్నారు. గొడ్డలి పార్టీకి కూడా ఒక పి4 ఉందని, అదే పవన్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్‌షిప్ అని ఎద్దేవా చేశారు. అడ్డగోలుగా ఆస్తులు సంపాదించడం. ఖజానాలో సొమ్ములు నింపుకోవడమే గొడ్డలి పార్టీ పి4. పవన్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్‌షిప్ ద్వారా అనేక మంది లబ్ధిపొందారు. కెఎన్‌ఆర్ భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతా పరిశీలిస్తే రూ.20 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఒక సాధారణ పీఏ అర్ధాంగి బ్యాంకు ఖాతాలోకి రూ.20 కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలి. తిరుపతి, జగ్గయ్యపేట, దర్శి, బోగాపురం ప్రాంతాల్లో ఎకరాలకు ఎకరాలే ఉన్నాయి. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, కడప, తిరుపతిలో హైక్లాస్ అపార్టుమెంట్లు, విల్లాలు ఉన్నాయి. ఆంధ్రా తెలంగాణ, కర్ణాటకలో ఆస్తులు విస్తరించాయి. జర్నలిస్టుగా ఉంటూ చిన్న వ్యాపారాలు చేసి సంపాదించారని బుకాయిస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని సీనియర్ జర్నలిస్టులు వందలమంది ఉన్నారు. సాధారణ పిఎగా ఉన్న వ్యక్తి ఇన్ని కోట్లు బంగారం ఎలా సంపాదించారు. రూ.కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారని బుకాయిస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని సీనియర్ జర్నలిస్టులు వందలమంది ఉన్నారు. సాధారణ పిఎగా ఉన్న వ్యక్తి ఇన్ని కోట్లు బంగారం ఎలా సంపాదించవచ్చో నేర్పించేందుకు కెఎన్‌ఆర్ ట్రైనింగ్ సెంటర్ పెట్టుకోవచ్చు అని పట్టాభి విమర్శించారు.

విద్యార్థుల భద్రతకోసం వసతి గృహాల్లో సిసికెమెరాలు

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



విద్యార్థులను సత్కరిస్తున్న మంత్రి

విజయవాడ, మే 29 ప్రభాతవార్త: ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థినీవిద్యార్థుల భద్రత కోసం వసతి గృహాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజ నేయస్వామి తెలిపారు. ఇటీవల వెల్లడైన ఇంటర్, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయం వసతి గృహాల్లోని విద్యార్థులకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం సన్మానం చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. వసతి గృహాల్లో మెరుగైన వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బిసి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చటమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల సహకరి స్తున్నట్లు చెప్పారు. వెనుకబడిన సామాజికవ ర్గాలకు చెందిన పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు మంత్రి వివరించారు. వసతి గృహాల్లో శానిటేషన్, నాణ్యమైన ఆహారం, వసతుల మెరుగుదలపై ప్రతివారం ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహిసు_న్నట్లు తెలిపారు. నారా లోకేష్ ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ఫలితంగా గురుకులాలు, హాస్టళ్ళలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని మంత్రి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.53లక్షల మంది ఎస్సీ విద్యార్థులుకు రూ.917కోట్లు, 2.51 లక్షల మంది ప్రిమెట్రిక్ విద్యార్థులకు రూ.320 కోట్లు విడుదల చేసినట్లు తెలియచేసారు. విద్యార్థుల భద్రత కోసం వసతి గృహాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేయటంతో పాటు శానిటేషన్ కోసం అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ, ఆరోగ్యపరిరక్షణకోసం ఆధునిక సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి వివరించారు. ఐఐటి, నీట్ కోచింగ్ కేంద్రాల సంఖ్యను 10కు పెంచి కొత్తగా ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈఏడాది 187మంది విద్యా ర్థులు వివిధ జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారని మంత్రి డోలా వివరించారు. ఈసందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదుబహుమతులు, మోమెంటోలు అందించి సత్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యా యులను సత్కరించారు. ఈకార్యక్రమంలో సాంఘీక గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి యం.యం.నాయక్, ఏపిఎస్‌డబు ్ల్యఆర్‌ఈఐఎస్ కార్యదరర్శి ప్రసన్నవెంకటేష్, సాంఘీక సంక్షేమశాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి చేతికి

- 570 మొబైళ్లను బాధితులకు అందజేసిన పోలీసులు

నెల్లూరు క్రైం, మే 29 ప్రభాతవార్త: పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో పనిచేస్తోందని జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరీకి గురైన రూ.1 కోటి 14 లక్షల విలువ గల 570 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు స్వయంగా అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు తొమ్మిది విడతలలో మొత్తం 5010 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు వెల్లడించారు. వీటి విలువ సుమారు రూ.10 కోట్లు ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఈఐఆర్ పోర్టల్ ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. జిల్లా సైబర్ క్రైమ్ బృందం, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న మొబైల్ ఫోన్లను కూడా ట్రేస్ చేసి బాధితు లకు తిరిగి అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యక్తి జీవితంలో మొబైల్ ఫోన్ కీలక సాధనంగా మారిందని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ సేవలు, విద్య, ఉద్యోగాలు, వ్యాపార కార్యకలాపాలు అన్నీ మొబైల్ ఫోన్ ద్వారానే జరుగుతున్నాయని చెప్పారు. ఫోన్ పోగొట్టుకున్నప్పుడు ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతారని, అలాంటి ప్రతి బాధితుడికి అండగా నిలవడమే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఐఎంఈఐ నంబర్, మొబైల్ కొనుగోలు బిల్ లేదా బాక్స్, గుర్తింపు కార్డు, కంప్లైంట్ కాపీ, ఓటిపి కోసం కొత్త మొబైల్ నంబర్ వంటి వివరాలతో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల్లో తక్కువ ధరలకు మొబైల్ ఫోన్లు అమ్మే వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బిల్లులు లేకుండా విక్రయించే మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయవద్దని, సెల్‌ఫోన్ దుకాణాల నిర్వాహకులు సరైన ఆధారాలు లేకుండా సెకండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేయరాదని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మొబైల్ విక్రయాలపై సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలని కోరారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడంలో ప్రతిభ కనబరిచిన అన్ని ఎస్‌హెచ్‌ఓ, సైబర్ విభాగం సీఐ యం. పూర్ణ చంద్రరావు, డిసిఆర్బి సీఐ రామారావు తదితర సైబర్, సోషల్ మీడియా బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం కలిగిన పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందం నిరంతరం పనిచేస్తోందన్నారు. తమ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు జిల్లా పోలీస్ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కర్ణాటక మాజీ మంత్రి వెంకటరమణప్ప కన్నుమూత



పావగడ, మే 29 ప్రభాతవార్త: తుమకూరు జిల్లా పావగడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి వెంకట రమణప్ప(80) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. కొద్ది రోజుల క్రితం నుంచి అనారోగ్యంతో ఉన్న వెంకట రమణప్పను చికిత్స కోసం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా ఆసుపత్రిలోనే శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. మాజీ మంత్రి వెంకటరమణప్పకు భార్య శారదమ్మ కూడా ఆరు సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మృతి చెందారు. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ప్రస్తుతం చిన్న కుమారుడు హెచ్‌వి వెంకటేష్ పావగడ ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు. ఇకపోతే.. సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో చేరి పొన్న సముద్రం గ్రామపంచాయతీ మెంబర్ గా, మరదాసనహళ్లి విఎస్ఎస్ఎన్ సొసైటీ అధ్యక్షునిగా పనిచేసి అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీలో గుర్తింపు తెచ్చుకొని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసి పార్టీలో తిరుగులేని నాయకుడిగా తనదైనశైలిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. 1989లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008లో కాంగ్రెస్ పార్టీ నుంచి టిక్కెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి ముఖ్యమంత్రి బి.ఎస్ యడియూరప్ప బిజెపి ప్రభుత్వంలో మొదటిసారిగా మంత్రి పదవి చేపట్టి చిన్న పరిశ్రమల శాఖ, పట్టు పరిశ్రమ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది హెచ్‌డి కుమారస్వామి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ జెడిఎస్ కూటమి ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా కొద్ది నెలలు పనిచేశారు. పావగడ పట్టణంలోని గురుభవన మైదానంలో మాజీ మంత్రి వెంకటరమణప్ప పార్థీవ దేహాన్ని ప్రజలు అంతిమదర్శనం పొందారు. వెంకటరమణప్ప అభిమానులు కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం సొంత గ్రామం హనుమంతుని పల్లిలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. మాజీ మంత్రి వెంకటరమణప్ప మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొంటూ సంతాపాన్ని వ్యక్తపరిచారు. అదే విధంగా మాజీ మంత్రి వెంకటరమణప్ప పార్థీవదేహాన్ని శుక్రవారం సందర్శించి జిల్లా కలెక్టర్ శుభకళ్యాణ్, ఎస్పీ అశోక్‌లతోపాటు జిల్లా, తాలూకా స్థాయి అధికారాలు నివాళి అర్పించి సంతాపాన్ని వ్యక్తపరిచారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లాలో స్వచ్ఛమైన నిర్దిష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ కోరారు. ఓటర్ల జాబితాను స్వచ్ఛంగా నిర్దిష్టంగా రూపొందించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ 2026 భాగంగా 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్ల జాబితా ప్రస్తుత ఓటర్ల జాబితాకి సంబంధించిన ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బిఎల్‌ఓలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితాలోని తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించిన, వేరే ప్రాంతాలకు తరలిపోయిన వారి పేర్లను తొలగించడం ఓటరు జాబితా తయారీ అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకమైన జాబితా రూపకల్పనకు పార్టీలు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో డిఆర్‌ఓ నరసింహులుతో కలిసి జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఇంటింటా సర్వే చేసే బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఇళ్ళ సర్వే, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన, అభ్యంతరాల స్వీకరణ మరియు తుది జాబితా ప్రచురణ తేదీల గురించి పార్టీలకు వివరించడం జరిగింది. ఫారంలు సమర్పించిన ఓటర్లందరూ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుంద న్నారు. ప్రజాస్వామ్యం బలోపేతం కోసం ఓటర్ల జాబితాల స్వచ్ఛతను కాపాడడం కోసం ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేద్దామన్నారు. అందరి సమన్వయంతో ఓటర్ల జాబితా కోసం కృషిచేస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.

ఇవిఎంల గోడౌన్ తనిఖీ

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లాకు సంబంధించి ఇవిఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24గంటలూ నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లాలోని రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, సిడబ్ల్యుసి గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఇవిఎం యంత్రాలు బియులు, సియులు, వివి ప్యాట్‌లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. ఇవిఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి ్మ, రేణిగుంట తహసిల్దార్ శ్యాంప్రసాద్, పవన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలబెడదాం'

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లాను అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి అన్ని శాఖలు కలిసి కట్టుగా కృషి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి నరసింహులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో శుక్రవారం మధ్యాహ్నం అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతీ ఒక్కరి సమిష్టి కృషితో జిల్లాలో నిరక్షరాస్యత నిర్మూలించవచ్చు అన్నారు. తిరుపతి జిల్లాలో ఈ ఏడాది మొత్తం 86,345 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం అని, దీనికి అన్ని శాఖల సహకారం అందించాలన్నారు. జిల్లా అభివృద్ధికి నిరక్షరాస్యత ఒక పెద్ద అవరోధంగా మారిందని దానిని అధిగమించే అందుకు డ్వాక్రాసంఘాలలో, ఉపాధి హామీ నిరక్షరాస్యులను ప్రతీ మహిళను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జూన్ 30 వరకు నిరక్షరాసులను వాలంటీర్లను గుర్తించి అక్షర ఆంధ్ర యాప్‌లో నమోదు చేస్తారు. జులైలో తరగతులు ప్రారంభించి మార్చి 2027 వరకు నిర్వహించనున్నారు. వయోజనులకు చదవడం, రాయడంతో పాటు చరవాణి వినియోగం, బ్యాంకు లావాదేవీలు, సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, డిజిటల్ లావాదేవీలు, చట్టాలు ఆరోగ్యంపై అవగాహనతో పాటు ప్రజాప్రయోజనకర యాప్‌ల పై అవగాహన కల్పించేలా బోధించనున్నారు. అక్షరాంధ్ర ఉల్లాస్ పథకాన్ని విజయవంతం చేయడం లక్ష్యం అక్షరాంధ్ర యాప్‌లో పేర్లు నమోదును ప్రారంభించాం క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందికి అవగాహన సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇస్తామని వయోజన విద్య నోడల్ ఆఫీసర్ ఎన్.ప్రసాద్ తెలిపారు.

దెబ్బతిన్న విద్యుత్ లైను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, కడప జిల్లాల్లో గురువారం రాత్రి బలమైన గాలి, వర్షం కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కడప జిల్లాలోని కొండాపురం, మైదుకూరు, మైలవరం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు గ్రామీణ, దువ్వూరు, రాజుపాలెం, చాపాడు మండలాల్లోని 28 గ్రామాల్లోనూ, నెల్లూరు జిల్లాలోని కావలి గ్రామీణ, కొండాపురం, కోవూరు, ముత్తుకూరు, జలదంకి, దగదర్తి, అల్లూరు మండలాల్లోని 15 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలియజేశారు. బలమైన గాలి, వర్షం కారణంగా ఈ రెండు జిల్లాల్లో 26 ఫీడర్లు, 114 కిలోమీటర్ల మేరకు విద్యుత్ లైన్లు, 213 స్తంభాలు, 131 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయన్నారు. తద్వారా ఈ రెండు జిల్లాల్లో 19 మండలాలల్లోని 35 గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, ఆయా సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు.

దళిత, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి

- ఒంగోలులో బికెఎంయు జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా

ఒంగోలు (కలెక్టరేట్), మే 29 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, పేద వర్గాలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, వారికి తగిన రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బికెఎంయు) జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా విమర్శించారు. ఒంగోలులో జరిగిన బీకేఎంయూ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మణిపూర్ సహా పలు రాష్ట్రాల్లో గిరిజనులు, మహిళలపై జరిగిన ఘటనలు ఆందోళనకరమని పేర్కొన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల తీవ్రంగా పెరిగాయని, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని అన్నారు. కేవలం ఉచిత బియ్యం పంపిణీతో పేదరికం నిర్మూలన సాధ్యంకాదని, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల వల్ల ప్రజలపై అదనపు భారం పడుతోందని విమర్శించారు. దళితులు, గిరిజనులు, బిసిలు, ఇతర వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడటం విద్యా రంగానికి పెద్ద దెబ్బ అని అన్నారు. విద్యార్థుల పుస్తకాలు, విద్యా సామగ్రి, ఫీజులపై పన్నుల భారం పెరగడంతో పేద కుటుంబాల పిల్లలు చదువుకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల్లో కూడా వివక్షత పెరుగుతోందని, దళిత, గిరిజన విద్యార్థులపై వేధింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆర్‌ఎస్ఎస్ భావజాలాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విస్తరింపజేస్తూ ప్రజలను విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో సహజ వనరులపై హక్కులు కోల్పోతున్న పరిస్థితి నెలకొందని, అడవులపై ఆధారపడి జీవించే ఆదివాసీల జీవన విధానం ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయకుండా కార్పొరేట్ సంస్థలకు కేటాయించడం వల్ల సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూములు అందించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. నల్లధనాన్ని వెలికితీసి ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దళిత, గిరిజన కాలనీల్లో ఇప్పటికీ తాగునీరు, రహదారులు, మురుగునీటి పారుదల, విద్య, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవన్నారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి గ్రామీణ పేదలకు ఏడాది పొడవునా పని కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక కార్మిక, సామాజిక హక్కులను క్రమంగా బలహీనపరిచే చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళితులు, గిరిజనులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు సంఘటితమై తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం యూనిట్లను ఏర్పాటు చేసి ఉద్యమాలను విస్తృతం చేయాలని సూచించారు. రాజకీయాల్లో కూడా కార్మిక వర్గాల ప్రాతినిధ్యం పెరగాలని, స్థానిక సంస్థల నుంచి శాసనసభల వరకు పేద వర్గాల స్వరం వినిపించేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బికెఎంయు జాతీయ అధ్యక్షులు ఎన్. పెరియస్వామి, సిపిఐ జాతీయ కార్యదర్శి అనీ రాజా, జాతీయ, రాష్ట్ర నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎడి పి.కిరణ్ కుమార్‌కు ఘన వీడ్కోలు

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టరేట్‌లో అడిషనల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న పి.కిరణ్ కుమార్‌ను సీఆర్ మీడియా అకాడమీ తరపున మేనేజర్ ఎం.భాస్కర్ నారాయణ, సిబ్బంది శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ జేశారు. డైరెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్య క్రమంలో పి.కిరణ్ కుమార్ సమాచార శాఖలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ విశిష్ట సేవలు అందించా రని కొనియాడారు. మీడియా, ప్రజా సంబంధాల రంగంలో ఆయన అనుభవం, సేవా దృక్పథం యువ అధికారులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భం గా పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తన సేవా కాలం లో సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ మీడియా అకాడమీ జూనియర్ అసిస్టెంట్ లవరాజు పీఎస్ శ్రీనివాస జీవన్, సిబ్బంది ఆదిత్య జె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30-05pg10.qxd OK:30-05pg10.qxd 1/1/02 7:19 AM Page 1

దర్జాగా ఫైనల్లో గుజరాత్

క్వాలిఫయర్-1లో మిస్సయితే, క్వాలిఫయర్-2లో అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ ఆశలను గల్లంతు చేస్తూ గుజరాత్ టైటాన్స్ దర్జాగా ఫైనల్లో ప్రవేశించింది. మొదట పేస్ చతుష్టయం రబడ, హోల్డర్, సిరాజ్, ప్రసిద్ధ్... రాజస్థాన్‌ను 214 పరుగులకే కట్టడి చేయగా... ఆ తర్వాత శుభ్‌మన్ గిల్ సెంచరీకి తోడు సాయి సుదర్శన్ మెరుపులతో లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ అందుకుంది. గుజరాత్ టైటాన్స్‌పై 8 వికెట్ల తేడాతో నెగ్గి ఫైనల్‌కు చేరుకుంది. ఆదివారం ఆర్సీబీతో ట్రోఫీ పోరుకు రెడీ అయింది.

గిల్ సూపర్ సెంచరీ

న్యూచండీఘర్: ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండ్‌షో చేసింది. రాయల్స్ ఉంచిన 215 లక్ష్యాన్ని చేధించేందుకు క్రీజ్‌లోకివచ్చిన శుభమన్ గిల్(53 బంతల్లో 104; 15 ఫోర్లు, 3సిక్స్‌లు), సాయి సుదర్శన్(32 బంతుల్లో 58, 8 ఫోర్లు, ఒ సిక్స్) తమ మోటో ఏంటో తొలి ఓవర్లో 19 రన్స్ పిండుకోవడం ద్వారా నిరూపించాడు. అక్కడి నుండి వీరిద్దరూ జోరుకు ఎదురులేకపోయింది. 6ఓవర్లకు 69 రన్స్‌కు, 8.4 ఓవర్లకు వంద మార్కును దాటించారు. చూస్తుండగానే జీటీ స్కోరు 11.5 ఓవర్లలో 150 రన్స్ దాటింది. ఈ క్రమంలో గిల్ 30 బంతుల్లో, సాయి 23బంతుల్లో హాఫ్ సెంచరీలు పూర్తిచేశారు. అదే జోరు కొనసాగిస్తూ తొలి వికెట్‌కు 12.5 ఓవర్లలో 167 పరుగులు జోడించి గెలుపు పక్కా చేశారు. ఈ జోడీని చివరకు బ్రిజేష్ విడదీశాడు. గిల్ 47బంతుల్లో సెంచరీ చేసిన తర్వాత అర్చర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మిగతా పనిని సుందర్(16), బట్లర్(9నాటౌట్), తేవాటియా(17 నాటౌట్) పూర్తి చేశారు. మరో 8 బంతులు జీటీకి 7 వికెట్ల ఘనవిజయాన్ని అందుకుంది.

మరోసారి ఆ 15 ఏళ్ల యూనివర్సన్ బేబీ బాస్ దిక్కయ్యాడు. ముల్లన్ పూర్ స్టేడియంలో రాజస్తాన్‌తో కీలక మ్యాచ్‌లో ఒక వైపు వికెట్లు పడుతున్నా... మరో ఎండ్‌లో కొరకరాని కొయ్యగా మారాడు. తన శైలికి భిన్నంగా బంతులను కాచుకుంటూనే రాజస్థాన్ బౌలర్లను చితక్కొట్టాడు. ముల్లాన్‌లో వరుసగా రెండోసారి సెంచరీని తృటిలో మిస్సయ్యాడు. 47 బంతుల్లో 96 రన్స్ సాధించాడు. అందులో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు ఉన్నాయి. కేవలం నాలుగు పరుగుల తేడాతో సెంచరీ చేజారినా జట్టుకు బలమైన పునాది వేశాడు. దీంతో రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 214 రన్స్‌కు చేరుకుంది. అలాగే ఈ ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ మొత్తం పరుగులు 776కు, మొత్తం సిక్స్‌లు 72కు చేరుకున్నాయి.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన రాయల్స్‌కు ఆరంభంలోనే మైండ్ బ్లాంక్ అయ్యే షాక్ తగిలింది. జైస్వాల్ (1)ను ఇన్నింగ్స్ ఫస్ట్ ఓవర్లో సిరాజ్, ధ్రువ్ జురెల్ (7)ను రెండో ఓవర్లో కగిసో రబాడ అవుట్ చేయడంతో 9 రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయింది.

రియాన్ పరాగ్, దాసున్ షనక ఫెయిల్

థర్డ్ డౌన్‌లో వచ్చిన రవీంద్ర జడేజా(35 బంతుల్లో 45; 5 ఫోర్లు, ఒక సిక్స్) మరో ఎండ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించి రాయల్స్ ఇన్నింగ్స్‌ను దారిలో పెట్టారు. ఈ దశలో దురదృష్టవశాత్తూ చేతికి గాయం కావడంతో జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుతిరిగాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ రియాన్ పరాగ్ రాగానే ఫోర్, సిక్స్ కొట్టి మంచి ఊపు మీద కనిపించినప్పటికీ.. 11 రన్స్ మాత్రమే చేసి జేసన్ హోల్డర్ బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. దాసున్ షనక(3), జోఫ్రా ఆర్చర్ (7) కూడా చేతులెత్తేయడంతో రాజస్థాన్ కష్టాలు రెట్టింపయ్యాయి.

సెంచరీ మిస్ చేసుకున్న వైభవ్

ఒకవైపు వికెట్లు పడుతున్నా..వైభవ్ మాత్రం గుజరాత్ బౌలర్లపై బాదుడు కంటిన్యూ చేశాడు. 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన తర్వాత మరింత దాటిగా ఆడాడు. 17వ ఓవర్లో సుందర్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లతో సెంచరీకి చేరువయ్యాడు. అయితే కేవలం 4 రన్స్ తేడాతో మరోసారి సెంచరీ మార్క్‌ను మిస్ చేసుకున్నాడు. రబాడ బంతికి భారీ షాట్ ఆడే ప్రయత్నంలో అవుటయ్యాడు. మళ్లీ క్రీజులోకి వచ్చిన జడేజా రాజస్థాన్ స్కోర్ బోర్డును పరిగెత్తించాడు. పక్కా ప్లానింగ్ తో ఆడిన జడ్డూ 45 రన్స్ చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీ రోల్ ప్లే చేశాడు.

ఫెరీరా విధ్వంసం, చివరి ఓవర్లో 27 రన్స్

స్పిన్నర్ రషీద్ ఖాన్ వేసిన ఇన్నింగ్స్ లాస్ట్ ఓవర్లో డోనోవన్ ఫెరీరా(11బంతుల్లో 38) విధ్వంసం సృష్టించాడు. ఆ ఓవర్లో వరుసగా 6, 6, 6, 2, 6 బాదేశాడు. ఒకే ఓవర్లో ఏకంగా 27 రన్స్ పిండుకోవడంతో రాజస్థాన్ స్కోరు 214కు చేరింది.

మెస్సీపై వీడిన సస్పెన్స్

ఫిఫా వరల్డ్‌కప్‌కు అర్జెంటీనా జట్టు ప్రకటన

బ్యూనస్ఎయిర్స్: స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ ఫిఫా ప్రపంచకప్ ఆడడంపై ఉత్కంఠ వీడింది. గాయంతో మెస్సీ జూన్ 11 నుంచి ప్రారంభం కానున్న ఫిఫా ప్రపంచ కప్‌లో ఆడేది అనుమానమేన్న వార్తలు వచ్చాయి. వాటికి తెరదించుతూ ఫిఫి ప్రపంచకప్‌కు తమ జట్టును అర్జెంటీనా ప్రకటించింది. మెస్సీకి సారథ్య బాధ్యతలు అప్పగించింది. 2022లో మెస్సీ సారథ్యంలోనే అర్జెంటీనా... ఫుట్‌బాల్ ప్రపంచకప్ అందుకుంది.

26 మంది సభ్యులతో కూడిన జట్టును అర్జెంటీనా కోచ్ లియోనిల్ స్కలోని వెల్లడించారు. ఇటీవల ఇంటర్‌మియామీ తరఫున మ్యాచ్ ఆడుతూ మెస్సీ గాయపడ్డాడు. అయితే గాయం నుంచి కోలుకుని మెస్సీ పూర్తిగా అందుబాటులో ఉన్నారని, జట్టుకు నాయకత్వం వహించనున్నారని స్కలోని స్పష్టం చేశారు. దీంతో మెస్సీ రికార్డు స్థాయిలో ఆరోసారి ఫిఫా ప్రపంచకప్‌లో బరిలోకి దిగనున్నాడు. ఇప్పటికే 8 సార్లు బాలన్ డిఓర్ గెలిచిన మెస్సీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. నాలుగేళ్ల క్రితం ఖతార్ వేదికగా జరిగిన అర్జెంటీనాకు ప్రపంచకప్ అందించిన మెస్సీ మరోసారి మ్యాజిక్ చేస్తాడని ఆశిస్తున్నారు. ఈసారి కూడా అదే జోరును కొనసాగించాలని జట్టు లక్ష్యంగా పెట్టు కుంది. అయితే రియల్ మాడ్రిడ్ యువ ఆటగాడు ఫ్రాంకో మస్తాంటునోకు జట్టులో చోటు దక్కలేదు. ఈ ఏడాది ఫిఫా ప్రపంచకప్‌కు అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గ్రూప్-జీలో ఉన్న అర్జెంటీనా తమ తొలి మ్యాచ్‌ను జూన్ 17న కన్సాస్ సిటీ వేదికగా అల్జీరియాతో ఆడనుంది. అదే గ్రూప్‌లో అల్జీరియా, ఆస్ట్రియా, జోర్డాన్ జట్లు ఉన్నాయి.

అర్జెంటీనా జట్టు : గోల్‌కీపర్స్: మార్టినేజ్, జిరోనిమా, జువాన్ ముసో; **డిఫెండర్స్:** గొంజాలో మాంటిల్, మోలినా, లిసాండ్రో మార్టినేట్, నికోలస్, లియోనార్డో, క్రిస్టియానా రొమారియో, మెదీనా, నికోలస్ ఫికో; **మిడ్‌ఫీల్డర్లు:** లియాండ్రో, రోడ్రిగో డీపాల్, పాలేసియస్, ఎంజో ఫెర్నాండేజ్, మాక్ అలిస్టర్, జియోవాని, బార్కో; **స్ట్రైకర్లు:** లియోనిల్ మెస్సీ (కెప్టెన్), నికోలస్ పాజ్, థియాగో అల్మడా, గొంజాలెజ్, జులియన్ అల్వరేజ్, గులియానో సిమోని, లౌతారో మార్టినేజ్, జోస్ లోపేజ్.

గుకేశ్ ఓటమి; రెండో స్థానంలో ప్రజ్ఞానంద

ఓస్లో: నార్వే చెస్ టోర్నీలో ప్రపంచ ఛాంపియన్, భారత యువ గ్రాండ్‌మాస్టర్ గుకేష్‌కు నిరాశ ఎదురైంది. ప్రపంచ నంబర్ వన్ కార్లసన్ చేతిలో గుకేశ్ ఓటమి పొంది మొత్తం 3.5 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానానికి చేరాడు. మరోవైపు భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద వరుసగా మూడో విజయం అందుకున్నాడు. జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌పై విజయం సాధించి 6 పాయింట్లతో రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టోర్నమెంట్‌ను నెమ్మదిగా ప్రారంభించిన కార్ల్‌సెన్ మొత్తం 4.5 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకున్నాడు.

ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత గుకేశ్‌కు ఈ టోర్నీ కఠిన పరీక్షగా మారింది. ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. గుకేశ్ కొన్ని సందర్భాల్లో దూకుడుగా ఆడే ప్రయత్నం చేయడం అవకాశంగా మారిందని కార్ల్‌సన్ తెలిపాడు.

ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనం

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో మరో సంచలనం నమోదైంది. ఐదో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) రెండో రౌండ్‌లోనే టోర్నీనుంచి నిష్క్రమించాడు. ప్రపంచ 62వ ర్యాంకర్ రఫెల్ కోలిగ్నాన్(బెల్జియం) అద్భుత ప్రదర్శనతో షెల్టన్‌ను 6-4, 7-5, 6-4 తేడాతో ఓడించి మూడో రౌండ్‌లో ప్రవేశించాడు. తొలిసెట్ నుంచే కొలిగ్నాన్..షెల్టన్‌పై ఆధిపత్యం చెలాయించాడు. అమెరికన్ ఆటగాడికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా వరుస సెట్లలో నెగ్గాడు. ఈ విజయంతో గత ఏడాది యూఎస్ ఓపెన్‌లో మూడోరౌండ్‌కు చేరిన కొలిగ్నాన్ మరోసారి సత్తాచాటాడు. కాగా షెల్టన్‌కు ఇది నిరాశజనకంగా మారింది. 2023లో వింబుల్డన్ తర్వాత గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో మూడో రౌండ్‌కు ముందే షెల్టన్ నిష్క్రమించడం ఇదే తొలిసారి.

సింగపూర్ ఓపెన్‌లో సింధూకు నిరాశ; క్వార్టర్స్‌లోనే నిష్క్రమణ

సింగపూర్: భారత్ స్టార్ ప్లేయర్ పీవీ సింధూకు సింగపూర్ ఓపెన్‌లో నిరాశ ఎదురైంది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ ఆన్ సెయంగ్(దక్షిణ కొరియా) చేతిలో వరుస గేమ్‌ల్లో ఓటమిపాలైంది. 48 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఆన్ సెయంగ్ 21-17, 21-14తో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచి సింధు దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించింది. తొలి గేమ్‌లో ఒక దశలో స్కోరును 13-14కు దగ్గర చేసినా, కీలక సమయాల్లో ఆన్ సెయంగ్ చూపించిన కచ్చితత్వం సింధును వెనక్కి నెట్టింది. నెట్ వద్ద ఆన్ ఆధిపత్యం, వేగవంతమైన రిటర్న్లు ఆమెకు తొలి గేమ్‌ను అందించాయి. రెండోగేమ్‌లో ఆన్ 6-0తో ఆధిక్యంలోకి వెళ్లడంతో సింధుపై ఒత్తిడి పెరిగింది. అయినా భారత షట్లర్ పుంజుకుని స్కోరును 12-14కు తీసుకొచ్చి పోరును ఆసక్తికరంగా మార్చింది. కానీ చివర్లో చేసిన కొన్ని అనవసర తప్పిదాలు సింధూ అవకాశాలను దెబ్బతీశాయి. ఈ ఓటమితో ఒలింపిక్ చాంపియన్ ఆన్ సెయంగ్‌పై సింధూకు వరుసగా తొమ్మిదో పరాజయం ఎదురైంది.

కాగా ఆల్‌ఇంగ్లాండ్ రన్నరప్ లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో కొకి వటాంబే(జపాన్) చేతిలో 19-21, 21-15, 15-21తో ఓడి ఇంటదారి పట్టాడు. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్; మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధృవ్- తనీషాప్రత్యర్థులపై గెలుపుతో సెమీఫైనల్లో ప్రవేశించారు.

వారాంతంలో సెన్సెక్స్, నిఫ్టీకి భారీ నష్టాలు

5 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి



ముంబయి, మే 29: ఈక్విటీ సూచీలు వారాంతంలో భారీ నష్టాలను చవిచూసాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గడంలో నెలకొన్న అనిశ్చితి కీలకంగా కనిపిస్తోంది. వరుసగా మూడోసారి కూడా నష్టాలే చవిచూసాయి. సాధారణస్థాయికి తగ్గిన రుతుపవనాలు వంటివి కారణం అయినట్లు అంచనా. మధ్యప్రాచ్యం శాంతి ఒప్పందంపైనే ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెట్టారు. లేనిపక్షంలో ముడిచమురుధరలపై ప్రభావం చూపిస్తుందన్నది తెలిసిందే. చివరి అర్ధగంటలో అమ్మకాల వత్తిడి పెరిగింది. బిఎస్‌ఇలో ఇన్వెస్టర్ల సంపద రూ.5 లక్షలకోట్లు క్షీణించింది. ఎంఎస్‌సిఐ సూచీలో ఫెడరల్‌బ్యాంకు, ఎంసిఎక్స్ ఎక్స్ఛేంజి, నాల్కో, ఇండియన్ బ్యాంకులను తన గ్లోబల్ స్టాండర్డ్ సూచీలో చేర్చడం కూడా ఒక కారణం అయింది. అదే సమయంలో హ్యుండై మోటార్స్, జుబిలియంట్ ఫుడ్‌వర్క్స్, కళ్యాణ్ జ్యుయెలర్స్, రైల్ వికాస్ నిగమ్‌లను ఎంఎస్‌సిఐ తొలగించింది. బిఎస్ఇ సెన్సెక్స్ 1092.06 పాయింట్లు క్షీణించి 74,775.74 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 359.40 పాయింట్లు దిగజారి 23,547 పాయింట్ల వద్దకు చేరింది.

గడచిన మూడు సెషన్లలోసెన్సెక్స్ 2.23శాతం, నిఫ్టీ 2.01శాతం క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.17 శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.86, ఐసిఐసిఐబ్యాంకు 1.28శాతంచొప్పున నిఫ్టీలో ఎక్కువ వెనుకబడ్డాయి. మార్కెట్లలో బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.25 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.61 శాతం చొప్పున క్షీణించినట్లు స్పష్టం అయింది. బిఎస్‌ఇలో మొత్తం 1670 షేర్లు లాభాల్లో వెళితే 2599 షేర్లు క్షీణించాయి. 212 కంపెనీల షేర్లు మాత్రం ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి డాలర్‌తో చెలామణి 95.99వద్ద కదలాడింది. అంతకుముందురోజు 95.58కంటే మరి కొంత క్షీణించింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్ ధరలు 0.59శాతం క్షీణించి రూ.1.56 లక్షలకు చేరాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడి చమురు జులై నెల సెటిల్‌మెంట్ ధరలు 1.54 శాతం క్షీణించి బ్యారెల్‌కు 92.27డాలర్లుగా కొనసాగాయి. సెన్సెక్స్‌లో టెక్‌మహీంద్ర, హెచ్‌సిఎల్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్నీషేర్లు నష్టపోయాయి. పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఇండిగో, ఎన్టీపీసీ, మహీంద్ర అండ్ మహీంద్ర, టాటాస్టీల్ షేర్లు ఎక్కువ నష్టాలు చవిచూసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ఔన్స్‌ధర 4530 వద్ద కొనసాగింది. ఇక విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి1040కోట్లు విత్‌డ్రాచేసారు.

91.97లక్షల కోట్లతో ఆర్బీఐ ఆస్తి అప్పుల పట్టీ

ముంబయి, మే 29: భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆస్తిఅప్పుల పట్టీ ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి వృద్ధి నమోదుచేసింది. దేశీయ పెట్టుబడులు, పసిడి నిల్వలు, విదేశీ పెట్టుబడులు భారీగా పెరగడంతో, ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం 20.6 శాతం పెరిగి రూ. 91.97 లక్షల కోట్లకు చేరింది. శుక్రవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్బీఐ వివరాలను వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో రూ. 2.87 లక్షల కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది.

నివేదిక ప్రకారం 2026 మార్చి 31 నాటికి ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్, అంతకుముందు ఏడాదితో పోలిస్తే రూ. 15.72 లక్షల కోట్ల మేర పెరిగింది. గత ఏడాది ఇదే సమయానికి బ్యాలెన్స్ షీట్ విలువ రూ. 76.25 లక్షల కోట్లుగా ఉంది. ఈ వృద్ధిరేటు గత ఆర్థిక సంవత్సరం 8.2 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. తాజా వృద్ధితో ఆర్బీఐ ఆస్తిఅప్పులపట్టీ పరిమాణం దేశ జీడీపీలో 26.4 శాతానికి సమానంగా ఉంది. దేశీయ పెట్టుబడులు 44.9 శాతం, పసిడి నిల్వలు 63.8 శాతం, విదేశీ పెట్టుబడులు 7.9 శాతం పెరిగాయి. దీనివల్ల మొత్తం ఆస్తులలో దేశీయ ఆస్తుల వాటా గతేడాది 25.7 శాతం నుంచి 29.1 శాతానికి పెరిగింది.

విదేశీ ఆస్తుల వాటా 74.3 శాతం నుంచి 70.9 శాతానికి తగ్గింది. విదేశీ ఆస్తుల కన్నా దేశీయ ఆస్తులు వేగంగా పెరిగినట్లు ఇది సూచిస్తోంది. ఈ ఏడాది ఆర్బీఐ తన ఎకనామిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా రూ. 1.09 లక్షల కోట్లను తక్షణావసరాల నిధికి బదిలీ చేసింది.

కేంద్రానికి ప్రకటించిన రూ. 2.87 లక్షల కోట్ల డివిడెండ్, ప్రస్తుతం పశ్చిమాసియా సంక్షోభం వల్ల ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వానికి ఎంతగానో దోహదపడనుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2023లో రూ. 63.45 లక్షల కోట్లుగా ఉన్న బ్యాలెన్స్ షీట్, 2024లో రూ. 70.47 లక్షల కోట్లకు, 2025లో రూ. 76.25 లక్షల కోట్లకు పెరిగి, తాజాగా రూ. 91.97 లక్షల కోట్లస్థాయిని బ్రేక్‌చేసింది.

డేటా సెంటర్లలో గ్లోబల్ టాప్ అమెరికా

న్యూఢిల్లీ, మే 29: డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్న డేటా సెంటర్ల రంగంలో అమెరికా అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం డేటా సెంటర్లలో సగం అమెరికాలోనే ఉండటం డిజిటల్ ప్రపంచంపై ఆ దేశ పట్టును స్పష్టం చేస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా స్టోరేజ్‌కు విపరీతమైన డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ ఆధిక్యం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచవ్యాప్తంగా 11,700కు పైగా డేటా సెంటర్లు ఉండగా, ఒక్క అమెరికాలోనే 5,427 సెంటర్లు ఉన్నాయి. ఇది ప్రపంచంలోని మొత్తం డేటా సెంటర్లలో సుమారు 46 శాతానికి సమానం. ఆ తర్వాత 529 సెంటర్లతో జర్మనీ రెండో స్థానంలో, 523 సెంటర్లతో యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మూడో స్థానంలో ఉన్నాయి. 449 డేటా సెంటర్లతో చైనా నాలుగో స్థానంలో, 337 సెంటర్లతో కెనడా ఐదో స్థానంలో నిలిచాయి. ఇక ఈ జాబితాలో మన దేశం 14వ స్థానంలో ఉంది. భారత్‌లో ప్రస్తుతం 153 డేటా సెంటర్లు ఉన్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. డేటా సెంటర్లు అంటే కంప్యూటర్ వ్యవస్థలను కలిగి ఉండే మౌలిక సదుపాయాలు. భారీ మొత్తంలో సమాచారాన్ని నిల్వ చేయడానికి, ప్రాసెస్ చేయడానికి, టెలికమ్యూనికేషన్ల కోసం ఇవి అత్యంత అవసరం. స్టాటిస్టా, క్లౌడ్‌సీన్ విడుదల చేసిన ఈ గణాంకాలు కేవలం డేటా సెంటర్ల సంఖ్యను మాత్రమే సూచిస్తాయి. అమెరికాలోని కొన్ని హైపర్‌స్కేల్ సెంటర్లు ఇతర దేశాల్లోని చిన్న సెంటర్ల కంటే ఎన్నో రెట్లు ఎక్కువ కంప్యూటింగ్ శక్తిని కలిగి ఉంటాయి. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 గిగావాట్ల కొత్త డేటా సెంటర్ సామర్థ్యం తోడవుతుందని నిపుణుల అంచనా. అమెరికాలోని వర్జీనియా, టెక్సాస్, కాలిఫోర్నియా వంటి రాష్ట్రాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతం కావడం వల్ల విద్యుత్, నీటి వినియోగం, గ్రిడ్ స్థిరత్వంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

7.51 బిలియన్ డాలర్లు క్షీణించిన ఆర్బీఐ ఫోరెక్స్ ఖజానా

ముంబయి, మే 29: భారతీయ రిజర్వుబ్యాంకు ఈనెల 22తో ముగిసిన వారానికిగాను విదేశీ కరెన్సీ రిజర్వు వివరాలను వెల్లడించింది. 7.51 బిలియన్ డాలర్లు క్షీణించి మొత్తం నిల్వలు 681.38 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. భారత్‌రూపాయి దారుణంగా పడిపోవడం కూడా ఇందుకు కొంత కారణం అయింది. ఫోరెక్స్ రిజర్వులు బంగారం నిల్వలపరంగాను, విదేశీ కరెన్సీ ఆస్తులపరంగాను చోటుచేసుకున్నట్లు ఆర్బీఐ అంచనావేసింది. బంగారంనిల్వలు కూడా 4.53బిలియన్ డాలర్లు క్షీణించి 114.78 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ కరెన్సీ ఆస్తులపరంగా 2.8 బిలియన్ డాలర్లు క్షీణించి 543.03 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలరేతర కరెన్సీలు యూరో, యెన్, పౌండ్, స్టెర్లింగ్ వంటివాటి మారకం విలువల హెచ్చుతగ్గులను కూడా కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారని ఆర్బీఐ తెలిపింది. విదేశీప్రయాణాలు కుదించుకోవడం, ఇంధన వినియోగం తగ్గించుకోవడ, బంగారం కొనకుండా ఉండటం వంటి వాటితో పొదుపుచేయాలని ప్రధానిమోడీ కూడా పలుసార్లు దేశ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఇందుకు ప్రధానకారణం కూడా విదేశీ కరెన్సీ నిల్వలు తగ్గడమే. బంగారం నిల్వలు 4.53 బిలియన్ డాలర్లు తగ్గి 114.786 బిలి యన్ డాలర్లుగా ఉన్నాయి. స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ (ఎస్‌డిఆర్‌లు) 77 మిలి యన్ డాలర్లు తగ్గి 18.748 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు సెంట్రల్‌బ్యాంకు వివరించింది. ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వుస్థాయి 33 మిలియన్ డాలర్లు క్షీణించి 4.818 బిలియన్ డాలర్లుగా ఉందని ఆర్బీఐ నివేదిక తెలిపింది.



లక్షకోట్ల డాలర్ల మార్కెట్ క్యాప్ దాటిన మైక్రాన్

ముంబయి, మే 29: ప్రపంచ సెమీకండక్టర్ రంగంలో మరో సంచలనం నమోదైంది. ప్రముఖ మెమరీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ టెక్నాలజీ, ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను బ్రేక్‌చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సృష్టిస్తున్న ప్రభంజనంతో కంపెనీ షేర్లు రికార్డు స్థాయికి చేరగా, ఈవిజయం వెనుకఉన్న భారత సంతతి సీఈఓ సంజయ్‌మెహ్రోత్రా కృషి ఇపుడు చర్చనీయాంశం అయింది. కాన్పూర్‌లో పుట్టిన మెహ్రోత్రా, సిలికాన్ వ్యాలీ శిఖరాలను అధిరోహించడానికి ముందు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. బర్కిలీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేసిన మెహ్రోత్రా, 1988లో శాన్‌డిస్క్ కంపెనీని హరారీ, యువాన్‌లతో కలిసి స్థాపించారు. ఫ్లాష్ మెమొరీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఈ సంస్థ, 2016 లో సుమారు 16 బిలియన్ డాలర్ల డీల్‌తో వెస్ట్రన్ డిజిటల్‌లో విలీనమైంది. ఫోర్బ్స్ కథనం ప్రకారం ఆ తర్వాత ఏడాది, అంటే 2017లో సంజయ్ మెహ్రోత్రా మైక్రాన్ టెక్నాలజీ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు.

మార్కెట్‌లోకి టయోటా ఎలక్ట్రిక్ ‘ఎబెల్లా’

ముంబయి, మే 29: టయోటా కిర్లోస్కర్ మోటార్ భారత ఆటోమొబైల్ మార్కెట్లోకి తన తొలి పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ కారు అర్బన్ క్రూయిజర్ ‘ఎబెల్లా’ను విడుదల చేసింది. ఈ మిడ్‌సైజ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ టాప్ వేరియంట్ ధరను రూ. 23.60 లక్షలు ఎక్స్‌షోరూమ్‌గా కంపెనీ నిర్ణయించింది. మారుతీ సుజుకీ ఈవిటారా ప్లాట్‌ఫామ్ ఆధారంగా రూపొందిన ఈ కారు మార్కెట్లో ఉన్న హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, ఎంజీ జెడ్‌ఎస్ ఈవీ, టాటా కర్వ్ ఈవీలకు గట్టి పోటీ ఇవ్వనుంది. ఇందులో 61 కిలోవాట్ అవర్స్ (కేడబ్ల్యూహెచ్) సామర్థం గల శక్తిమంతమైన బ్యాటరీ ప్యాక్‌ను అమర్చారు. దీన్ని ఒక్కసారి ఛార్జ్ చేస్తే ఏకంగా 543 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని కంపెనీ తెలిపింది. ఈ కారు గరిష్ఠంగా 171 హార్స్ పవర్ శక్తిని, 189 న్యూటన్ మీటర్ల టార్క్‌ను విడుదల చేస్తుంది. స్పోర్టివ్ లుక్‌తో ఉన్న ఈ కారును కేఫ్ వైట్, బ్లూయిష్ బ్లాక్, స్పోర్టింగ్ రెడ్ వంటి ఆకర్షణీయమైన రంగుల్లో విడుదలచేసింది.

కారు లోపలి భాగం బ్లాక్, బ్రౌన్ కలర్ కాంబినేషన్‌తో లగ్జరీ స్థాయిలో ఉంది. ఇందులో పనోరమిక్ సన్‌రూఫ్, 10.1 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లే, వెంటిలేటెడ్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్, ఎయిర్ ప్యూరిఫైయర్ వంటి ఎన్నో ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల భద్రత కోసం ఈ కారులో ఏకంగా 7 ఎయిర్‌బ్యాగ్‌లు, 360డిగ్రీల కెమెరాతో పాటు ప్రమాదాలను ముందుగానే గుర్తించి ఆపే లెవెల్ 2 ఏడీఏఎస్ సాంకేతికతను కూడా అర్బన్ క్రూయిజర్ ‘ఎబెల్లా’లో జోడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd.,' at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.